ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

సోమవారం 1 - 9 - 2025 | సంపుటి : 21 | సంచిక : 346 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## నో ఎల్ఆర్ఎస్.. నో కాంగ్రెస్

శాసనసభలో హరీశ్‌రావు



2

హైదరాబాద్,(నినాదం): ఈ రాష్ట్రంలో నో ఎల్ఆర్ఎస్.. నో కాంగ్రెస్ అనే పరిస్థితి భవిష్యత్‌లో తప్పకుండా వస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త మున్సిపాలిటీల కోసం అసెంబ్లీలో బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.

సీఎం వద్దనే మున్సిపాలిటీ శాఖ ఉంది. ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు అయింది. మున్సిపాలిటీలు ఎన్ని ఏర్పాటు చేశామన్నది ముఖ్యం కాదు.. ఎంత మేరకు అభివృద్ధి చేశాం అన్నది ముఖ్యం. నిధులు ఇస్తున్నారా లేదా..? అనేది ఆలోచించాలి. ఫాగింగ్‌కు కూడా డబ్బులు లేని పరిస్థితి. బీఆర్ఎస్ హయాంలో నెల నెల పట్టణ ప్రగతి కింద మున్సిపాలిటీలకు డబ్బులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం వచ్చాక నిధులు ఇవ్వలేదు. ఎన్నికలు జరగలేదని ఫైనాన్స్ కమిషన్ డబ్బులు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు.




## నన్ను పట్టించుకోవడం లేదు...

### భర్తను గొంతుకోసి హత్య చేసిన భార్య

**యూపీ:** నిద్రలో ఉన్న భర్తను భార్య గొంతుకోసి హత్య చేసింది. ఈ దారుణ ఘటన యూపీలోని ముజఫర్‌నగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ముజఫర్‌నగర్‌లో సంజయ్ కుమార్ అతడి భార్య కవిత నివాసం ఉంటున్నారు. అయితే కవిత సంజయ్ కుమార్ రెండో భార్య కాగా ఇప్పటికే అతడికి మరో మహిళతో

2



అమిత్ షాపై తీవ్ర వ్యాఖ్యలు..

## ఎంపీ మహువా మొయిత్రాపై కేసు

బంగ్లాదేశ్ : బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను నిరోధించడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను ఉద్దేశిస్తూ టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇవి కాస్త రాజకీయ దుమారం రేపాయి.

02


పూరీ క్షేత్రం పేరిట నకిలీ

## వెబ్‌సైట్ దోపిడీ!

పూరీ: ఒడిశాలోని ప్రముఖ పూరీ జగన్నాథ ఆలయంలో ఆన్‌లైన్ పూజల పేరిట భక్తులను మోసం చేస్తున్న ఓ నకిలీ వెబ్‌సైట్‌ను పోలీసులు గుర్తించారు.



02



డ్రాగన్, ఏనుగు

## ఒక్కటవ్వాలి..

భారత్- చైనా సంబంధాలపై జిన్‌పింగ్

షాంఘై : చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఈ క్రమంలో జిన్‌పింగ్ మాట్లాడుతూ.. భారత్- చైనా స్నేహంగా ఉండటం సరైన నిర్ణయమన్నారు.


02

చాట్‌జీపీటీ మాట విని

## కన్నతల్లిపై దారుణం..

ఆ తరవాత తానూ!

చాట్‌జీపీటీ మాట విని ఓ వ్యక్తి కన్నతల్లినే దారుణంగా హత్య చేశాడు. ఆ తరవాత తాను సైతం ఆత్మహత్య చేసుకున్నాడు.






భద్రాచలం వద్ద

## గోదావరి ఉగ్రరూపం..

రెండో ప్రమాద హెచ్చరిక జారీ

02



కాళేశ్వరంపై

## సెటిల్‌మెంట్

రాకేశ్ రెడ్డి

02

కాళేశ్వరం స్కామ్ గుణపాఠం కావాలి..

వారి గుండెల్లో భయం పుట్టాలి..

రాజాసింగ్‌కు కష్టాలు..



వరద ప్రాంతాల్లో

కాంగ్రెస్ ఎమ్మెల్సీల

## బృందం పర్యటన

బాధితులకు విజయశాంతి హామీ

02



05

## గణేశ్ శోభాయాత్ర..

### తాడిపత్రిలో జేసీ, కాకర్ల వర్గాల మధ్య రాళ్లదాడి

**తాడిపత్రి,(నినాదం):** అనంత పురం జిల్లా తాడిపత్రిలో గణేశ్ శోభాయాత్ర సందర్భంగా జేసీ ప్రభాకర్‌రెడ్డి, కాకర్ల రంగనాథ్ అనుచరుల మధ్య ఘర్షణ జరిగింది. ఇరువర్గాలు పరస్పరం రాళ్లదాడి చేసుకున్నాయి. రంగంలోకి దిగిన పోలీసులు వారిని చెదరగొట్టారు. శోభాయాత్ర సందర్భంగా ఆసుపత్రిపాలెం వద్ద కాకర్ల రంగనాథ్ వర్గీయులకు చెందిన విగ్రహం నిదానంగా వెళ్తుండటంతో.. కాస్త వేగంగా వెళ్లాలని జేసీ ప్రభాకర్‌రెడ్డి చెప్పారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

నిరసన దీక్షలకు

## వైసీపీ నిర్ణయం

బొత్స సత్యనారాయణ

అమరావతి,((నినాదం): విశాఖ స్టీల్‌ప్లాంట్‌ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆందోళనలకు పిలుపునిచ్చింది.



ఇందులో భాగంగా నిర సన దీక్షలు చేపట్టాలని నిర్ణయించింది. అధికారంలోకి రాకముందు ఒకమాట, వచ్చిన తరువాత మరో మాట మాట్లాడడం టీడీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని మాజీ మంత్రి, వైసీపీ శాసన మండలి పక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ఆరోపించారు.

05

వర్క్ ఫ్రమ్ హోం ద్వారా

## ఉపాధి అవకాశాలు

కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**తెనాలి,(నినాదం):** ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ చేస్తున్న కృషి వల్ల రాష్ట్రంలో భారీగా ఉద్యోగాలు రాబోతున్నాయని కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం నందివెలుగులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. వర్క్ ఫ్రమ్ హోం ద్వారా గ్రామస్థాయిలోనూ ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. వైకాపా పాలనలో గుంతల రోడ్లపై ప్రయాణం



చేయలేక ప్రజలు ఇబ్బందులు పడేవారని, కూటమి ప్రభుత్వంలో కొత్తరోడ్లు వేశామని తెలిపారు.

05

లిక్కర్ కేసు

## జైలుకు పోవటం ఖాయం..

గోనె ప్రకాష్ రావు

**అమరావతి,(నినాదం):** సెప్టెంబర్ నెల చివరి వారంలోపు వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి అరెస్టు కావడం ఖాయం అని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు అన్నారు. ఇప్పటికే జగన్ పైన ఉన్న సి.బి.ఐ కేసులో ఫైన్ మాత్రమే పడే అవకాశం ఉందని, అయితే లిక్కర్ కేసులో మాత్రం ఆయన జైలుకు పోవటం ఖాయమని చెప్పారు. జగన్‌కు చెందిన బెంగళూరు, హైదరాబాద్, తాడేపల్లి, పులివేందుల ప్యాలెస్‌లలో దాడులు చేస్తే వేల కోట్ల రూపాయల డబ్బులు, బంగారం దొరుకుతుందని అన్నారు.



05

## ఫ్లోర్‌లీడర్లకు మంత్రి పొన్నం లేఖ



06

హైదరాబాద్,(నినాదం): అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాశారు. సోమవారం గవర్నర్ వద్దకు రావాలని కోరారు. ఇదే విషయంపై భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు ఎమ్మెల్యేలను ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో ఆయన కలిశారు. కేసీఆర్‌కు రాసిన లేఖను వారికి అందజేశారు.


## లోకల్ ఫైట్‌కి సిద్ధం

### వేగం పెంచిన సర్కార్

అంతే వేగంతో ఎన్నికల కమీషన్ ఏర్పాట్లు

పరుగులు తీస్తున్న అధికారులు

పల్లెల్లో మొదలైన స్థానిక ఎన్నికల సందడి



06

బ్యాంకు చోరీ కేసులో

## నిందితుల అరెస్ట్

రు. 12.61 కోట్ల విలువైన

15.237 కిలోల బంగారు నగలు స్వాధీనం

రు. 1,61,730 నగదు సైతం

రామగుండం సిపి అంబర్ కిషోర్ జా



03

**గోదావరిఖని, (నినాదం):** మంచిర్యాల జిల్లా చెన్నూరులో వారం క్రితం జరిగిన బ్యాంకు చోరీ ఘటనలోని నిందితులని రామగుండం కమిషనరేట్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం కమిషనరేట్ కార్యాలయంలో సిపి అంబర్ కిషోర్ జా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.ఈనెల 23న ఉదయం 10.00 గంటల సమయంలో రీజినల్ మేనేజర్ రితేష్ కుమార్ గుప్తా ఎస్బీఐ చెన్నూర్ పీఎస్ చెన్నూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం బ్యాంకులో 402 గోల్డ్ లోన్ ఖాతాల ఆభరణాలు (25.17 కిలోల బంగారం) విలువ రూ.12.61 కోట్ల నగదు, రూ.1.10 కోట్లు దొంగిలించబడ్డాయని పేర్కొన్నారు.

# కాళేశ్వరం కమీషన్!

## గత ప్రభుత్వంలో తెచ్చిన చట్టమే గుదిబండగా మారింది: సీఎం రేవంత్‌రెడ్డి

## డ్యామ్‌కు, బ్యారేజీకి తేడా లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు: మంత్రి ఉత్తమ్

### ఎమ్మెల్యేలకు పెన్‌డ్రైవ్‌లో కాళేశ్వరం నివేదిక

### 3 ఆనకట్టల నిర్మాణంలో లోపాలు

హరీష్‌రావు తప్పు చేశారని కమిషన్ చెప్పింది: ముఖ్యమంత్రి రేవంత్

### 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

02



కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై తెలంగాణ అసెంబ్లీలో వాడివేడి చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఆ పార్టీ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కీలక నేత హరీష్ రావు అసంపూర్తి సమాచారంతో తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2015, మార్చి 13వ తేదీన కేంద్ర మంత్రి ఉమా భారతి.. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత ఉందని లేఖ రాశారని సీఎం తెలిపారు. 205 టీఎంసీల నీటి లభ్యత ఉందని ఆమె చెప్పినట్లు సభకు వెల్లడించారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్ట్ కట్టుకోవాలని అప్పటి కేంద్ర మంత్రి చెప్పారన్నారు. రికార్డులను తొక్కిపెట్టి ప్రాజెక్ట్ డిజైన్ మార్చారంటూ బీఆర్ఎస్ పై ముఖ్యమంత్రి రేవంత్ మండిపడ్డారు.

– హైదరాబాద్, (నినాదం)

#### శాసనసభ ముందుకు నివేదిక..

తెలంగాణలో రెండో రోజు శాసనసభ సమావేశాలు కొనసాగుతున్నాయి. కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టింది. ఎమ్మెల్యేలకు పెన్‌డ్రైవ్‌లో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చారు. మున్సిపల్ చట్టసవరణ బిల్లుతో పాటు అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ బిల్లును ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టింది





### కమిషన్ చెప్పింది..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'హరీష్ రావు తప్పు చేశారని కాళేశ్వరం కమిషన్ చెప్పింది. వాస్తవాలు బయటపెట్టారు కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు. చర్చను తప్పుదోవ పట్టించొద్దు. మీరు ఏం విచారణ కోరుకుంటున్నారో చెప్పండి. ఈడీ, సీబీఐ, సిట్, సీఐడీ ఏది కావాలో చెప్పండి. రాష్ట్రాన్ని దోపిడీ చేసి మళ్లీ తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రాణహితలో నీళ్లు ఉన్నాయని ఉమాభారతి లేఖలో ఉంది. నీళ్లు ఉన్నాయని చెప్పిన తర్వాత మళ్లీ ఎందుకు అడిగారు. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టుకు మహారాష్ట్ర అభ్యంతరం చెప్పలేదు. అప్పట్లో చర్చంతా ప్రాజెక్టు ఎత్తు గురించే జరిగింది. 148 మీటర్ల ఎత్తులో కట్టుకోవాలని మహారాష్ట్ర చెప్పింది. ప్రాజెక్టు లొకేషన్ ఎందుకు మార్చారో చెప్పండి. కేసీఆర్‌కు ధనాశ, దురాశ కలిగినట్లున్నాయి. రూ.లక్ష కోట్లు కొల్లగొట్టాలనే దురుద్దేశంతోనే కాళేశ్వరం నిర్మాణం జరిగింది' అని అన్నారు.



#### ఎమ్మెల్యేలకు పెన్‌డ్రైవ్‌లో నివేదిక

కాళేశ్వరం ప్రాజెక్టుకుపై జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎమ్మెల్యేలకు పెన్‌డ్రైవ్‌లో అందజేసింది. ప్రధానంగా 3 ఆనకట్టల ప్రణాళిక, నిర్మాణంలో లోపాలు, తప్పిదాలు ఉన్నాయని నివేదిక తేల్చింది. అంచనాల తయారీ, పరిపాలన అనుమతుల్లో లోపాలు ఉన్నాయని పేర్కొంది. ప్రాజెక్టు లకు సీడబ్ల్యూసీ అనుమతుల్లోనూ లోపాలు ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది.



#### బీసీ బిల్లులకు మద్దతు: కేటీఆర్

బీసీ బిల్లులకు భారత రాష్ట్ర సమితి సంపూర్ణంగా మద్దతు తెలుపుతోందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. శాసనసభలో పురపాలక, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆయన మాట్లాడారు.

02

కమీషన్ల కోసమే

### కాళేశ్వరం

హరీష్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి



యూపీఎస్సీ అభ్యర్థుల కోసం

## 'ప్రతిభా సేతు'

జెట్ ఇంజిన్లను తయారుచేస్తాం

జమ్మూకశ్మీర్ మరింత ముందుకు ..




న్యూఢిల్లీ,(నినాదం): యూపీఎస్సీఅభ్యర్థుల కోసం ప్రత్యేకంగా 'ప్రతిభా సేతు' పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. దీని ద్వారా యూపీఎస్సీ అభ్యర్థులకు అనేక ప్రయోజనాలు ఉన్నట్లు మన్‌కీ బాత్ 125వ కార్యక్రమంలో మోదీ తెలిపారు. దేశంలోని కఠినమైన పరీక్షల్లో సివిల్ సర్వీసెస్ ఒకటని.. ప్రతి ఏడాది ఎంతో మంది అభ్యర్థులు రాస్తుంటారన్నారు. ఎంతో సమయం, డబ్బును ఖర్చు చేసి నిజాయతీగా కష్టపడుతున్న అభ్యర్థులు ఒక్కోసారి స్వల్ప తేడాతో సివిల్స్ తుది జాబితాలో చోటు దక్కించుకోలేకపోతున్నారని.. ఇలాంటి వారి కోసం 'ప్రతిభా సేతు' పోర్టల్‌ను ప్రవేశపెట్టినట్లు చెప్పారు.

## సిరిసిల్ల వరద బాధితులకు అండగా కేంద్ర మంత్రి..



సిరిసిల్ల వరద బాధితులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అండగా నిలిచారు. అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన జిల్లాల ప్రజలను ఆదుకోవాలంటూ బీజేపీ స్టేట్ చీఫ్ ఎన్.రామచందర్‌రావు ఇచ్చిన పిలుపు మేరకు బండి సంజయ్ స్పందించారు. అకాల వర్షాలతో నష్టపోయిన సిరిసిల్ల జిల్లా ప్రజలను ఆదుకునేందుకు రూ.10 లక్షల రూపాయలను అందజేయనున్నట్లు ప్రకటించారు. ఎంపీ లాడ్స్ నిధుల నుంచి ఈమొత్తాన్ని సంబంధిత సిరిసిల్ల

02

## బీసీ బిల్లులకు సంపూర్ణ మద్దతు: కేటీఆర్

**హైదరాబాద్:** బీసీ బిల్లులకు భారత రాష్ట్ర సమితి సంపూర్ణంగా మద్దతు తెలుపుతోందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. శాసనసభలో పురపాలక, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆయన మాట్లాడారు. "బీసీల కోసం గతంలో కేసీఆర్ అనేక పోరాటాలు చేశారు. ఓబీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను కోరారు. తెలంగాణ మొట్టమొదటి స్పీకర్‌గా బలహీనవర్గాల బిడ్డ మధుసూదనాచారిని, శాసన మండలి తొలి ఛైర్మన్‌గా స్వామిగౌడ్‌ను నియమించాం. అడ్వకేట్ జనరల్‌గానూ బలహీనవర్గానికి చెందిన బీఎస్ ప్రసాద్‌ను భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం నియమించింది. కె.కేశవరావు, డి.శ్రీనివాస్ (డీఎస్), బండా ప్రకాశ్, లింగయ్య యాదవ్, వద్దిరాజు రవిచంద్రను రాజ్యసభకు నామినేట్ చేశాం" అని కేటీఆర్ పేర్కొన్నారు.

## డ్యామ్‌కు, బ్యారేజీకి తేడా లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు: మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,(నినాదం):** డ్యామ్‌కు, బ్యారేజీకు తేడా లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టు పనులు చేశారని ఎన్‌డీఎస్‌ఏ నివేదికలో ఉందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మేడిగడ్డలో పూర్తి నీరు నిల్వ చేసి కూలిపోయేందుకు కారణమయ్యారని పేర్కొన్నారు. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదికపై ఉత్తమ్ కుమార్‌రెడ్డి సభలో చర్చను ప్రారంభించారు. "తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రూ.87,449 కోట్లతో చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం. కానీ, మేడిగడ్డ.. సుందిళ్ల, అన్నారం నిరుపయోగంగా మారాయి. ప్రాణహిత–చేవెళ్లకు పేరు మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ దెబ్బతింది. 3 బ్యారేజీలు 20 నెలలుగా నిరుపయోగంగా మారాయి. ప్రాణహిత –చేవెళ్ల డిజైన్లను అప్పటి సీఎం మార్చారని కమిటీ చెప్పింది. మేడిగడ్డలో బ్యారేజీ నిర్మించవద్దని వ్యాప్కోస్ నిపుణులు కూడా చెప్పారు. రూ.38వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును పక్కన పెట్టి.. రూ.1.47లక్షల కోట్లతో కాళేశ్వరం మొదలుపెట్టి..రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టారు. 2019 నుంచి 2023 వరకు లిఫ్ట్ చేసినవి 162 టీఎంసీలు మాత్రమే. కాళేశ్వరం నుంచి ఏడాదికి 20.2 టీఎంసీలు మాత్రమే లిఫ్ట్ చేశారు. బ్యారేజీలకు జరిగిన నష్టం రాష్ట్రానికి పెనుభారంగా మారింది. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు. స్వాతంత్ర్యం వచ్చాక ఇలాంటి విపత్తు ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. మేడిగడ్డ బ్యారేజీ కుంగినప్పుడు భారత రాష్ట్రసమితి ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఎన్‌డీఎస్‌ఏపై భారత రాష్ట్రసమితి నేతలు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బిల్లు తెచ్చినప్పుడు భారత రాష్ట్ర సమితి మద్దతిచ్చింది" అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి వివరించారు.

## భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం..

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఆదివారం ఉదయం 9 గంటలకు గోదావరి ప్రవాహం 48 అడుగులు దాటింది. దీంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద చాలా మెట్లు, విద్యుత్ స్తంభాలు నీటిలో మునిగాయి. కల్యాణ కట్ట వరకు వరద నీరు చేరింది. నీటిమట్టం పెరగడంతో భక్తులు స్నానాలు చేయడానికి నదిలోకి వెళ్లొద్దని అధికా రులు ఆదేశాలు జారీ చేశారు. తూరుబాక వద్ద ప్రధాన రహదారిపై వరద నీరు చేరడంతో దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోదా వరి వరదతో వీఆర్‌పురం, కూనవరం, చింతూరు మండలాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

## రాహుల్ దిష్టిబొమ్మ దహనానికి బీజేపీ మహిళా నేతల యత్నం.. ఉద్రిక్తత



**హైదరాబాద్,(నినాదం)** నగరంలోని నాంపల్లిలో ఉన్న భాజపా రాష్ట్ర కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాహుల్ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు భాజపా మహిళా మోర్చా నేతలు యత్నించారు. కార్యాలయం నుంచి వారు బయటకు రాకుండా గేట్లను పోలీసులు మూసివేశారు. దీంతో కాంగ్రెస్‌కు, రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా భాజపా నేతలు నినాదాలు చేశారు. రాహుల్ దిష్టిబొమ్మను లాక్కునేందుకు పోలీసులు పార్టీ కార్యాలయం గోడ ఎక్కారు. అక్కడి నుంచి దిగిపోవాలంటూ పోలీసులపైకి భాజపా మహిళా నేతలు కుర్చీలు, కర్రలు విసిరారు. పార్టీ కార్యాలయంలోకి పోలీసు అధికారి రావడంపై భాజపా నేతలు అభ్యంతరం తెలిపారు. మాట్లాడేందుకు వచ్చిన అధికారి కార్యాలయం చుట్టూ తిరగడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ కార్యాలయం బయట దిష్టిబొమ్మ దహనం చేస్తే పోలీసులకు ఇబ్బందేంటని మహిళా నేతలు ప్రశ్నించారు.

## పూరీ క్షేత్రం పేరిట నకిలీ వెబ్‌సైట్ దోపిడీ!

**పూరీ:** ఒడిశాలోని ప్రముఖ పూరీ జగన్నాథ ఆలయంలో ఆన్‌లైన్ పూజల పేరిట భక్తులను మోసం చేస్తున్న ఓ నకిలీ వెబ్‌సైట్‌ను పోలీసులు గుర్తించారు. శ్రీక్షేత్రంలో ప్రత్యేక పూజలు, దర్శనం, నైవేద్య సమర్పణ తదితర సేవలు అందిస్తామంటూ తప్పుడు ప్రకటనలతో ఆ వెబ్‌సైట్ రూ.వేలల్లో దోపిడికి పాల్పడుతోందని పూరీ ఎస్పీ ప్రతీక్ సింగ్ తెలిపారు. ఈ వ్యవహారం గుట్టు రట్టు కావడంతో.. సైబర్ బృందాన్ని అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. ఆ వెబ్‌సైట్‌ను బ్లాక్ చేసి, కేసు దర్యాప్తునకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు."జగన్నాథుని దర్శనం, ప్రత్యేక పూజలు తదితర సేవలు అందిస్తామంటూ తప్పుడు ప్రకటనలు ఇచ్చే నకిలీ వెబ్‌సైట్‌లకు భక్తులు దూరంగా ఉండాలి. మోసపూరిత ప్రకటనలకు ఆకర్షితులు కావొద్దు. ఆలయ యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించే ఛానెళ్ల ద్వారా సేవలను ధ్రువీకరించుకోవాలి. అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలి. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో హోటళ్లను బుక్ చేసుకునే సమయంలో మరిన్ని జాగ్రత్తలు అవసరం. డబ్బుల కోసం భక్తుల మనోభావాలతో ఆడుకునేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఎస్పీ హెచ్చరించారు.

## డ్రాగన్, ఏనుగు ఒక్కటవ్వాలి..

### భారత్- చైనా సంబంధాలపై జిన్‌పింగ్

**షాంఘై :** షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సు కోసం భారత ప్రధాని మోదీ చైనాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాల మధ్య సంబంధాలపై మాట్లాడారు. ఈ క్రమంలో జిన్‌పింగ్ మాట్లాడుతూ.. భారత్– చైనా స్నేహంగా ఉండటం సరైన నిర్ణయమన్నారు.ప్రధాని మోదీని మరోసారి కలవడం తనకు ఎంతో ఆనందంగా ఉందంటూ.. ఎస్‌సీవో సదస్సుకు జిన్‌పింగ్ ఆహ్వానం పలికారు. గతేడాది కజన్‌లో ఇరువురి నేతల మధ్య జరిగిన భేటీని జిన్‌పింగ్ గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాలు.. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులని పేర్కొన్నారు. ఇరు దేశాల్లోని ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సంబంధాల పునరుద్ధరణ బాధ్యతను తాము భుజాన వేసుకున్నామన్నారు. పొరుగు దేశాలుగా తమ మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఇరు దేశాల విజయాలకు దోహదపడే అంశాల్లో.. డ్రాగన్, ఏనుగు కలిసి రావడం సరైన ఎంపికన్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షికంగా స్థిర, దృఢమైన సంబంధాలు దీర్ఘకాలం కొనసాగేలా చూసుకోవాలన్నారు. ప్రపంచంలో శాంతి, శ్రేయస్సు కోసం భారత్– చైనాలు బాధ్యతను తీసుకోవాలని జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. అంతకు ముందు ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చైనాతో సానుకూల సంబంధాలు కొనసాగించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. ఇరుదేశాల సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం నెలకొన్నాయని, కైలాశ్ మానససరోవర్ యాత్ర కూడా తిరిగి ప్రారంభమైందని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు పునఃప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఇరుదేశాల మధ్య సహకారంతో దాదాపు 2.8 బిలియన్ల మంది ప్రజల ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు.

## నన్ను పట్టించుకోవడం లేదు...

వివాహం జరిగింది. ఈనేపథ్యంలో తనను పట్టించుకోకుండా మొదటి భార్యనే పట్టించుకుంటున్నాడని గత కొద్దిరోజులుగా కవిత భర్తతో గొడవ పడుతోంది. ఈ క్రమంలోనే ఈ నెల 29న రాత్రి భర్త నిద్రిస్తున్న సమయంలో అతడి గొంతు కోసి హత్య చేసింది. మృతుడి తండ్రి భోపాల్ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసింది నింధితురాలిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో తనను నిర్లక్ష్యం చేసినందుకే హత్య చేసినట్టు అంగీకరించింది. దీంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. మృతుడి మొదటి భార్య అతడి స్వగ్రామం తాండా మజ్రాలో ఉంటుండగా రెండో భార్య ముజఫర్‌నగర్‌లో ఉంటుంది.

## చాట్‌జీపీటీ మాట విని కన్నతల్లిపై దారుణం..

చాట్‌జీపీటీ మాట విని ఓ వ్యక్తి కన్నతల్లినే దారుణంగా హత్య చేశాడు. ఆ తరవాత తాను సైతం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన అమెరికాలో చోటు చేసుకుంది. స్టెయిన్ ఎరిక్ సోల్బర్గ్ అనే వ్యక్తి గతంలో యాహూ సంస్థలో మేనేజర్‌గా విధులు నిర్వహించాడు. కాగా గత కొన్నేళ్లుగా ఎరిక్ తీవ్రమైన మానసిక సమస్యలతో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో తనపై హత్యాయత్నాలు జరగవచ్చని, కన్నతల్లే తనపై నిఘా పెట్టిందని ఎరిక్ చాట్ జీపీటీ ఇచ్చిన సమాధానంతో ఆందోళన చెందాడు. తాను వాడే మానసిక ఆరోగ్యానికి సంబంధించిన ఔషధాల్లో విషం కలిపి ఇవ్వవచ్చని చాట్ జీపీటీ ద్వారా తెలుసుకున్నాడు. ఈ నేపథ్యంలో ఎరిక్ తన తల్లి సుజానే ఎబెర్సెన్ ఆడమ్స్ తలపై మరియు మెడ మీద బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం తాను కూడా ఓ పదునైన ఆయుధంతో కోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చాట్‌జీపీటీ చెప్పిందే నిజం అని భావించి ఎరిక్ తల్లిని హత్య చేసి తాను కూడా ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇదిలా ఉంటే ఏఐ కారణంగా గతంలోనూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే.

# 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

విద్య, ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం రెండు బిల్లులను గతంలో తాము అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్‌కు పంపినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గవర్నర్ వాటిని ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారన్నారు. సుమారు 5 నెలల నుంచి ఆ బిల్లులు రాష్ట్రపతి వద్ద ఉన్నాయని చెప్పారు. మున్సిపల్ చట్ట సవరణ బిల్లుపై శాసనసభలో చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు."స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యమయ్యాయని కొందరు హైకోర్టుకు వెళ్లారు. ఈక్రమంలో సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. రిజర్వేషన్లను కూడా నిర్ధరించాలని తెలిపింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం.. ఉన్న పరిస్థితులు, చట్టాలను పరిశీలించాం. 2018లో కేసీఆర్ పంచాయతీరాజ్ చట్టం తెచ్చారు. అందులో 50 శాతం రిజర్వేషన్ల పరిమితికి లోబడి మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని ఉంది. 2019లో తెచ్చిన మున్సిపల్ చట్టంలోనూ ఇదే ఉంది. ఈ రెండు చట్టాలు గుదిబండగా మారడంతో.. మా ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. వెంటనే ఆ ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపించాం. ఆయన దాన్ని కూడా భారత రాష్ట్ర సమితి నేతల మాటలు నమ్మి రాష్ట్రపతికి పంపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం.

– హైదరాబాద్, (నినాదం)



**వాళ్ల పార్టీ నాయకుడు రిజర్వేషన్లకు సిద్ధంగా లేరు**

భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లలేదని చెబుతున్నారు. ఐదు సార్లు దీని గురించి ప్రధానికి లేఖ రాశాం. ఆయన అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. ఈక్రమంలో ప్రధానిపై ఒత్తిడి తీసుకురావడానికి జంతర్‌మంతర్‌లో ధర్నా చేశాం. 100 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన ఎంపీలు మద్దతిచ్చారు. రాజ్యసభలో ఉన్న భారత రాష్ట్ర సమితి ఎంపీలు మాత్రం అటు వైపు కన్నెత్తి కూడా చూడలేదు. బీసీల గురించి మాట్లాడుతున్న గంగుల కమలాకర్ కూడా రాలేదు. వాళ్ల పార్టీ నాయకుడు బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి సిద్ధంగా లేరు. ఈరోజు కూడా సభలో గందరగోళం సృష్టించి బిల్లు ఆమోదం చెందకుండా ప్రయత్నిస్తున్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చేందుకు కృషి చేస్తోంది. వీలైతే సహకరించండి. లేదంటే మళ్లీ ప్రజలు మీకు సరైన గుణపాఠం చెబుతారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**శాసనసభ ముందుకు నివేదిక**

తెలంగాణలో రెండో రోజు శాసనసభ సమావేశాలు కొనసాగుతున్నాయి. కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టింది. ఎమ్మెల్యేలకు పెన్‌డ్రైవ్‌లో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చారు. మున్సిపల్ చట్టసవరణ బిల్లుతో పాటు అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ బిల్లును ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టింది. తెలంగాణ పురపాలక చట్టం 2019 నిబంధన సవరణ బిల్లుపై శాసనసభలో చర్చ మొదలైంది. చర్చ జరుగుతున్నందున ఆర్డినెన్స్ కుదరదని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పురపాలక చట్టం 2019 నిబంధన సవరణ చట్టం తెచ్చినట్లు చెప్పారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని పేర్కొన్నారు. దీని కోసమే ఈ బిల్లు తెచ్చినట్లు తెలిపారు.

**కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఏముందంటే..**

3 ఆనకట్టల ప్రణాళిక, నిర్మాణంలో పూర్తి లోపాలు, తప్పిదాలున్నాయి. అంచనాల తయారీ, పరిపాలన అనుమతుల్లో లోపాలున్నాయి. ప్రాజెక్టులకు సీడబ్ల్యూసీ అనుమతుల్లోనూ లోపాలున్నట్లు నివేదిక స్పష్టం చేసింది. నిపుణుల కమిటీ ప్రకారం మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించరాదని నివేదిక పేర్కొంది. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేనందునే మేడిగడ్డ నిర్మించారనడం సహేతుకం కాదంది. పూర్తిగా నాటి సీఎం కేసీఆర్ నిర్ణయం ప్రకారమే మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నిర్మించారని పేర్కొంది. ఆనకట్టల నిర్మాణానికి ఇచ్చిన కాంట్రాక్ట్ విధానం సరిగా లేదంది. డీపీఆర్ పూర్తిగా పరిశీలించకుండానే అంచనాలు ఆమోదించారని.. కాంట్రాక్టర్ల లబ్ధికే అంచనాల పెంపు నిబంధనలు సడలించారని నివేదిక స్పష్టం చేసింది.

**ఎమ్మెల్యేలకు పెన్‌డ్రైవ్‌లో నివేదిక**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎమ్మెల్యేలకు పెన్‌డ్రైవ్‌లో అందజేసింది. ప్రధానంగా 3 ఆనకట్టల ప్రణాళిక, నిర్మాణంలో లోపాలు, తప్పిదాలు ఉన్నాయని నివేదిక తేల్చింది. అంచనాల తయారీ, పరిపాలన అనుమతుల్లో లోపాలు ఉన్నాయని పేర్కొంది. ప్రాజెక్టులకు సీడబ్ల్యూసీ అనుమతుల్లోనూ లోపాలు ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. "నిపుణుల కమిటీ ప్రకారం మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించరాదు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేనందునే మేడిగడ్డ నిర్మించారనడం సహేతుకం కాదు. అప్పటి సీఎం కేసీఆర్ నిర్ణయం ప్రకారమే మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌లు నిర్మించారు. ఆనకట్టల నిర్మాణానికి ఇచ్చిన కాంట్రాక్ట్ విధానం సరికాదు. డీపీఆర్ పూర్తిగా పరిశీలించకుండానే అంచనాలు ఆమోదించారు.కాంట్రాక్టర్ల లబ్ధికే అంచనాల పెంపు నిబంధనలు సడలించారు. ఏజెన్సీలకు లబ్ధి చేకూర్చాలన్న దురుద్దేశంతోనే అంచనాలు సవరించి ఖజానాకు నష్టం చేకూర్చారు. అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ నిర్వహణ సరిగా లేదు. ఆనకట్టల డిజైన్లు, డ్రాయింగ్స్‌లో పూర్తిగా లోపాలున్నాయి. మేడిగడ్డకు సబ్‌స్టాన్షియల్ సర్టిఫికెట్ ఇవ్వడం అక్రమం"అని జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ నివేదికలో పేర్కొంది.

## అమిత్ షాపై తీవ్ర వ్యాఖ్యలు.. ఎంపీ మహువా మొయిత్రాపై కేసు

**బంగ్లాదేశ్:** బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను నిరోధించడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను ఉద్దేశిస్తూ టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇవి కాస్త రాజకీయ దుమారం రేపాయి. తాజాగా ఈ వ్యవహారంలో మహువాపై కేసు నమోదైంది. ఓ స్థానిక వ్యక్తి ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ పోలీసులు తెలిపారు.ఎంపీ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, రాజ్యాంగ విరుద్ధమని ఫిర్యాదుదారు ఆరోపించినట్లు పోలీసులు వెల్లడించారు. అదేవిధంగా 1971 సమయంలో రాయ్‌పూర్‌లోని మానా క్యాంప్ ప్రాంతంలో అనేకమంది బంగ్లాదేశీ శరణార్థులు స్థిరపడ్డారని, మహువా వ్యాఖ్యలు వారిలో భయాందోళనలు రేకెత్తించాయనీ కూడా ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. అంతకుముందు పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణానగర్ కొత్వాలీ పోలీసు స్టేషన్‌లోనూ ఆమెపై ఫిర్యాదు దాఖలైంది. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్ల విషయంలో మహువా మొయిత్రా ఇటీవల కేంద్రంపై విరుచుకుపడ్డారు. "సరిహద్దు భద్రత విషయంలో కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పుకొంటోంది. భాజపా నేతలు పదే పదే చొరబాటుదార్ల గురించి మాట్లాడుతున్నారు. అయితే.. దేశ సరిహద్దుల్ని పరిరక్షించే బాధ్యతను ఐదు భద్రతాదళాలు నిర్వర్తిస్తున్నాయి. అవన్నీ కేంద్ర హోంశాఖ పరిధిలోనే పనిచేస్తున్నాయి. కేంద్ర హోం శాఖ, హోం మంత్రి సరిహద్దుల్ని రక్షించలేకపోయినప్పుడు.. చొరబాటుదార్లు దేశ ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రధాని స్వయంగా చెప్పినప్పుడు.. ఆ తప్పు ఎవరిది?" అని ఆమె ప్రశ్నించారు. ఈ క్రమంలోనే అమిత్ షా (%ూఎత్ ాశ్మ్ఖుప్త%)ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిని భాజపా ఖండించింది.

## యూపీఎస్సీ అభ్యర్థుల కోసం 'ప్రతిభా సేతు'..

**న్యూఢిల్లీ,(నినాదం):** సివిల్స్ పరీక్షల అన్ని దశలలో ఉత్తీర్ణత సాధించి.. మెరిట్ లిస్టులో పేరు లేని అభ్యర్థుల వివరాలను ఇకపై ఈ పోర్టల్‌లో ఉంచనున్నట్లు ప్రధాని వెల్లడించారు. ఈ వివరాలను ప్రైవేట్ కంపెనీలు తీసుకొని.. తమ సంస్థలలో వారికి ఉపాధి కల్పించవచ్చని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని పరీక్షిస్తున్నాయి..**

దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం, వరదలపై మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని పరీక్షిస్తున్నాయన్నారు. అనేక రాష్ట్రాల్లో భారీ వరదల కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోయారని.. వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారన్నారు. తీవ్రంగా శ్రమిస్తున్న జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాలు , భద్రతా దళాలు, సామాజిక కార్యకర్తలు, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

**జమ్మూకశ్మీర్ మరింత ముందుకు వెళ్తోంది..**

వినాశకరమైన ప్రకృతి వైపరీత్యాలు జమ్మూకశ్మీర్‌ను అతలాకుతలం చేస్తున్నప్పటికీ.. అనేక విషయాల్లో ముందుకు వెళ్తుందన్నారు. ఇటీవల శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో నిర్వహించిన ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ గురించి మోదీ ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా 800 మందికి పైగా అథ్లెట్లు ఇందులో పాల్గొన్నారన్నారు. పురుషులతో సమానంగా మహిళా అథ్లెట్లు కూడా ఇందులో ప్రతిభ చూపారన్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా కశ్మీర్‌లోని పుల్వామాలో తొలి సారిగా డే–నైట్ క్రికెట్ మ్యాచ్ జరిగిందని పేర్కొన్నారు. దేశం మార్పువైపు పయనిస్తోందనడానికి ఇవి ఉదాహరణగా నిలిచాయన్నారు.

# కాళేశ్వరంపై సెటిల్‌మెంట్... రాకేశ్ రెడ్డి

**హైదరాబాద్,(నినాదం)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి కేరళ పర్యటన మతలబు ఏంటి..? అని ప్రశ్నించారు. బుక్ రిలీజ్ కోసం రేవంత్‌రెడ్డి కేరళ వెళ్లారంటే నమ్మేలా లేదని నిలదీశారు. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నివేదికపై కీలక చర్చ జరుగుతున్నపుడు ఈ కేరళ టూర్ ఏంటని..? ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం చర్చ కేరళలో ఎందుకు..? అని నిలదీశారు. రేవంత్‌రెడ్డితో, కేసీఆర్ తన మనిషిని కేరళకు పంపించారనే అనుమానం కలుగుతోందని విమర్శించారు. ఇద్దరు కలిసి కేరళకు వెళ్లారా..? అక్కడే కాళేశ్వరంపై సెటిల్‌మెంట్ జరుగుతుందా..? అని ప్రశ్నించారు ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి.

**కాళేశ్వరం స్కామ్ గుణపాఠం కావాలి..**

ఆదివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో పైడి రాకేశ్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. తెలంగాణ రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చనున్న కాళేశ్వరంపై అసెంబ్లీలో ఇవాళ కీలక చర్చ జరుగుతోందని తెలిపారు. భవిష్యత్ తరాలకు కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్ గుణపాఠం కావాలని హెచ్చరించారు. అప్పట్లో స్వాతంత్ర్య సమరయోధుల కోసం అండమాన్ జైల్ కట్టారని..ఇప్పటికీ దాని గుర్తులు, ఆనవాళ్లు ఉన్నాయని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంలో అవినీతి, అక్రమాలు చేసిన వారికోసం ప్రత్యేక జైలు కట్టించి అందులో ఉంచాలని ఎద్దేవా చేశారు ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి.

**వారి గుండెల్లో భయం పుట్టాలి..**

అప్పుడే రేవంత్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లు తెలంగాణ ప్రజలు భావిస్తారని పేర్కొన్నారు. ఆ ప్రత్యేక జైల్ చూసినప్పుడల్లా అవినీతి రాజకీయ నాయకుల గుండెల్లో భయం పుట్టాలని హెచ్చరించారు. కాళేశ్వరం మీద చర్చ పెట్టి ఇంత అత్యవసరంగా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు కేరళ వెళ్లినట్లని ప్రశ్నల వర్షం కురిపించారు. బహుశా కేసీఆర్ మీద ఎలాంటి చర్యలు తీసుకోకుండా ముందస్తు కోసం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ కేసీ వేణు గోపాల్.. రేవంత్ రెడ్డిని కేరళ పిలిచినట్లు ఉన్నారని విమర్శించారు ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి.

**రాజాసింగ్‌కు కష్టాలు..**

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాముడు లాంటి వారని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి కొనియాడారు. అందుకే రాజాసింగ్‌కు ఈ కష్టాలు తప్పడం లేదని చెప్పుకొచ్చారు. రాముడంతటి వారికి వనవాసం తప్పలేదని.. రేపు తమకు ఈ పరిస్థితి ఎదురు కావచ్చని.. అయినా తాము ధర్మం కోసం కొట్లాడుతాం, నిలబడతామని రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు.

# నో ఎల్‌ఆర్‌ఎస్.. నో కాంగ్రెస్: హరీశ్‌రావు

**హైదరాబాద్,(నినాదం):** ఈ రాష్ట్రంలో నో ఎల్‌ఆర్‌ఎస్.. నో కాంగ్రెస్ అనే పరిస్థితి భవిష్యత్‌లో తప్పకుండా వస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త మున్సిపాలిటీల కోసం అసెంబ్లీలో బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.

సీఎం వద్దనే మున్సిపాలిటీ శాఖ ఉంది. ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు అయింది. మున్సిపాలిటీలు ఎన్ని ఏర్పాటు చేశామన్నది ముఖ్యం కాదు.. ఎంత మేరకు అభివృద్ధి చేశాం అన్నది ముఖ్యం. నిధులు ఇస్తున్నారా లేదా..? అనేది ఆలోచించాలి. ఫాగింగ్‌కు కూడా డబ్బులు లేని పరిస్థితి. బీఆర్ఎస్ హయాంలో నెల నెల



పట్టణ ప్రగతి కింద మున్సిపాలిటీలకు డబ్బులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం వచ్చాక నిధులు ఇవ్వలేదు. ఎన్నికలు జరగలేదని ఫైనాన్స్ కమిషన్ డబ్బులు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తుంది.. రక్తమాంసాలు పీలుస్తుంది.. కాంగ్రెస్ వస్తే ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ చేస్తాం.. నో ఎల్‌ఆర్‌ఎస్ నో బీఆర్ఎస్ అన్నారు. ఇవాళ్ళేమో బరాబర్ పైసలు కట్టాలని వసూలు చేస్తున్నారు. మరి అదే ప్రజలు నో ఎల్‌ఆర్‌ఎస్ నో కాంగ్రెస్ అనే పరిస్థితి వస్తుంది. ఎల్‌ఆర్‌ఎస్ జీవో తెచ్చాం.. ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా వచ్చిన డబ్బుల్లో కొంత మేర ఆ మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించడం జరుగుతుందని జీవోలో చెప్పాం. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వసూలు చేసిన ఎల్‌ఆర్‌ఎస్ డబ్బులను మున్సిపాలిటీలకు ఎప్పటి వరకు అందజేస్తారో చెప్పాలి. వచ్చిన డబ్బు ఎంతనో చెప్పాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

పట్టణ ప్రగతి కింద నిధులు ఇవ్వలేదు.. ఫైనాన్స్ కమిషన్ నుంచి డబ్బులు రావడం లేదు. ఎల్‌ఆర్‌ఎస్ నిధుల నుంచి డబ్బులు ఇవ్వడం లేదు. రాష్ట్ర నుంచి నయా పైసా లేదు. మరి ఎలా కొనసాగాలి మున్సిపాలిటీలు. ప్రజలు కట్టిన డబ్బును ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ద్వారా వచ్చే డబ్బులను కూడా ఇవ్వడం లేదు. మరి మున్సిపాలిటీలు ఎలా నడవాలి..? పరిస్థితి ఏంటి అనేది ఆలోచించాలి. మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లేరు. కొత్త మున్సిపాలిటీలకు అనుగుణంగా పోస్టులు మంజూరు చేయండి. ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరుతున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ పటాన్‌చెరు, సంగారెడ్డి, జహీరాబాద్‌కు ఎస్డీఎఫ్ కింద రూ. 50 కోట్లు మంజూరు చేశారు. ఆ డబ్బులన్నీ మీరు రద్దు చేశారు. ఇదేం పద్ధతి అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టారు..

### హరీష్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్ కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో శిక్ష తప్పించుకోవాలని మాజీ మంత్రి హరీష్‌రావు చూస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. బ్యారేజీల గురించి హరీష్‌రావు మాట్లాడాలని సూచించారు. ఆదివారం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై తెలంగాణ అసెంబ్లీలో లఘుచర్చలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు. కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టారని ఆరోపణలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎక్కడ కట్టాలో.. ఎలా కట్టాలో వారికి తెలీదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం హడావుడిగా కట్టింది కాబట్టే కూలిపోయిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కాళ్లు మొక్కి వచ్చారని గుర్తుచేశారు. గతంలో అసెంబ్లీలో సోనియా వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ చెప్పారని తెలిపారు.ప్రధాన ప్రతిపక్షనేత సభకు రాకుండా ప్రజలను అవమానిస్తున్నారని ఫైర్ అయ్యారు. మేడిగడ్డ కూలడానికి తామే కారణమని సభకు వచ్చి ప్రజలకు క్షమాపణ చెప్పాలని హితవు పలికారు. బీసీ రిజర్వేషన్లపై కమిషన్ నివేదికపై చర్చ జరుగుతుంటే కేసీఆర్ సభకు ఎందుకు రారని ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్ రావు కోర్టు కేసుల గురించి మాట్లాడటం కాదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడ్డ దానిపై చర్చ జరుగుతుందని తెలిపారు. కాళేశ్వరం కమిషన్ సబ్జెక్ట్‌పై మాట్లాడాలని సూచించారు. మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే మరో లక్ష కోట్లు దోచుకునేవారని ఆక్షేపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మీరు తప్పుచేశారు కాబట్టే ఇవన్నీ మాట్లాడుతున్నారని.. మాది తప్పయింది అని ఒప్పుకోవాలని హితవు పలికారు. మీ నాయకుడు కేసీఆర్‌కు ఎదురుచెప్పే ధైర్యం ఎవరికి లేక ఇలా జరిగిందని చెప్పాలని అన్నారు. రేపు మూడు బ్యారేజీలు కూలితే ఏం చేయాలని నిలదీశారు. కోర్టు కేసుల గురించి అయితే తర్వాత మాట్లాడదామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

పీసీ ఘోష్ కమిషన్‌ను కాంగ్రెస్ కమిషన్ అంటారా?: మంత్రి శ్రీధర్ బాబు మాజీ మంత్రి హరీష్‌రావు సభ సమయాన్ని ఉపయోగించుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. ఎన్ని గంటలైనా మాట్లాడే, సభను నడిపే శక్తి యుక్తి తమకు ఉందని ఉద్ఘాటించారు. హరీష్‌రావు వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుపై సబ్జెక్ట్ ఉంటే మాట్లాడొచ్చని.. లేదంటే తమ వాళ్లు మాట్లాడతారని హితవు పలికారు. టెక్నికల్ అంశాలపై కోర్టుకు వెళ్లారని.. దాన్ని కోర్టు తేలుస్తుందని తెలిపారు. 1952కమిషన్ ఎంక్వైరీ యాక్ట్ ప్రకారం తాము కాళేశ్వరంపై కమిషన్ వేశామని వెల్లడించారు. ఏఐసీసీ సీనియర్ సభ్యులే ప్రస్తుతం మీ కేసు వాదిస్తున్నారని.. అది వారి వృత్తి అని గుర్తుచేశారు. అలాంటిది పీసీ ఘోష్ కమిషన్‌ను కాంగ్రెస్ కమిషన్ అంటారా? అని ఫైర్ అయ్యారు. తాము ప్రజాస్వామికంగా ముందుకు వెళుతున్నామని నొక్కిచెప్పారు. తాము కక్ష సాధింపు చేయాలి అనుకుంటే అధికారంలోకి వచ్చిన వెంటనే మొదలయ్యేవని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## సిరిసిల్ల వరద బాధితులకు...

జిల్లా కలెక్టర్‌కు త్వరలోనే అందజేయనున్నట్లు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. అకాల వర్షాలతో సిరిసిల్ల జిల్లాలో భారీ ఎత్తున నష్టం సంభవించిందని పేర్కొన్నారు. రైతులకు పెద్ద ఎత్తున పంట నష్టం సంభవించిందని, పలువురు నిరాశ్రయులయ్యారని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎంపీ లాడ్స్ నిధులు మొత్తాన్ని సిరిసిల్ల జిల్లా బాధితులను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను లైట్ తీసుకోవద్దు..

### కాంగ్రెస్ శ్రేణులకు పీసీసీ చీఫ్

**హైదరాబాద్,(నినాదం):** డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఆఫీస్ బేరర్లు, కార్పొరేషన్ చైర్మన్‌లతో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లు అమలు చేసే ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. ఈ విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్.. రాజకీయంగా బీసీలను అణగదొక్కారని అన్నారు. బీసీ కులగణన చేసి పకడ్బందీగా బీసీ బిల్లు తెచ్చి బీసీలకు రాజకీయ సుస్థిర స్థానం కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అని చెప్పారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఆశయాల మేరకు ఎవరి జనాభా ప్రకారం వారి వాటా ఉండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పని చేసిందని అన్నారు.

## వరద ప్రాంతాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీల బృందం పర్యటన.. బాధితులకు విజయశాంతి హామీ

**హైదరాబాద్,(నినాదం):** రాష్ట్రంలో కొనసాగుతున్న వరద ప్రభావిత పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు టీఎస్ కాంగ్రెస్ ఎమ్మెల్సీల బృందం నేడు కామారెడ్డి జిల్లాలో పర్యటిస్తోంది. టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, విజయశాంతి, బల్మూరి వెంకట్, శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు. కామారెడ్డి జిల్లాలోని జీఆర్ కాలనీలో ఈ ఎమ్మెల్సీల బృందం పర్యటించి.. బాధితులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన విజయశాంతి.. బాధితులు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారని తెలిపారు. అక్కడి దృశ్యాలు చూస్తోంటే గుండె తరుక్కుపోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున బాధితులకు సహాయం అందిస్తామని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి బాధితులకు అండగా నిలుస్తారని తెలిపారు.

ప్రభావిత గ్రామాల్లో వరద కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి, బాధితుల సమస్యలను సమీక్షించేందుకు ప్రత్యేక కమిటీని టీపీసీసీ అధ్యక్షుడు ఈ బృందాన్ని నియమించారు. స్థానిక నేతలతో కలిసి రైతులు, ప్రజల నుంచి ఈ బృందం వివరాలు, సమస్యలు తెలుసుకుని ఆ నివేదికను టీపీసీసీకి సమర్పించనుంది. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ నేతలపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈ పర్యటనకు రాజకీయ ప్రాధాన్యం కూడా ఏర్పడింది. టౌన్లో వరద తగ్గినా ఇళ్లల్లో బురద తగ్గలేదు. ఎటుచూసినా వరదకు కొట్టుకుపోయిన సామాన్లు, వాహనాలు దర్శనమిస్తున్నాయి. టీవీలు, ఫ్రిడ్జ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పాడవ్వడంతో ప్రజలు కన్నీటి పర్యంతమవుతున్నారు.

# బ్యాంకు చోరీ కేసులో నిందితుల అరెస్ట్





**రు. 12.61 కోట్ల విలువైన 15.237 కిలోల బంగారు నగలు స్వాధీనం**

**రు. 1,61,730 నగదు సైతం**

**రామగుండం సిపి అంబర్ కిషోర్ జూ**

**గోదావరిఖని, ఆగస్టు 31 (నినాదం):** మంచిర్యాల జిల్లా చెన్నూరు లో వారం క్రితం జరిగిన బ్యాంకు చోరీ ఘటనలోని నిందితులని రామగుండం కమిషనరేట్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం కమిషనరేట్ కార్యాలయంలో సిపి అంబర్ కిషోర్ జా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. ఈ నెల 23 న ఉదయం 10.00 గంటల సమయంలో రీజినల్ మేనేజర్ రితేష్ కుమార్ గుప్తా ఎస్బీఐ చెన్నూర్ పీఎస్ చెన్నూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం బ్యాంకులో 402 గోల్డ్ లోన్ ఖాతాల ఆభరణాలు (25.17 కిలోల బంగారం) విలువ రూ.12.61 కోట్ల నగదు, రూ.1.10 కోట్లు దొంగిలించబడ్డాయని పేర్కొన్నారు. దీంతో ఏ. భాస్కర్ డీసీపీ మంచిర్యాల్ పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు బాధ్యతను జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్ కు అప్పగించామన్నారు. ప్రత్యేక బృందాలు బ్యాంకును తనిఖీ చేయగ సాంకేతిక ఆధారాలను సేకరించి, క్యాషియర్ నరిగె రవీందర్ ఖాతాలో ఆడిట్ నిర్వహించగా భారీగా అనుమానాస్పద డిపాజిట్లు ఉన్నట్లు తేలిందన్నారు .ఈ సంవత్సరం అక్టోబర్ నుండి తరచూ గోల్డ్ లోన్ చెస్ట్ నుండి బంగారం తీసి, తన స్నేహితుల ఖాతాల్లో జమ చేసి, కొంత కమిషన్ తీసుకుని మిగతా మొత్తాన్ని క్యాషియర్ రవీందర్‌కి బదిలీ చేసేవారన్నారు.

ఇప్పటివరకు నిందితులు 10 ప్రైవేట్ గోల్డ్ లెండింగ్ కంపెనీలలో 44 మంది పేర్లపై 142 గోల్డ్ లోన్లు తీసుకున్నారని అన్నారు.అలాగే, క్యాషియర్ నరిగె రవీందర్ బ్రాంచ్ మేనేజర్‌తో కుమ్మక్కై తన భార్య, మరిది, స్నేహితుల పేర్లతో తప్పుడు గోల్డ్ లోన్లు 42 మంజూరు చేసి, బంగారం లేకుండానే రూ.1.58 కోట్లు 4.14 కిలోల బంగారం తాకట్టు పెట్టినట్లు చూపించారని అన్నారు.ఇప్పటివరకు 3 బ్యాంకు అధికారులు, వారికి తోడ్పడిన 41 మందితో కలిపి మొత్తం 44 మంది నిందితులను అరెస్టు చేశామని ఆయన అన్నారు. ఇందులోఅరెస్టయిన నిందితులు మొత్తం 44 (ఇందులో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులు రికవరీ అయిన బంగారు నగలు 15.237 కిలోల బంగారు ఆభరణాలు రికవరీ అయిన నగదు రూ.1,61,730 ఈ కేసును తక్కువ కాలంలోనే చాకచక్యంగా ఛేదించినందుకు ఏ. భాస్కర్, డీసీపీ మంచిర్యాల్, ఏ. వెంకటేశ్వర్ ఏసీపీ జైపూర్, దేవేందర్ రావు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చెన్నూర్, ఆర్. బన్సీలాల్ సీఐ చెన్నూర్ రూరల్, డి. వేను చందర్ సీఐ శ్రీరాంపూర్, ఏ. ఆశోక్ సీఐ మంచిర్యాల్ రూరల్, కె.నరేష్ కుమార్ ఇన్స్పెక్టర్, శ్రీ బాబురావు ఇన్స్పెక్టర్ సిసిఎస్ , ఎస్ఐలైన పి. సుబ్బారావు, శ్రీధర్, రాజేందర్, శ్వేత, సంతోష్, లక్ష్మీ ప్రసన్న, కోటేశ్వర్, ఉపేందర్ రావు, చంద్రశేఖర్, రవి, హెడ్ కానిస్టేబుళ్లైన శంకర్, రవి, పీసీలైన రమేష్, ప్రతాప్, తిరుపతి లను నుంచి వారికి రివార్డులు అందించమన్నారు.

# ఘనంగా 186వ జ్ఞాన మాల కార్యక్రమం

**తుడుం ఆగమయ్య కీసర మండల బిఆర్ఎస్ నాయకుడు**



**కీసర, ఆగస్టు 31, (నినాదం):** కీసర మండలం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 186వ వారం జ్ఞానమల కార్యక్రమం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్ ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 186వ వారం జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడుం ఆగమయ్య కీసర మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 186వ జ్ఞానమాల కార్యక్రమానికి రావడం సంతోషం వ్యక్తం చేస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలని అందరు ముందుకు తీసుకువెళ్లాలని ప్రపంచంలోనే గొప్ప మేధా శక్తిమంతుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పొగిడారు. విద్యార్థులనీ, యువతనీ తప్పు దారి పట్టకుండా చూసుకుంటామని అలాగే క్రీడలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బలిదే రమేష్ గుప్తా, కీసర గుట్ట ఫౌండర్ ట్రస్టీ తటాకం రమేష్ శర్మ, శ్రీ కీసర బంగారు మైసమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మెన్ తుడుం యాదగిరి, ప్రధాన కార్యదర్శి కుంటోళ్ళ సత్యనారాయణ,, మాజీ వార్డ్ సభ్యుడు శీలం మల్లేష్, కాంగ్రెస్ పార్టీ కీసర మండల మహిళా ఉపాధ్యక్షురాలు కర్రె బలమని, బిఆర్ఎస్ పార్టీ కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు చినింగిని బాల్ రాజ్ , ఉపాధ్యక్షులు సుమన్ బన్నీ, కీసర గుట్ట ట్రస్ట్ బోర్డు మాజీ మెంబర్ రాగుల రమేష్ ముదిరాజ్, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, 108 చిత్రం రవి, రాజలింగం ముదిరాజ్ కీసర గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఎర్ర సాయిలు, ప్రధాన కార్యదర్శి తుడుం బాలరాజ్, ఆనబోయిన కృష్ణ ముదిరాజ్, బోయిని నవీన్ ముదిరాజ్, రాగుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE. R.R.DISTRICT. AT: HAYATHNAGAR. O.S.NO. 680 OF 2025.

Between:
Chevula Ramesh ...... Plaintiff

And
The Tahsildar Abdullapurmet Mandal
& another ...Defendants

To,
All Concerned
... Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare him as the legal heir of deceased Chevula Sathaiah. The above suit is posted to 16- 09-2025. You are hereby summoned to appear before the Hon'ble Court on 16-09-2025, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

(BY ORDER OF THE COURT)

M/s. HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates
Plot No.71, Raghavendra Nagar,
Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

VERITAS FINANCE
వెరిటాస్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN No : U65923TN2015PLC100328
(గతంలో వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్)
SKCL సెంట్రల్ స్క్వేర్ 1, సౌత్ అండ్ నార్త్ వింగ్, 7వ అంతస్తు, యూనిట్ నం. సి28-సి35, CIPET రోడ్, తిరు వి కా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600 032. వెబ్: www.verifasfin.in

నోటీసు

డియర్ కస్టమర్స్,
వెరిటాస్ ఫైనాన్స్ యొక్క సత్తుపల్లి బ్రాంచ్ మార్చబడుతోంది మరియు కొత్త బ్రాంచ్ 01.12.2025 నుండి పనిచేయడం ప్రారంభమవుతుంది

కొత్త చిరునామా:
వెరిటాస్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అని పిలుస్తారు)
మొదటి అంతస్తు, 4-14/2/ఎ/1, వరసిద్ధి నివాసాల పక్కన, చింతలపాటి వారి వీధి, అయ్యగారిపేట గ్రామం, సత్తుపల్లి మండలం, సత్తుపల్లి, ఖమ్మం (జిల్లా), తెలంగాణ - 507303

పాత చిరునామా:
వెరిటాస్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అని పిలిచేవారు) నెం.16-220, గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్, సర్వే.నెం.94/బి/బి, అయ్యగారిపేట గ్రామ రెవెన్యూ, జిల్లా: ఖమ్మం, తెలంగాణ. సత్తుపల్లి

సహాయం కోసం, కస్టమర్లు కొత్త చిరునామాను సంప్రదించాలని అభ్యర్థించారు, మా కస్టమర్లు దయచేసి మాతో సహకరించాలని మేము అభ్యర్థిస్తున్నాము.

మేనేజ్‌మెంట్ తరఫున మరియు కొరకు
వెరిటాస్ ఫైనాన్స్ లిమిటెడ్
సం/- డి అరుల్మణి
మేనేజింగ్ డైరెక్టర్ & CEO

స్థలం: సత్తుపల్లి
తేదీ: 01.09.2025

# ఘనంగా వినాయక చవితి వేడుకలు



**కీసర, ఆగస్టు 31, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపల్, రాంపల్లి సుచిత్ర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో గణేష్ చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా నంది అవార్డు గ్రహీత లలిత కళ నాట్య మండలి ఎంఎస్ఆర్ మాధురి వేణుగోపాల్ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదక్షణ కాలనీవాసులకి ఆకర్షించుకుంది. ఈ నృత్య ప్రదర్శనలో సుమారు 35 మంది చిన్నారులతో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, కీసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ హరిప్రసాద్ విచ్చేసి చిన్నారులకు అభినందించి, తాను ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి ఏఐ జనరేషన్లో కూచిపూడి నృత్య నాట్యం చేసిన చిన్నారులకు ప్రశంసించారు. అదేవిధంగా సుచిత్ర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్స్ నృత్య కళ నాట్యం చేసిన చిన్నారులకు షీల్డ్ ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సుచిత్ర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మెంబర్స్, నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, కీసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ హరిప్రసాద్, కాలనీవాసులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేవగణాలకు అధిపతి గణపతి

**పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం):** దేవగణాలకు అధిపతి గణపతిగా పూజలు అందుకుంటు, సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆకాంక్షించారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల, నల్లగండ్ల హుడా కాలనీ, అపర్ణ సైబర్ జోన్, అపర్ణ సైబర్ కమ్యూనిటీ, గోపన్ పల్లి సోఫా కాలనీ, గోపన్ పల్లి ఎన్టీఆర్ నగర్ కాలనీలలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడని తెలిపారు. వినాయక చవితి పండుగను చక్కటి వాతావరణం లోకుటుంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా, సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో రోబోటిక్ సర్జరీలపై అవగాహన





**500 మందికి పైగా గైనకాలజిస్టులు, సర్జన్లతో జాతీయ కాన్ఫరెన్స్ అండ్ లైవ్ వర్క్‌షాప్ విజయవంతం**

**హైదరాబాద్, ఆగస్టు 31(నినాదం):** హైదరాబాద్ ప్రసూతి మరియు గైనకాలజికల్ సొసైటీ (OGSH) సహకారంతో యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ, ప్రసూతి మరియు గైనకాలజీ విభాగం, డాక్టర్. అనిత కున్నయ్య నేతృత్వంలో గైనకాలజీ వైద్య రంగంలో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక రోబోటిక్ వైద్య విదానాలను జాతీయ గైనకాలజీ వైద్య నిపుణులతో ప్రత్యక్ష వర్క్ షాప్ & ఇంటరాక్టివ్ శిక్షణా సెషన్స్ ను "గైనిక్ రోబోకాన్ 2025" పేరిట నిర్వహించడం జరిగింది. ఈ జాతీయ కాన్ఫరెన్స్ & లైవ్ వర్క్ షాప్ లో హైదరాబాద్ ప్రసూతి మరియు గైనకాలజికల్ సొసైటీ (OGSH) గత అధ్యక్షురాలు డాక్టర్. ఎస్. శాంత కుమారి (కోశాధికారి, FIGO) మరియు OGSH అధ్యక్షురాలు డాక్టర్. జయంతి రెడ్డి తో పాటుగా ప్రముఖ అంతర్జాతీయ అధ్యాపకులు డాక్టర్. పీటర్ సి. లిమ్, మెడికల్ డైరెక్టర్, రోబోటిక్ సర్జరీ సెంటర్ ఆఫ్ హోప్, నెవాడా, USA, డాక్టర్. మహేంద్ర భండారి, CEO, వట్టికూటి ఫౌండేషన్ మరియు భారతదేశంలో రోబోటిక్ సర్జరీకి మార్గదర్శకులు, దేశం నలుమూలల నుండి వచ్చిన 500 మందికి పైగా గైనకాలజిస్టులు మరియు సర్జన్లు పాల్గొన్నారు. యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్. అనిత కున్నయ్య, మాట్లాడుతూ... ఈ జాతీయ కాన్ఫరెన్స్ & లైవ్ వర్క్ షాప్ లో గైనకాలజీ వైద్య రంగంలో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక రోబోటిక్ వైద్య విదానాలు, క్లిష్టమైన అంశాలపై లోతైన చర్చ జరిగిందన్నారు. రోబోటిక్ సర్జరీలు, సర్జన్లను భర్తీ చేయడానికి రుపొందించబడినవి కాదని, వారి సామర్థ్యాలను పెంపొందించడానికి, మరింత మెరుగుపరచడానికి రుపొందించినవి అని అన్నారు. 3D హై-డెఫినిషన్ దృష్టి, శస్త్రచికిత్సా ప్రక్రియల సమయంలో చేతి వణుకు వంటి అనాలోచిత కదలికలను తొలగించడానికి రోబోటిక్ సర్జరీలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన రోబోటిక్-సహాయక శస్త్రచికిత్సలు.. శస్త్రచికిత్స సమయంలో సాటిలేని ఖచ్చితత్వం, స్థిరత్వాన్ని పెంపొందించడానికి, సర్జన్లు సర్జరీ సమయంలో సున్నితమైన పనులను ఎక్కువ నియంత్రణతో నిర్వహించడానికి ఉపయోగపడుతున్నయన్నారు. గైనకాలజీ వైద్య రంగంలో, పెద్ద గర్భాశయం, మైయోమెక్టమీ, సంతానోత్పత్తిని పెంచే విధానాలు, ఎండోమెట్రియోసిస్ మరియు సంక్లిష్టమైన అడెనోమైయోసిస్ వంటి శస్త్రచికిత్సలను నిర్వహించడంలో రోబోటిక్-సహాయక శస్త్రచికిత్సలు ఎంతో అభివృద్ధి చెంది మెరుగైన జీవన నాణ్యతను మెరుగుపరిచాయని డాక్టర్. అనిత కున్నయ్య తెలియజేసారు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్, డాక్టర్. ఎ. లింగయ్య, మాట్లాడుతూ.. "రోబోటిక్ సర్జరీ" గత దశాబ్ద కాలంలో ఒక విప్లవాత్మక మార్పును తీసుకొచ్చిందన్నారు. ఇప్పటికి భారతదేశంలోని కొన్ని వైద్య కేంద్రాలలో మాత్రమే రోబోటిక్ సర్జరీల ప్రాక్టీస్ అందుబాటులో ఉన్నాయన్నారు. గైనిక్ సర్జరీలో భవిష్యత్తులో అందుబాటులోకిరానున్న వైద్య విధానాలపై ఈ "గైనిక్ రోబోకాన్ 2025" జాతీయ రోబోటిక్ కాన్ఫరెన్స్ & లైవ్ వర్క్ షాప్ లో చర్చకు వచినట్లు డాక్టర్. ఎ. లింగయ్య తెలిపారు.

# మత్తు పదార్థాలు.. గ్రామాల్లోకి రాకుండా నిర్మూలించాలి

**ప్రగతిశీల యువజన సంఘం డిమాండ్**

**సీజనల్ వ్యాధులు పట్ల హెల్త్‌క్యాంపులు నిర్వహించాలి**




**గుండాల, ఆగస్టు 31(నినాదం):** గుండాల మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ప్రగతిశీల యువజన సంఘం సమావేశంలో మండల అధ్యక్షులు వుకే శ్రవణ్ అధ్యక్షతన వహిస్తూ జిల్లా అధ్యక్షులు పూనెం మంగయ్య మాట్లాడుతూ గుండాల మండలంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉద్యోగ భృతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇవ్వకపోగా విచ్చలవిడిగా బెల్టు షాపులు స్కూల్స్ హాస్టల్స్ ఎదుట మత్తు పదార్థాలు విక్రయిస్తూన్నా పట్టించుకోకుండా నిరుద్యోగ యువతను మత్తు పాన్యాలకు ప్రేరేపిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని ప్రగతిశీల యువజన సంఘం పిలుపు నిస్తుంది. డివిజన్ కార్యదర్శి సనప కుమార్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో గ్రామాలలోని మురికి కాలువలు శుభ్రపరిచి దోమల మందులు పిచికారి చేయాలని సీజనల్ వ్యాధుల పట్ల గ్రామ గ్రామాన హెల్త్ క్యాంపులు నిర్వహించాలని. ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని ప్రవేట్ హాస్పిటల్స్ దోపిడీని నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ మండల కమిటీ సభ్యులు. కుంజ నరేష్, కొమరం సమ్మయ్య, లాలయ్య, ఈసం ప్రభాకర్, మోకాళ్ళ పాపయ్య, వజ ధర్మరాజు, పూనెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవ సభను.. జయప్రదం చేయండి

**తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్**



**కొడంగల్, ఆగష్టు,31(నినాదం):** సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతి కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులకు భద్రత లేని సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగులు వృద్ధాప్యంలో పదవీవిరమణ అనంతరం ఆత్మగౌరవంతో జీవించాలని కోరుతూ సెప్టెంబర్ 1 న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.సి.పి.ఎస్ రద్దు చేసే వరకు రాజీలేని పోరాటం చేస్తామని,అధిక సంఖ్యలో సి.పి.ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సి.పి.ఎస్ రద్దు చేసే వరకు రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం



**మహేశ్వరం ఆగస్టు 31 (నినాదం):** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామాలు అద్భుత ప్రగతి సాధించాయని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మ అన్నారు. సామాజిక న్యాయం, పేదల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఎంపీ డాక్టర్ మల్లు రవి నిధుల నుంచి రూ. 3 లక్షలతో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్లను ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస మూర్తి , డిసిసి ఉపాధ్యక్షుడు బగువాన్ రెడ్డి తో కలసి నరసింహ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామాల ను పట్టణాలకు దీటుగా ప్రభుత్వం తీర్చిదిద్దుతుందన్నారు.. ఎంపీ, ఎమ్మెల్యే నిధుల ద్వారా గ్రామాలలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అన్ని మారుమూల గ్రామాలు, గిరిజన తండాలకు బీటీ రోడ్లు నిర్మించిన రవాణా సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబాజీ, మార్కెట్ డైరెక్టర్ వెంకటరెడ్డి, నాయకులు అశోక్, హరీఫ్, రవి, శ్రీశైలం, రమేష్, రేణు రెడ్డి, వెంకట్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణపతిని పూజించాలి



**మహేశ్వరం ఆగస్టు 31( నినాదం):** నేటి ఆధునిక ప్రపంచంలో దూరాలోచనలకు దూరంగా ఉండి నిత్యజీవితంలో ఆధ్యాత్మిక దైవచిం తనతో సన్మార్గం మనశ్శాంతిని అలవర్చుకొని భగవంతునికి చేరువ కావాలని సరస్వతి నగర్ అధ్యక్షులు మెగా రెడ్డి అన్నారు. సమైక్య వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధ్యక్షులు మాట్లాడుతూ.. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజించాలని అన్నారు. ఆయన ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అన్నదానం కార్యక్రమాలు అన్న వితరణ దాతలు వనజ మల్లారెడ్డి, శ్రీలత శ్రీనివాస్, విగ్రహ దాత బి. సౌజన్య వేణుగోపాల్ రెడ్డి, అందించారు ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి హైదరాబాద్ సంతోష్ నగర్ మదన్నపేట్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ సందపట్ల గీత గోవింద్ సాగర్, కృష్ణారెడ్డి, గోవర్ధన్ యాదవ్, శ్రీనివాసులు, కార్తీక్ రెడ్డి, రాజేష్ కుమార్, భగత్, రాజేష్ యాదవ్, లలిత్ రెడ్డి, సుధాకర్, ఫైసల్, సాయి, కార్తీక్, సాయి, స్నేహితులు బంధువులు మిత్రులు స్థానిక భక్తులు పెద్దలు అభిమానులు ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు

# గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**• చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్**




**చేవెళ్ళ ఆగస్టు 31(నినాదం):** విగ్నేశుని ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన బీమ్ భరత్ అన్నారు.వినాయక నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లీ మున్సిపాలిటీ లో కొలువుదీరిన వినాయక మండపాలలో చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం చిన్న శంకర్పల్లి బుల్కాపురం పివిఆర్ అర్బన్ లైఫ్ విల్లాస్ లోని మండపాలలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్నేష్ ని చల్లని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉదయ మోహన్ రెడ్డి మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ ,మైసయ్య ముదిరాజ్ ,యాదిరెడ్డి ,అనంత్ రెడ్డి ,కృష్ణారెడ్డి ,నసీరోద్దీన్ ,శివ హరి ,ప్రశాంత్ రెడ్డి ,ఇంద్రా సైనా రెడ్డి ,సమీ ,మల్లికార్జున్,భరత్,శరత్ రెడ్డి ,రమేష్ నాయక్, నర్సింలు ,శ్రీనాథ్ గౌడ్ దయాకర్ రెడ్డి ,ప్రతాపరెడ్డి మోహన్ రెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి పూజ



**మహేశ్వరం ఆగస్టు 31 (నినాదం):** హైదరాబాద్ నగరం చంద్రయాన్న గుట్ట నియోజకవర్గం ప్రాంతంలో మహిళ గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ పూజ నిర్వాహించబడింది. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ జుర్కి, సంతోషి రాణి, రిషితా బాబితా, ఉమా, రాధికా, నర్సమ్మా వంటి ప్రముఖులు పాల్గొని పూజకు విశేష ప్రాధాన్యతను కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో చేరి, గణపతికి వినమ్ర భక్తి చూపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా ఈ పూజలో పాల్గొన్నవారి సాన్నిధ్యం కార్యక్రమానికి మరింత ఆహ్లాదాన్ని చేకూర్చింది. భక్తి, ఐక్యత, సాన్నిధ్యం – ఈ మూడు అంశాలు కలిసి సంఘాన్ని మరింత సమైక్యవంతం చేశారు. ఈ కార్యక్రమం స్థానికులు, భక్తులు, సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనే వారందరికీ మాకు గర్వంగా నిలిచే సందర్భంగా నిలిచింది.

# ఉత్సాహంగా గణపయ్య నిమజ్జనం



**చేవెళ్ళ ఆగస్టు 31(నినాదం):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరెళ్ళ వార్డులో చిన్నారులు భక్తిశ్రద్ధలతో బొజ్జ గణపయ్య నిమజ్జనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల లోని పుష్కరిణి (గుండం)లో బొజ్జ గణపయ్యను నిమజ్జనం చేస్తూ పిల్లలు ఆనందోత్సాహాలతో సందడి చేశారు. తల్లిదండ్రుల సహకారంతో నిర్వహించిన లడ్డు వేలంలో గడ్డమీది మహన్ కుమార్ (చెర్రీ) రూ.4వేల 1వందకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో సాత్విక్, ఇమన్స్, విక్కి అక్షిత్, హర్షిత్, అంకిత్, లక్కీ పాల్గొన్నారు.

# పల్లె బాట బాగుపడేనా.?

**పదేళ్లుగా ఎదురుచూపులే..**
**పల్లె నుండి జిల్లాకు వెళ్లాలంటే నరకం**
**రూ.10 కోట్ల 30 లక్షలు నిధులు మంజూరైనా ఫలితం లేదు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 31 (నినాదం):** పల్లెలో ఎన్నికల పండుగ వస్తున్న పట్నం నుంచి పల్లె బాట బాగుపడలేదని నల్లవెల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు తమ ఇబ్బందులు మొరపెట్టుకున్న కాంట్రాక్టర్ కమిటీ కాలేదని కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.నంది వడ్డేమాన్ నల్లవెల్లి గ్రామం నుండి నిత్యం పాడి,కూరగాయల సాగు రైతులు మరియు ఇతర పనులు చేసేవారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి నిత్యం వచ్చి వెళ్తూ ఉంటారు. పదిహేను నిమిషాల్లో గమ్యం చేరుకునే దూరం ఉన్న రోడ్డు సరిగా లేని కారణంగా అరగంట ఆలస్యం అవుతుంది అని వాపోతున్నారు.10 సంవత్సరాలు పైగా ఈ రోడ్డు బాగు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డుకై ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి చొరవ తీసుకొని 10 కోట్ల 30 లక్షలు నిధులు విడుదల చేసి,సంవత్సరం అవుతున్న అధికారులు టెండర్లు వేసి నిర్మాణం చేపట్టడంలో అలసత్వం వహిస్తున్నారని నల్లవెల్లి నంది వడ్డేమాన్ మరియు అల్లిపూర్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పల్లె ఎన్నికలు రానున్న తరుణంలో ఇప్పటికైనా నాయకులు దృష్టి సారించి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు.



వడ్డేమాన్ నల్లవెల్లి గ్రామంలో గుంతలమయమైన రోడ్లు

# బిజెపి నేతల అరెస్టు



**మణుగూరు ఆగస్టు 31 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో అంబేద్కర్ సెంటర్లో ఏఐసిసి నాయకులు పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేయబోయిన బిజెపి కార్యకర్తలను స్థానిక సీఐ నాగబాబు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఇటీవల బీహార్ రాష్ట్రంలో రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో కొంతమంది వ్యక్తులు ప్రధాని మోదీ తల్లిని దూషిస్తూ అనుషిత వ్యాఖ్యలు చేయడంతో, ఆగ్రహం చెందిన స్థానిక బిజెపి పార్టీ కార్యకర్తలు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేసే క్రమంలో స్థానిక పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం జరిగింది. ముందుగా అంబేద్కర్ సెంటర్కు చేరుకున్న బీజేపీ కార్యకర్తలను నిరసన వ్యక్తం చేసేందుకు కూడా పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించుగా పోలీసులు అడ్డుకొని వారిని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ క్రమంలో అంబేద్కర్ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్కు తరలించే క్ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 31(నినాదం):** నేలకొండపల్లి మండలంలోని రాజేశ్వరపురంలో ఆదివారం రాజకీయ వాతావరణం మారింది. గ్రామానికి చెందిన 40 బీఆర్ఎస్ కుటుంబాలు ఆ పార్టీకి వీడ్కోలు పలికి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ చేరికలు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో, గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఎర్రబోయిన నర్సయ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... మంత్రి పొంగులేటి ప్రజల కోసం రాత్రింబగళ్లు కష్టపడుతున్నారని తెలిపారు. పేదల కష్టాలు తీర్చడంలో, రైతుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గానికి ఆయన చేస్తున్న అభివృద్ధి, సేవలే ఈ రోజు గ్రామ ప్రజలను కాంగ్రెస్ వైపు నడిపించాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో చేరిన ప్రతి కుటుంబానికి పూర్తి గౌరవం, తగిన ప్రాధాన్యం లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, నంబూరి రామారావు, పూర్ణ, వజ్జా శ్రీను, రమేష్, వీరయ్య, రవి పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా కష్టాలు తీర్చాలి

**జాతీయ బిసి సంక్షేమ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్**

**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 31 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పరిష్కరించి రైతుల కష్టాలు తీర్చాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు విస్తృతంగా పండిస్తారు. ఈ పంటలు ఏపుగా ఎదగడానికి రైతులు యూరియాతో పాటు నైట్రోజన్ ఎరువుపై ఎక్కువగా ఆధారపడతారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్), మంచి వర్షాలు కురిసి రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ ప్రాజెక్టులకు ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ వంటి సాగునీటి ప్రాజెక్టుల్లో సరిపడా నీరు వచ్చిన కారణంగా 118 లక్షల ఎకరాల్లో సాగు జరిగిందని ఇది గత సంవత్సరం కంటే 27% ఎక్కువ. అని మల్లేష్ గౌడ్ అన్నారు.పంపిణీ లోపాల పర్యవసానంగా రైతులు యూరియా కోసం ఉదయం నుంచి క్యూలో నిలబడుతూ ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఒక్కో ఆధార్ కార్డుకు ఒకటి లేదా రెండు 45-కిలోల బస్తాలు మాత్రమే లభిస్తాయి. దీని వల్ల నిరసనలు, రోడ్డుపై ఆందోళనలు జరుగుతున్నాయి. బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలు కూడా



యూరియా సంక్షోభానికి ప్రధాన కారణాలు. యూరియా సబ్సిడీ ధర రూ. 266. కానీ బ్లాక్ మార్కెట్లో రూ. 350- 400కు అమ్ముతున్నారు. డీలర్లు, మధ్యవర్తులు, కొందరు రాజకీయ నాయకులతో సంబంధం ఉన్నవారు యూరియాను నిల్వ చేసి ఎక్కువ ధరకు అమ్ముతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఈ బ్లాక్ మార్కెటింగ్ ఆపడానికి కఠిన చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపం, పంపిణీలో లోటుపాట్లు, దిగుమతులపై తలెత్తుతున్నాయి. ప్రస్తుత సంక్షోభం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి రైతుల అవసరాలు తీర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ బిసి రైతు విభాగం అధ్యక్షుడు నిరంజన్ యాదవ్. జిల్లా నాయకులు సుధాకర్ గౌడ్. గంగోజి. పబ్బతి శ్రీనివాసులు రవీందర్ గౌడ్.. కొట్ర శ్రీనివాసులు. రాజు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్, మర్రి జనార్దన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

**3.5 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి**
**నెరవేరిన 8 గ్రామాల ప్రజల దశాబ్దాల కల**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 31 (నినాదం):** దశాబ్దాల కల నెరవేరింది అంటూ 8 గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఆదివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎన్నో దశాబ్దాలుగా లింగసానిపల్లి బ్రిడ్జ్ నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న. లింగసానిపల్లి వసంతాపూర్ కుమ్మెరా కార్కొండ పర్వతాయపల్లి తుమ్మల సుగుర్మతాపూర్ పోతిరెడ్డిపల్లి గ్రామాల ప్రజల కల నెరవేరింది. గత ప్రభుత్వంలో 8 గ్రామాల ప్రజలు బ్రిడ్జి నిర్మాణం కోసం ఎన్నో దశాబ్దాలుగా ఎన్నో విన్నపాలు చేసిన ఎవరూ పట్టించుకోలేదని. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి రైతులు విన్నవించుకోగా తమ సమస్యను మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తో చర్చించి బ్రిడ్జి నిర్మాణానికి కావలసిన నిధులను 3.5 కోట్ల నిధులు మంజూరు చేయించారని. ఆదివారం బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేశారు. పాలెం పెంటోనీ చెరువు వద్ద నిర్మించిన బ్రిడ్జి లింగసానిపల్లి గ్రామం వద్ద నిర్మించిన బ్రిడ్జి ఈ రెండు బ్రిడ్జిలు నిర్మాణం పూర్తి కావడంతో చుట్టుపక్కల ఉన్న ఎనిమిది గ్రామాల ప్రజల రవాణా సౌకర్యం వైద్య విద్య సౌకర్యాలతో పాటు పంట ఉత్పత్తులు మార్కెట్కు చేరవేసేందుకు అభివృద్ధిలో ముందుండేందుకు మార్గం సుగమయిందని ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ కేసీఆర్, మర్రి జనార్దన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

## మణుగూరులో ఘనంగా గణనాథుడు శోభాయాత్ర

**గిరిజన నృత్యాలతో గణనాథుడికి వీడ్కోలు**

**మణుగూరు ఆగస్టు 31 (నినాదం):** మణుగూరు పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా నడిచింది. ఆదివారం మణుగూరు పట్టణంలో గణనాథుడి శోభ యాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ముందుగా ఉదయం నుంచి భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పూజలు నిర్వహించి గణేష్ విగ్రహాలను రథయాత్రలపై సమకూర్చి మణుగూరు పట్టణంలో పెద్ద ఎత్తులో శోభయాత్ర నిర్వహించారు. శోభాయాత్రను పురస్కరించుకొని గణేష్ నిమజ్జన శోభాయాత్ర నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. అలాగే కొండయ్య గూడెం వద్ద గోదావరి నది ప్రాంతంలో పుష్కర్ ఘాటు వద్ద భారీ ఏర్పాట్లను పోలీసు రెవెన్యూ శాఖ ఏర్పాటు చేశారు. నదిలోకి వెళ్లకుండా భారీ క్యాడర్లను ఏర్పాటు చేశారు. ఎన్నడూ లేని విధంగా గణేశుడు శోభాయాత్రలో



గిరిజన నృత్యాలు నిర్వహించి ఒక ప్రత్యేకతను మణుగూరు గణనాథుడు శోభాయాత్ర లో నిర్వహించారు. గణేష్ నిమజ్జనం శోభాయాత్రలో కులాల గతీతంగా అన్ని మతస్తులు వారు గణనాథుడు శోభాయాత్రలో పాల్గొన్నారు. గణేష్ నిమజ్జనంలో శోభయాత్రలో హిందూ సాంప్రదాయ ప్రకారంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి శోబయాత్రను ఘనంగా నిర్వహించారు. ఇందులో కులాల గతీతంగా ముస్లిం గిరిజన నృత్యాలు చేస్తూ ఎన్నడు లేని విధంగా గణనాథుడికి వీడ్కోలు పలికారు.



## దినేష్ కులాచారి జన్మదినం సందర్భంగా పూజలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 31 (నినాదం) :** నగరంలోని గుమస్తా కాలనీ దుర్గాదేవి ఆలయంలో ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి జన్మదినం సందర్భంగా ఆలయ అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు అర్చన, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు అమందు విజయ్ కృష్ణ మాట్లాడుతూ చిన్న వయసు నుంచి రాజకీయాల్లో వెలుగు వెలిగి జిల్లా అధ్యక్షులు గా నిత్యం కార్యకర్తలకు అండగా దినేశ్ ఉంటున్నారని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాబోయే రోజుల్లో దినేష్ ఉన్నత స్థానంలో ఉండి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని కోరుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బోడికే బాపూరావు, కోశాధికారి ధాత్రిక వేణుగోపాల్, లవంగ సదా శివ, అనిల్ కుమార్, సంతోష్, హరీష్, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# నేడు పెన్షన్ విద్రోహ దినం

**18 న ఉమ్మడి ఖమ్మం జిల్లా బస్సుయాత్ర**
**అక్టోబర్ 12న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి**
**టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్**

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 31(నినాదం):** నేడు పెన్షన్ విద్రోహదినంగా పాటించానున్నట్లు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఖమ్మం టీ ఎన్జీవోస్ కార్యాలయం లో నిన్న రాత్రి జరిగిన అత్యవసర జిల్లా కార్యవర్గ సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యగాసంఘాల జెఏసి పిలుపు మేరకు నేడు సోమవారం ఉదయం 10గంటలకు కలెక్టరేట్ వద్ద నల్ల బ్యాడ్జీలు, నల్ల దుస్తులతో నిరసన



తెలపాలని నిర్ణయించారన్నారు. అలాగే సెప్టెంబర్ 18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బస్సు యాత్ర అక్టోబర్ 12న చేబట్టే చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం పెన్షన్ విద్రోహదినం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కొణిదెల శ్రీనివాస్, జైపాల్, విజయ్ కుమార్, బాలకృష్ణ, వెంకన్న, ప్రభాకరచారి తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు ప్రమోషన్ల ఘనత కాంగ్రెస్ పార్టీదే

**నుడా చైర్మన్ కేశ వేణు**


**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 31 (నినాదం) :** ఉపాధ్యాయులకు ప్రమోషన్ల ఘనత కాంగ్రెస్ పార్టీదేనని నుడా చైర్మన్ కేశ వేణు అన్నారు. కేర్ డిగ్రీ కళాశాలలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా పదోన్నతులు పొందిన బిసి ఉపాధ్యాయులకు ఆదివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నుడా చైర్మన్ కేశ వేణు హాజరై మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు లేని సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు ఇస్తున్నామని తెలిపిందన్నారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులు దశల వారీగా విడుదల చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ నిజమైన ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వమని తెలిపారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ బిసి లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పేర్కొన్నట్లు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని



కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు మోహన్,గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామకృష్ణ,గౌరవ సలహాదారులు రమణ స్వామి, కొట్టూరు రమేష్, సత్యనారాయణ, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, రామకృష్ణ, శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుల వద్ద ప్రత్యేకపూజలు

**అన్నదానాల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి**



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 31 (నినాదం):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ అలముకుంది. గణనాథుని నామస్మరణతో వీధులు మార్మోగి, మండపాల వద్ద భక్తుల సందోహం ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి నేలకొండపల్లి మండల కేంద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సాయి ప్రభాత్ నగర్-1, సాయి ప్రభాత్ నగర్-2, కే బి ఆర్ నగర్, పెద్ద తండా, సింహాద్రి నగర్, ఆర్ ఎస్ నగర్, సత్యనారాయణపురం, రాజీవ్ గృహకల్ప, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. అదేవిధంగా ఖమ్మం నగరంలోని బస్ డిపో రోడ్ ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి, భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. మండపాల నిర్వాహకులు ముఖ్య అతిథిగా విచ్చేసిన దయాకర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గణపతి మండపాల నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో వైరా విద్యార్థుల ప్రతిభ

**వైరా ఆగస్టు 31 (నినాదం):** నృత్యకళాభారతి 2025 సేవా పురస్కారాలు భద్రాద్రి సాంస్కృతిక వారధి వారి ఆధ్వర్యంలో ఆగష్టు 28న కృష్ణం వందే జగద్గురుమ్ 2025 నృత్యోత్సవాలు రవీంద్ర భారతి కళా ఆడిటోరియం హైదరాబాద్ నందు నిర్వహించారు.వివిధ నాట్యకళారూపాలలో పాల్గొనుటకు నృత్యకళాభారతి వైరా, మరియు ఖమ్మం కు ప్రత్యేక ఆహ్వానము లభించింది.తెలంగాణ రాష్ట్ర నలుమూలలనుండి వివిధ కళారూపాలు ప్రదర్శించారు.ఖమ్మం కు చెందిన 12 మంది తో పాటు వైరా నుండి 8 మంది బాల బాలికలు జి రక్షిత్,ఉపన్య, అధ్యచేతన శ్రీ,హారిక,బి,పల్లవి. మయూఖ గోపికలు పాల్గొన్నారు. శ్రీహరి వాసము,జతిశ్వరం, ముద్దుగారే యశోద నృత్య రూపు కాలు ప్రత్యేక ఆకర్ణణగా నిలిచాయ్ ప్రత్యేక ప్రశంసా పత్రాలు,ప్రోత్సా హక ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. వైరా కల్చరల్ అండ్ స్పోర్ట్స్ అసోషియే వారి ప్రోత్సాహముతో పలు నాట్యాలలో శిక్షణనిచ్చిన గురువులు



నృత్యశ్రీ పి.మహేష్, పి.వి.నటరాజ్‌లను ప్రముఖ కళాకారులు, తలిదండ్రులు అభినందించారు. తెలంగాణ సాంస్కృతిక విభాగం కోకన్వీనర్ సిహెచ్ కొండలరావు విశిష్ట నాట్య కళ సేవా పురస్కారాలను 2025 సంవత్సరము గాను అందజేసి వారి చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను పలువురు ప్రశంసించారు.

## సుభాష్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం





**గుండాల, ఆగస్టు 31(నినాదం):** గుండాల మండల కేంద్రంలో సుభాష్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ వరసిద్ధి వినాయక మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు తొమ్మిది రకాల వంటకాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణనాథుడి ఆశీస్సులతో సుభాష్ నగర్ వాడలో ప్రతి సంవత్సరం ఐదవ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని సుభాష్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, పత్రిక విలేకరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నడింపంతా ఆధ్వర్యంలో కుంకుమార్చన



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 31 (నినాదం) :** ఆర్మూర్ పట్టణంలోని దయానంద్ నగర్ కాలనీలో మున్నూరు కాపు నడింపంతా ఆధ్వర్యంలో ప్రముఖ వేద పండితులు గోపికృష్ణ పంతులుచే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు సంఘ సభ్యులు, కాలనీవాసులు మహిళలు పెద్ద మొత్తంలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నడిమి పంత అధ్యక్షులు తెడ్డు బాల్ రెడ్డి, పెద్ద కాపులు పోల లింగం, భాశెట్టి దయాల్, టక్కుర్ దినేష్, కుంట చిన్నారెడ్డి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సహకరించే ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే, మాజీ ఎంపీని సస్పెండ్ చేయాలి

**తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు రాథోడ్ జీవన్ నాయక్**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 31 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో సామరస్యంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్య కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబూరావులు చిచ్చు పెట్టాలని చూస్తున్నారని తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు రాథోడ్ జీవన్ నాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలోని లంబాడీలను 1976 పార్లమెంట్ చట్టం ద్వారా ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు లంబాడి, సుగాలిలను ఎస్టీ జాబితాలో చేర్చారన్నారు. వాస్తవాలు తెలవకుండా కొందరు స్వార్ధ రాజకీయాల కోసం కొందరు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ వెంటనే స్పందించి ఇద్దరు నేతలను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

### స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# నిరసన దీక్షలకు వైసీపీ నిర్ణయం



బొత్స సత్యనారాయణ

**అమరావతి, ఆగస్టు 31(నినాదం):** విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా నిరసన దీక్షలు చేపట్టాలని నిర్ణయించింది. అధికారంలోకి రాకముందు ఒకమాట, వచ్చిన తరువాత మరో మాట మాట్లాడడం టీడీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని మాజీ మంత్రి, వైసీపీ శాసన మండలి పక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్లాంట్‌పై కూటమి నేతల వైఖరి బయట పడిందని, ప్లాంట్ కోసం కూటమి నాయకులు గతంలో దొంగ దీక్షలు చేశారని మండిపడ్డారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. స్టీల్ పరిరక్షణకు కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళితే తామూ వస్తామని వెల్లడించారు. ప్రైవేటీకరణ వద్దని నేరుగా ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వైసీపీ మొదటి నుంచి వ్యతిరేకమని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. గతంలో స్టీల్ ప్రైవేటీకరణ చేయవద్దని వైఎస్ జగన్ ధైర్యంగా నరేంద్ర మోదీని కోరారని తెలిపారు.

# గణేశ్ శోభాయాత్ర..

### తాడిపత్రిలో జేసీ, కాకర్ల వర్గాల మధ్య రాళ్లదాడి

**తాడిపత్రి,(నినాదం):** అనంత పురం జిల్లా తాడిపత్రిలో గణేశ్ శోభాయాత్ర సంద ర్భంగా జేసీ ప్రభాకర్‌రెడ్డి, కాకర్ల రంగనాథ్ అనుచరుల మధ్య ఘర్షణ జరిగింది. ఇరువర్గాలు పరస్పరం రాళ్లదాడి చేసుకున్నాయి. రంగంలోకి దిగిన పోలీసులు వారిని చెదరగొట్టారు. శోభాయాత్ర సందర్భంగా ఆసుపత్రిపాలెం వద్ద కాకర్ల రంగనాథ్ వర్గీయులకు చెందిన విగ్రహం నిదానంగా వెళ్తుండటంతో.. కాస్త వేగంగా వెళ్లాలని జేసీ ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. దీంతో ఆగ్రహించిన రంగనాథ్.. ప్రభాకర్‌రెడ్డిని దూషించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఘర్షణ చోటు చేసుకున్నట్టు సమాచారం. రాళ్ల దాడిలో రంగనాథ్‌కు చెందిన ఐషర్ వాహనం, లారీ అద్దాలు ధ్వంసమయ్యాయి. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత పోలీసులు తిరిగి శోభాయాత్ర కొనసాగించారు. ఎన్నికల ముందుకు కాకర్ల రంగనాథ్ వైకాపా నుంచి తెదేపాలో చేరారు. ఎన్నికల అనంతరం ప్రభాకర్‌రెడ్డి, రంగనాథ్ వర్గాల మధ్య వివాదం తలెత్తింది.



# తెదేపాలో ఉన్నందుకు గర్విస్తున్నా : మంత్రి అనిత



**అనకాపల్లి , ఆగస్టు 31(నినాదం):** తెలుగుదేశం పార్టీలో ఉన్నందుకు తాను గర్వపడుతున్నానని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లిలో మృతి చెందిన ఇద్దరు పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు చొప్పున ఇన్సూరెన్స్ నగదు చెక్కును ఆమె అందజేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి కోటి సభ్యత్వాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోని ఏ ప్రాంతీయ పార్టీకి ఇంత అధిక సంఖ్యలో సభ్యత్వాలు లేవన్నారు. పార్టీలో కార్యకర్తల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ గల తెలుగుదేశం పార్టీలో ఉండటం తనకు ఎంతో గర్వకారణంగా ఉందని వివరించారు. అనంతరం 21 మందికి రూ.45 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## గణేష్ నిమజ్జనంలో అపశృతి.. ఏడుగురు భక్తులు మృతి..

**అమరావతి, ఆగస్టు 31(నినాదం):** దేశవ్యాప్తంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం కోలాహలంగా జరుగుతోంది. అయితే నిమజ్జనం సందర్భంగా ఆంధ్రపదేశ్‌లోని పలు జిల్లాల్లో విషాద ఘటనలు చోటు చేసుకున్నాయి. పలు చోట్ల జరిగిన ప్రమాదాల్లో ఏకంగా ఏడుగురు భక్తులు మరణించారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం తూర్పుతాళ్ళు గ్రామంలో వినాయక చవితి ఊరేగింపులో అపశ్రుతి చోటు చేసుకుంది. ట్రాక్టర్ బోల్తాపడి నలుగురు మృత్యువాత పడ్డారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను తూర్పు గ్రామానికి చెందిన తిరుమల నరసింహమూర్తి(35) , మురళి(38), కడియం దినేష్(9), ఈమన సూర్యనారాయణ (58)గా గుర్తించారు. కాగా, క్షతగాత్రులను నరసాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు పోలీసులు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం చింతలవీధి జంక్షన్ వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. చింతలవీధి గ్రామంలో వినాయక నిమజ్జనం కోసం వెళుతుండగా ఓ స్కార్పియో వాహనం అతి వేగంగా వచ్చింది. ఊరేగింపులో ఉన్న భక్తులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో సీతారామ్, కొండబాబు అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిని పాడేరు ఆసుపత్రికి తరలించారు. ఇక, నెల్లూరు జిల్లా కావలిలో జరిగిన మరో ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించారు. కావలి రూరల్ మండలం చెన్నాయపాలెం సముద్రతీరంలో గణేశ నిమజ్జనం కోసం వెళ్లిన కావలి వైకుంఠపురానికి చెందిన పులి లక్ష్మి(16) అనే యువతి ప్రమాదవశాత్తూ మృతిచెందింది. కాగా, ఈ ఘటనలతో అటు భక్తులు, బాధిత కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# లిక్కర్ కేసులో జైలుకు పోవటం ఖాయం

### గోనె ప్రకాష్ రావు సంచలన ప్రెస్‌మీట్

**అమరావతి, ఆగస్టు 31(నినాదం):** సెప్టెంబర్ నెల చివరి వారంలోపు వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి అరెస్టు కావడం ఖాయం అని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు అన్నారు. ఇప్పటికే జగన్ పైన ఉన్న సి.బి.ఐ కేసులో ఫైన్ మాత్రమే పడే అవకాశం ఉందని, అయితే లిక్కర్ కేసులో మాత్రం ఆయన జైలుకు పోవటం ఖాయమని చెప్పారు. జగన్‌కు చెందిన బెంగళూరు, హైదరాబాద్, తాడేపల్లి, పులివేందుల ప్యాలెస్‌లలో దాడులు చేస్తే వేల కోట్ల రూపాయల డబ్బులు, బంగారం దొరుకుతుందని అన్నారు. సి.బి.ఐ కేసులో జగన్ బెయిల్ కోసం తానే కాంగ్రెస్ అధిష్టానంతో సయోధ్య నడిపానని, ఎట్టి పరిస్థితిలోనూ మత పార్టీకి మద్దతు ఇవ్వను అని మాట ఇచ్చాకే జగన్ బెయిల్ పొందాడని గోనె వెల్లడించారు అయితే 2014 నుంచి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం, కేసులకు భయపడే బీజేపీకి జగన్ మద్దతు ఇస్తున్నాడన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జగన్‌ను ప్రధాని మోదీ కానీ, బీజేపీ అగ్ర నాయకత్వం కానీ మద్దతు కోరలేదని, వీరే మద్దతు కోరినట్టు ప్రచారం చేసుకుని సపోర్టు చేస్తున్నారని విమర్శించారు. శ్రీలక్ష్మీ విషయంలో భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడటం దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టు ఉందని దుయ్యబట్టారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మీరే నిజాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువాలని భూమన కరుణాకర్ రెడ్డిని చేతులెత్తి దండం పట్టి అడుగుతున్నానన్నారు. చంద్రబాబు, పవన్, లోకేశ్ టి.డి.ఆర్ బాండ్ల కేసుపై దృష్టి పెట్టాలని, టి.డి.ఆర్ బాండ్ల స్కామ్ బాధ్యుల ఆస్తులను సీజ్ చేసి, ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

### హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు

## కేసు విషాదాంతం

**ఏలూరు, ఆగస్టు 31(నినాదం):** ఏలూరు జిల్లాకు చెందిన స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ బి.సుబ్బారావు అదృశ్యం కేసు విషాదాంతంగా ముగిసింది. జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి వద్ద ఎర్రకాల్వలో ఆయన మృతదేహం లభ్యమైంది. సుబ్బారావుది ఆత్మహత్యా లేక హత్యా? అనే కోణంలో పోలీసుల విచారణ జరుపుతున్నారు. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరం చేశారు. అయితే, చివరిసారిగా హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు ఫోన్ సిగ్నల్ ను అటవీ ప్రాంతంలో పోలీసులు గుర్తించారు. సుబ్బారావు ద్విచక్రవాహనం టి.నరసాపురం మండలం మధ్యాహ్నపువారిగూడెం వద్ద ఎర్రకాలువలో దొరికినట్లు సమాచారం. కామవరపుకోటకు చెందిన ఒక యువకుడిని అదుపులోకి తీసుకుని తడికలపూడి పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

### సెప్టెంబర్ 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు..

**అమరావతి, ఆగస్టు 31(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం కారయ్యింది. సెప్టెంబర్ 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నట్లు తెలుస్తోంది. 10 రోజులపాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వ హించాలనే యోచనలో కూటమి ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. సెప్టెంబర్ 4న జరిగే కేబినెట్ భేటీలో.. అసెంబ్లీ సమావేశాల షెడ్యూల్ ఖరారు చేసే అవకాశం ఉంది. ఈ విషయాన్నీ గత నెలలలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించిన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై అసెంబ్లీ సమావేశాల్లో విశేష చర్చ జరిగే అవకా శముంది. రాష్ట్రంలోని ముఖ్యమైన అంశాలపై పవర్‌పా యింట్ ప్రజెంటేషన్లు కూడా ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలాగే తాజా రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ పథకాల అమలుపై కూడా అసెంబ్లీలో ప్రత్యేక చర్చలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో బనకచర్ల ప్రాజెక్టు అంశం పై ప్రత్యేకంగా చర్చించే యోచన ఉన్నట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరం పూర్తయిన సందర్భంగా.. పాలనపై సమగ్రంగా చర్చ జరగనుంది.

### అతలాకుతలం.. కళ్లముందే గాయాలు...!



**విజయవాడ, ఆగస్టు 31(నినాదం):** సరిగ్గా ఏడాది క్రితం.. ఇదే రోజుల్లో.. మరిచిపోని గాయం.. విజయవాడ ప్రజలకు తగిలింది. ఎప్పుడూ లేనంత బాధపెట్టింది. ఇప్పటికీ దాన్ని తలుచుకుంటే కాళ్లు వణికిపోతాయి. భవిష్యత్తులో మళ్లీ జరగకూడదని కోరుకుంటారు బెజవాడ జనం. అంతలా బుడమేరు వాగు బీభత్సం సృష్టించింది. రాత్రికి రాత్రే విరుచుకుపడింది. ఇప్పటికీ కొన్ని కాలనీలు కోలుకోలేని పరిస్థితుల్లోనే ఉన్నాయి. ఈ వరదలు యావత్తు తెలుగు(%వశ్రీబస్త్రబ%) ప్రజలందరూ గుర్తు పెట్టుకునేలా చేశాయి. ఇప్పటికీ ఆ పేరు వింటే వామ్మో అనక తప్పదు.. ఈ రోజు ఆగస్టు 31. సరిగ్గా ఇదే రోజుల్లో సంవత్సరం క్రితం జరిగిన ఘటనను తలుచుకుంటే ఒళ్లు గగురుపాటుకు గురవ్వాల్సిందే. అంతలా గుర్తుండు పోయేలా చేసింది బుడమేరు వాగు. ఆగస్టు 31కు ముందు రాష్ట్రంలో ఓ వైపు వర్షం.. మరోవైపు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. విజయవాడ, గుంటూరుకు సమీపంలో ఉన్న బుడమేరు వాగుకు భారీగా వరద ప్రవాహం పెరిగింది. గంటల్లో బుడమేరు వాగు ఈ రెండు పట్టణాలపై విరుచుకుపడింది. గుంటూరులోని కొన్ని ప్రాంతాలు, విజయవాడ సిటీల్లోని కొన్ని కాలనీల్లో చూస్తుండగా 8 అడుగుల మేర అడగులకు మేర నీళ్లు వచ్చేశాయి. వరద నీరు ఇళ్లలోకి చేరింది . ఎటు చూసినా నీళ్లు కనిపించాయి. దీంతో జనాలకు ఏం చేయాలో తెలియదు. ప్రాణాలు కాపాడుకునేందుకు నానా తంటాలు పడ్డారు. గుడ్డ గోడ అన్ని పోగొట్టుకుని నిరాశ్రయులయ్యారు. సాయం కోసం ఎదురు చూపు చూశారు. ప్రభుత్వం అప్రమత్తమైనా చాలా నష్టం జరిగింది. సీఎం చంద్రబాబు నాయుడు రంగంలోకి దిగినా కొన్నివిషాద ఘటనలు చోటు చేసుకున్నాయి. వరద నీటిలో కొందరు ప్రాణాలు పోగొట్టుకున్నారు. వరద నీటిలో చిక్కుకుని చిన్న పిల్లలు కూడా చనిపోయారు. ఆవులు, కుక్కలు, ఇతర పశు వులు కూడా వేల సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకున్నాయి. ఎన్నడూ చూడని విషాద గాధను రాష్ట్ర ప్రజలు చవి చూశారు. 334.2 మి మీ మేర కురిసిన వర్షం రికార్డు సృష్టించగా.. బుడమేరు బీభత్సం మాత్రం చరిత్రకెక్కింది. ఈ బీభత్సం దెబ్బకు విజయవాడ ప్రజలు గడగడలాడిపోయారు. ఈ భయానక వరదలు వచ్చి సరిగ్గా నేటికి సంవత్సరం అవుతోంది.

# కలెక్టరేట్ నిర్మాణంపై డిప్యూటీ స్పీకర్ కీలక వ్యాఖ్యలు



**భీమవరం, ఆగస్టు 31(నినాదం):** పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరేట్ నిర్మాణంపై ఏపీ డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణరాజు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం రహదారిపై నిలబడి భీమవరం బోర్డు, పెద అమిరంలోని స్థలాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వేలు పెట్టి చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మూడు రాజధానులుకట్టాలన్న వాళ్లుఅఖిలపక్ష సమావేశమని రాద్ధాంతం చేశారంటూ మండిపడ్డారు. ఏడాదిన్నరగా దీని గురించి మాట్లాడిన వారు లేరన్నారు. రెండు లక్షల నలభై వేల ఎస్ఎఫ్‌టీతో అన్ని ఆఫీసులు ఉండేలా ప్లాన్ సైతం తాను ప్రభుత్వానికి సమర్పిం చానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అన్ని నియోజకవర్గాలకు ఈ స్థలం ఉత్తమంగా ఉందని ప్రపోజల్ ఇచ్చామని చెప్పారు. దీనిపై వైసీపీ వాళ్లు.. మీటింగ్ పెట్టి ఆందోళన చేస్తామని నిర్ణయించారని పేర్కొన్నారు. మీరు మూడు రాజధానులు అన్నారు. కానీ తాము ఒకే రాజధాని అని ప్రకటించామని తెలిపారు. అబద్ధాలు చెప్పి రుషికొండ కొట్టేసి ప్యాలెస్ కట్టారని వ్యంగ్యంగా అన్నారు. రాజధాని రుషికొండలోనే ఉండాలి..ముఖ్యమంత్రి అందులోనే ఉండాలని ఆందోళన చేసుకొండంటూ వైసీపీ నేతలకు చురకలంటించారు. భీమవరంలో స్థలం లేదని జిల్లా పార్టీ ఆఫీసు ఉండిలో కట్టారా? అని ప్రశ్నించారు.

**ఇంతకీ ఏం జరిగిందంటే..?**


వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన జరిగింది. అందులోభాగంగా పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రంగా భీమవరం ఏర్పాటు అయింది. దీంతో భీమవరంలో ఇంటిగ్రేటెడె కలెక్టరేట్ నిర్మించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం మార్కెట్ యార్డ్ స్థలాన్ని కూడా కేటాయించింది. ఆ సమయంలో పనులు ప్రారంభం కాలేదు. ఇంతలో ఎన్నికలు రావడం.. ప్రభుత్వం మారిపోవడం చకచక జరిగిపోయాయి. ప్రస్తుతం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పెదఅమిరంలో పరిధిలో కలెక్టరేట్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అందుకు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు సంపూర్ణ సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధమయ్యారు. అయితే భీమవరం నుంచి కలెక్టరేట్‌ను తరలిస్తే ఒప్పుకునేది లేదని ఏపీ శాసన మండలి ఛైర్మన్ కె. మోషేన్ రాజు హెచ్చరించారు. దీంతో జిల్లా కలెక్టరేట్ వివాదం రాజుకొంది. జిల్లాకు పరిపాలన భవనం లేదు. అన్నీ అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. దీని వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

## అధికారుల కీలక నిర్ణయం.. 8 గేట్లు ఎత్తివేత



**అమరావతి, ఆగస్టు 31(నినాదం):** ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షానికి తెలుగు రాష్ట్రాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ఏపీ తెలంగాణ లోని ప్రాజెక్టుల్లో జలకళ సంతరించుకుంది. అయితే శ్రీశైలం ప్రాజెక్టుకు ఆదివారం ఒక్కసారిగా వరద ప్రవాహం పెరిగింది. ఈమేరకు అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టు 8 గేట్లు ఎత్తి దిగువకు 2,16,520 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఇన్ ఫ్లో 3.40 లక్షల క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 3.12 లక్షల క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,624 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.80 అడుగుల వరకు నీరు ఉంది. ఇక ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 203 టీఎంసీలుగా ఉంది.

## ధవళేశ్వరం వద్ద ఉద్ధృతంగా గోదావరి.. ఈ జిల్లాలకు అలర్ట్ జారీ



**అమరావతి, ఆగస్టు 31(నినాదం):** ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. బ్యారేజీకి 10.92 క్యూసెక్కుల నీరు వస్తుండగా.. అధికారులు175 గేట్లను ఎత్తి 10,01,410 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసి.. లంక గ్రామాలను అధికారులు అప్రమత్తం చేశారు. భారీ స్థాయిలో వరద నీరు వస్తుండటం, విడుదల చేస్తుండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, ఏలూరు జిల్లాల్లోని నదీపరివాహక గ్రామాలకు వరద హెచ్చరికలు జారీ అయ్యాయి. ఏ క్షణానైనా వరదనీరు గ్రామాల్లోకి చేరవచ్చని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. మరోవైపు భద్రాచలం వద్ద కూడా గోదావరి ఉద్ధృతి కొనసాగుతోంది. ప్రస్తుతం నది నీటిమట్టం 48 అడుగులుగా ఉండగా.. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. భద్రాచలం వద్ద అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

# రాష్ట్రానికి మరో గండం..

### వాతావరణ శాఖ కీలక ప్రకటన



**అమరావతి, ఆగస్టు 31(నినాదం):**తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కుమ్మేస్తున్న విష యం తెలిసిందే. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో ఏపీ తెలంగాణలో భారీగా నష్టం జరిగింది. మరీ ముఖ్యంగా తెలంగాణలోని కామారెడ్డి జిల్లాలో భారీగా ఆస్తి, పంట వర్షాల పాలైంది. చాలా ప్రాంతాల్లో వరద నీళ్లు ఇళ్లలోకి చేరాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సహాయం కోసం ఆర్తనాదాలు చేశారు.

**ఏపీలోనూ వర్షం**

ఇక ఏపీలోనూ వర్షం భారీగా కురిసింది. బంగాళాఖా తం లో ఏర్పడిన అల్పపీడనాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు భారీగా కురిశాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. గోదావరి కృష్ణా నదులు ఉధృతంగా ప్రవహించాయి.

**మరో అల్పపీడనం**

అయితే రాష్ట్రానికి మరో అల్పపీడనం గండం పొంచి ఉంది. వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. బెంగాల్-ఒడిశా తీరాలకు ఆనుకుని ఉపరితల ఆవర్తనంకొన సాగుతోంది. అయితే ఎల్లుండి బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. ఈ మేరకు వాతావరణ శాఖ అధికారులు అప్రమత్తత ప్రకటించారు. రాష్ట్రంలో మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు పునరావాసాలకు తరలివెళ్లాలని చెప్పారు. అల్పపీడనం గండం తప్పేవరకు మత్స్యకారులు సముంద్రంలోకి వేటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ తెలిపారు.

# త్వరలో భారీగా ఉద్యోగాలు..!



**అమరావతి, ఆగస్టు 31(నినాదం):** రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు దాటి పోతున్నా నిరుద్యోగ సమస్య అనుకున్న మేర తగ్గడం లేదు. 2014-19లో కొంత మేర సమస్యను పరిష్కరించినప్పటికీ.. 2019-2024 వరకు ఈ సమస్య మరింత పెరిగింది. ఉద్యోగాలు లేక యువతి, యువకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏదో ఒక పని చేసుకునేందుకు ఇతర దేశాలు, రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. చదువుకు తగ్గ ఉద్యోగం దొరకకపోయినా ఏదో ఒక పని చేసుకుంటూ కష్టాలుపడుతూ అక్కడే పోతున్నారు. ఇలాంటి పరిస్థితులు లేకుండా నిరుద్యోగ సమస్యను చక్కదిద్దేందుకు కూటమి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. మంత్రి నారా లోకేశ్ చొరవతో ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాల కోసం రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నుంచి మెగా డీఎస్సీని నిర్వహించారు. అలాగే కానిస్టేబుల్ జాబులను భర్తీ చేశారు. అంతేకాకుండా పాలనలో ఎప్పటికప్పుడు ప్రత్యేకతను చాటు చాటుకుంటున్నారు. రేషనింగ్ విధానంలో కొత్త మార్పులు చేశారు. పేదలకు రేషన్ బియ్యం అందించేందుకు స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకొచ్చారు. విజిటింగ్ కార్డు మాదిరిగా కుటుంబ సభ్యుల వివరాలతో కూడిన కార్డును అందజేస్తున్నారు. ఇందులో భాగంగా గుంటూరు లో నిర్వహించిన స్మార్ట్ కారుల పంపిణీలో మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసి కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని ఉద్యోగాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు మంత్రి లోకేశ్ చొరవతో త్వరలో భారీగా ఉద్యోగాలు వస్తామని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఒక్క కంపెనీ కూడా రాష్ట్రానికి రాలేదని గుర్తుచేశారు. రాష్ట్రానికి పెట్టుబడులపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందని, చాలా కంపెనీలను ఆహ్వానించిందని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రేషన్ షాపుల్లో రాగులు, నూనె, గోధుమ పిండి, కందిపప్పు అందజేస్తున్నామన్నారు. 30 రోజులు పాటు రేషన్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు

# నీచ రాజకీయాలు.. వైసీపీ డీఎన్ఏ!



**అమరావతి, ఆగస్టు 31(నినాదం):** వైసీపీ నేతల డీఎన్ఏలోనే హత్య రాజకీయాలు ఉన్నాయని ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనిగాని సత్యప్రసాద్ హాట్‌కాంమెంట్స్ చేశారు. బాబాయ్ ని హత్య చేసి అధికారంలోకి వచ్చిన మీకు హత్య రాజకీయాల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఈ రోజు ఆయన ఒక ట్వీట్?లో వైసీపీ ఫైర్?అయ్యారు. వైసీపీ నేతలు శాంతిభద్రతల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ హయాంలో సొంత తల్లి, చెల్లి, కుటుంబ సభ్యులకు రక్షణ లేక రాష్ట్రం వదిలి పోయారని ఆయన ఆరోపించారు. సొంత పార్టీ ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేసి 48 గంటలు దాచిన చరిత్ర వైసీపీది అన్నారు. సత్య హరిశంద్రుడి కన్నా వైసీపీ నేతలే నిజాయితీపరులు అన్న విధంగా ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, పేర్ని నాని వంటి కొందరు వైసీపీ నాయకుల రాజకీయ జీవితం ఎప్పుడో ముగిసిపోయిందన్నారు. షెడ్‌లో పనికిరాని వాహనాల్లా మారారని ఎద్దేవా చేశారు. అందుకే, టీవీలు, పత్రికల్లో కనిపించేందుకు అసత్యాల స్క్రిప్టులతో నీచమైన రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తీసుకురాలేని కోడిగుడ్డు వైసీపీ నేత కూడా మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. వీరి రోజువారీ కార్యక్రమం ఒకటే తాడేపల్లి నుంచి వచ్చిన స్క్రిప్ట్‌ను అనుసరించి అసత్య ప్రచారాలు చేయడం, రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడం, మేము బతికే ఉన్నామని చెప్పుకోవటమే అన్నారు. నీచ రాజకీయాలు వైసీపీ డీఎన్ఏలోనే ఉన్నాయి అన్నారు. బాబాయ్‌ను గొడ్డలితో నరికిన ఘటన నుంచి గులక రాయి డ్రామాల వరకు, వైసీపీ రాజకీయ నాటకాలు చూసి రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం పేదలకు ఇల్లు కట్టించి పేదల కళ్ళలో ఆనందం చూస్తే, వైసీపీ నేతలు మాత్రం రుషికొండ ప్యాలస్ కట్టి జగన్మోహన్ రెడ్డి కళ్ళలో ఆనందం చూశారు. ఇది పెత్తందారి పోకడలకు నిదర్శనం కాదా? అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటం, ప్రజలకు న్యాయం చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వైసీపీ మార్క్ అరాచకాలు, అక్రమాలు, హత్య రాజకీయాలకు చరమగీతం పాడేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.

## భాద్రపదంలో భాగవత సప్తాహాలు



"సర్వ వేదాంత సారం హి శ్రీ భాగవతమిష్యతే, తద్రసామృత తృప్తస్య నాస్యత్ర స్యాద్రతి క్వచిత్", శ్రీమత్ మహా భాగవతం..."సకల వేదాంత సారం. భాగవత రసామృ తాన్ని పానం చేసిన వారికి మరే ఇతర రుచులు రుచించవు. భాగవతం పురాణాలలో ముఖ్య స్థానాన్ని సంతరించుకుంది. ప్రాచీన ఆర్ష విజ్ఞానానికి, సనాతన సాంప్రదాయాలకు పట్టుకొమ్మయై, వేద సంస్కృతి సభ్యతలకు ఆలవాలమై, పుణ్యభూమిగా వెలుగొందుతున్న భారతావని పురోభివృద్ధికి చరిత్రకు అందని పూర్వమైన, ఋషుల సాంస్కృతిక, వైదిక, తాత్విక, పౌరాణిక, ఐతిహాసిక, చారిత్రక వారసత్వం ఉంది. వ్యాస, వాల్మీకి, కాళిదాస, కణాద, పైల, జైమిని, పరాశర, ఆపస్తంభాది మునులు, ఋషులు, యోగులు, కర్మిష్టులు, పరివ్రాజకులు, ఆధ్యాత్మికుల వారసత్వాన్ని కొనసాగిస్తూ, దేవతా పూజలతో ఆధ్యాత్మిక, ఆధిభౌతిక కార్యక్రమాలు, అక్షయ నిధులైన పురాణ ప్రవచనాలను వేద భూమి పరిరక్షిస్తూనే ఉంది. దండకా రణ్యంలో సూత మహర్షి, శౌనకాది మహా మునులకు వివరించిన సనాతన ప్రవచన సాంప్రదాయం తెలుగు నేలపై అనాదిగా ఆచరణలో ఉంది. శ్రీమద్భాగవతం హిందూమత సాంప్రదాయాలలో, సాహిత్యంలో, ఆలోచనా విధానంలో ముఖ్యమైన ప్రభావం కలిగిన పురాణం. అష్టాదశ పురాణాలలో ప్రస్తావించిన దేవీ భాగవతంలోని శ్లోకంలో భాగవతం ఐదవ పురాణంగా చెప్పబడింది. భాగవతంను, భాగవద్భక్తులు కథలు గాను, భక్తి యోగాన్ని చాటి చెప్తున్న ప్రాచీన గాధ. భక్తి, జ్ఞాన, వైరాగ్య, తత్వ, ముక్తులతో కూడుకున్నదే భాగవతం. శమీక మహర్షి కుమారుడైన శృంగి చేత శాపగ్రస్తుడైన పాండవ మధ్యముడైన అర్జునుని మనుమడైన పరీక్షిన్మహారాజు, ఏడు దినములలో మరణించడం జరుగుతుందని తెలిసి, తన రాజ్య విధులను వదిలి ప్రతి జీవి అంతిమ లక్ష్యాన్ని తెలుసు కోగోరిన సందర్భంలో, వేదవ్యాస మహర్షి సుతుడైన శ్రీశుక యోగీంద్రుడు ప్రప్రథమంగా భాగవత పురాణాన్ని చెప్పటం జరిగింది. జీవుని యొక్క అంతిమ లక్ష్యం... నిత్యసత్యమైన లీలామానుష విగ్రహుడు శ్రీకృష్ణుని గురించి తెలుసుకోవడమే నని శ్రీశుకుడు వివరిస్తాడు. భాగవతంలో వివిధ భాగాలను స్కంధాలు అంటారు. వివిధ స్కంధాలలో విష్ణువు అవతారాలు, కార్యాలు, భక్తుల గాధలు, తత్వ బోధనలు, ఆరాధనా విధానాలు, ఆధ్యాత్మిక సంబంధ సంవాదాలు, భగవంతుని లీలలు, నవవిధ వర్ణనలతో ఉన్నాయి. దాదాపుగా 12 స్కంధాలు కలిగిన భాగవతాన్ని పూర్తిగా పరీక్షిత్తుకు శ్రీశుక యోగీంద్రుడు వివరించిన నేపథ్యం ఆధారంగా భాద్రపద మాసపూర్వార్థంలో సప్తాహ రూపేణ వారం రోజుల పాటు ప్రవచించడం, సాంప్రదాయాచరణంగా భక్తులు క్రమం తప్పకుండా శ్రవణం గావించడం శతాబ్దాలుగా కొనసాగు తున్నది. భాగవత సప్తాహ కార్యక్రమాలు సాధారణంగా భాద్రపద శుక్ల సప్తమి నుండి వారం రోజులు నిర్వహించ బడతాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం క్రమానుగతిన విస్తరిస్తున్న క్రమంలో, భాగవతంలో అప్పటి సిద్ధాంతాల ప్రకారం పలు అంశాలు ఇమిడి ఉన్నాయి. 3వ స్కంధం (11వ అధ్యాయం)లో సమయ విభాగం గురించి, సూక్ష్మకాలం పరమాణు ప్రక్రియలకు పట్టే కాల పరిమాణం, స్థూల కాల విశ్వం వయస్సుగా వివరించ బడింది. అలాగే స్కంధంలో కకుద్మి అనే రాజు తన కుమార్తె రేవతిని బ్రహ్మ లోకానికి తీసుకొని పోయి, కొద్ది సమయం బ్రహ్మను దర్శించి, తిరిగి భూలోకానికి వచ్చే సరికి వేల ఏళ్ళు గతించిన విషయ ప్రస్తావన ఉంది. 3వ స్కంధంలో గర్భస్థ పిండం పెరిగే ప్రక్రియ వర్ణించ బడింది.


**నేటి నుండి భాగవత సప్తాహాలు**

ధర్మపురి క్షేత్రంలో సోమ వారం నుండి భాగవత పురాణ సప్తాహాలు ప్రారంభం కానున్నాయి. దండ కారణ్యంలో సూత మహర్షి, శౌనకాది మహా మునులకు వివరించిన సనాతన పురాణ ప్రవచన సాంప్రదాయం ఈ క్షేత్రంలో శతాబ్దాల క్రితంనుండే ఆచరణలో ఉంది. క్షేత్రానికి చెందిన శ్రీస్వామి పీఠ నిర్వాహకుల రొట్టె వాసుదేవ దీక్షితులు 500 సంవత్సరాలకు మున్నే భాగవత పురాణ సప్తాహ ప్రవచనం గావించిన సందర్భాలున్నట్లు పురాణ ప్రవచన, శ్రవణ ప్రాచీనత్వం స్పష్టమవుతుంది. రొట్టె విశ్వనాథ సోమయాజులు, నరహరి దీక్షితులు, సదాశివ శాస్త్రి, సంగనభట్ల రాజేశ్వరునిగా లబ్ధప్రతిష్ఠులైన బాల సరస్వతి, సంగనభట్ల నరహరి శాస్త్రి తదితరులు పాత తరంలో, రావులపల్లి సాంబశాస్త్రి, అలువాల వెంకటేశ శాస్త్రి, తాడూరి బాలకృష్ణ శాస్త్రి, పంతుల కృష్ణ శాస్త్రి, రొట్టె చంద్రశేఖర శాస్త్రి, సంగనభట్ల మాణిక్య శాస్త్రి, కాశెట్ల లక్ష్మీకాంత శాస్త్రి, ధర్మపురి క్షేత్ర మహాత్మ్య గ్రంథ పరిష్కర్త కశొజ్జల సదాశివ శాస్త్రి, కాశెట్ల లక్ష్మీ నరహరి శాస్త్రి, దేవళ్ల రామకృష్ణ శాస్త్రి, నారంభట్ల పెద్ద వెంకటేశ శాస్త్రి, వెల్లజ్ఞ హన్మాన్ శర్మ, ఉస్మానియా విశ్రాంత రీడర్ డాక్టర్ కొరిడె రాజన్న శాస్త్రి, కాశెట్ల కృష్ణశాస్త్రి, కాకెట్ల దత్త శర్మ, సుప్రసిద్ధ గురువంశపారంపర్య దేవాలయాల రొట్టె విశ్వనాథ శాస్త్రి, సంస్కృతాంధ్ర పండితులు గుండి సీతారామ శాస్త్రి, నారంభట్ల వెంకటేశ్వర్లు సాంప్రదాయాన్ని కొనసాగించారు. శృంగగిరి ఆస్థాన పౌరాణికులు, పురాణ ప్రవర, పురాణ వాచస్పతి సంతోష్ కుమార శర్మ, కొరిడె విశ్వనాథ శర్మ, పాలెపు భరత్ శర్మ (భక్తులు) పురాణ ప్రవచన సాంప్రదాయ వారసత్వ పరిరక్షణకై నడుంబిగించి, ఆస్తిక భావంతో, లాభాపేక్ష లేని నిస్వార్థ కృషి సల్పుతూ, రాష్ట్రంలోని వివిధ ప్రదేశాల లలో ప్రవచనాలను నిర్వహిస్తునే ఉన్నారు. అపర వేదవ్యాసులుగా పేరెన్నికగన్న శ్రీగండి రాజశ్రీ తన స్వగృహంలో ప్రవచనాలను నిర్వహించగా, దివంగత భారత ప్రధాని పీవీ నర్సింహారావు, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, ఆర్యాపు దివాకర వెంకటావధాని, తెన్నేటి విశ్వనాథం లాంటి మహామహు లెందరో ప్రత్యేకించి, క్షేత్రానికి వచ్చి, రాజన్న శాస్త్రి భాగవత ప్రవచనా లను విని ఆధ్యాత్మిక లోకాలలో విహరించి, ఆయ నకు ప్రణమిల్లిన సంఘటనలు క్షేత్రవాసులకు చిరస్మరణీయాలే.

-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# సహజ వనరుల పరిరక్షణ, తీసుకోవలసిన రక్షణ చర్యలు

భూమి మీద ఉన్న జీవులన్నింటికీ గాలి నీరు నేల ఆధారం. ప్రకృతి మన అవసరాలను తీరుస్తుంది. ఇష్టం వచ్చినట్లు వాడేస్తే ఏ వనరులు మిగలవు వనరులను మన అవసరాలకు సరిపడా వాడుతూ ముందు తరాలకు అందించడం సహజ వనరుల రక్షణ. మన చుట్టూ ఉండే భౌతిక జీవ పరిసరాలను పర్యావరణం అంటారు. వివిధ రకాలైన జీవులు నిర్జీవులు సంఘటనలు ప్రాకృతికమైన ప్రభావాల మధ్య మనం నివసిస్తున్నాము. వీటన్నింటినీ కలిపి పర్యావరణం అనవచ్చు. పర్యావరణం లో మానవుడు కేంద్ర బిందువు. మానవుడు రెండు మిలియన్ల సంవత్సరాల నుంచి ఇతర జంతువుల జీవరాసుల మాదిరిగా పర్యావరణ మీద ఆధారపడి జీవిస్తున్నాడు. తన మౌలిక అవసరాలను ప్రకృతి నుంచి తీర్చుకునేవాడు. కాలక్రమంగా నిప్పును ఉపయోగించడం రాశిఫలం తయారీలో పర్యావరణం పై తన ప్రభావాన్ని కొనసాగించారు. పర్యావరణం మీద మానవుని ప్రభావం వల్ల పర్యావరణ సమస్యలు తలెత్తి వాతావరణ కాలుష్యం తదితరాలు పుట్టుకొచ్చాయి. పర్యావరణంలో ప్రధాన భాగాలు. జలావరణం, శిలా వరణం, వాతావరణం, జీవావరణం, మొదలైనవి మనకున్న అవసరాలలో నీరు ప్రధానం. భూభాగంపై 0.5 శాతం నీరు మాత్రం మనకు వినియోగానికి అందుబాటులో ఉండి అందరం కలిసి పంచుకుంటున్నాం. నేలల నుంచి ఏర్పడ్డ మార్పుల వల్ల రాళ్లపై త్వరలో మెత్తబడి కొట్టుకొని పోయి మొక్క పెరగడానికి అవసరమైన కణజాలను అందిస్తున్నాయి. జీవకోటికి అరుదైన భూభాగాన్ని జీవావరణం అంటారు. నీరు, కార్బన్డయాక్సైడ్, ఖనిజాల నుంచి ఆహారం తయారు చేసే ఆకుపచ్చని మొక్కలు ఇతర జీవులపై ఆహారం కోసం ఆధారపడే వినియోగదారులు జంతువులు మానవులు తదితరాలు. నేల నీరు ప్రకృతి ప్రసాదించిన వరాలు. మన జీవనోపాధికి అవసరమైన ఆహారం మందులు వంటచెరుకు కలప కొరకు నేల నీరు గాలి అవసరం. ప్రకృతి మనకు సరిపోయినన్ని సహజ వనరులను ప్రసాదించింది. మనం అవసరాలకు మించి వాడడం వల్ల ఇవి రోజురోజుకు అంతరించిపోతున్నాయి. జనాభా పెరుగుదల అడవుల నరికివేత భూగర్భ జలాల అధిక వినియోగం వల్ల మన గ్రామాలు ఎడారులుగా మారుతున్నాయి. వనరులను కాపాడుకోవడానికి పూర్వకాలంలో జంతుజాలం అనేక మేలు కలిగే పనులు చేసేవి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో మన చేష్టల వల్ల విపరీతమైన కరువు కాటకాలతో బాధపడుతున్న ఇవన్నీ మన జీవన పద్ధతిలో మార్పుల వల్ల సంభవించాయి. ప్రకృతి సహజత్వానికి హాని కలిగించే ఎలాంటి హానికారిక ప్రయత్నాలు కాలుష్యమే అవుతుంది. మన అవసరాలకు సహజ వనరులను అవసరానికి మించి వాడుకోవడం వల్ల పర్యావరణంలో సమతుల్యం దెబ్బతిని మార్పులు సంభవిస్తున్నాయి. దీనివల్ల




వివిధ రకాల కాలుష్యం బారిన పడుతున్నాం. వీటిలో గాలి నీరు నేల శబ్ద కాలుష్యాలు ముఖ్యమైనవి. నీ టిని అధికంగా వాడినట్లయితేనీటి నిల్వలు దెబ్బ తినడం వ్యర్థజలాలను భూమి మీదికి వదిలేస్తే భూమిలో నీరు పనికి రాకుండా పోతుంది. అలాగే రోజురోజుకు పెరుగుతున్న అవసరాల వల్ల గాలి కాలుష్యం అవుతుంది. వాహనాల వల్ల ఫ్యాక్టరీల వల్ల వెలువడే వాయువు గాలితో కలిసిపోయి వాలు కాలుష్యం వల్ల అనారోగ్యం పాలవుతున్నాము. ఈ గాలి నీరు వాయి కాలుష్యం మన ఆరోగ్యాన్ని దెబ్బ తీయడమే కాకుండా మనతో పాటు ఉండే రకరకాల జీవరాసులను నాశనం చేస్తున్నాయి చారిత్రిక సామాజిక వారసత్వచనాలు కాలుష్యం బారిన పడుతున్నాయి.

పర్యావరణ అవగాహన ముఖ్య ఉద్దేశాలు:
1.పర్యావరణం యొక్క ముఖ్య ఉద్దేశాలు పర్యావరణాన్ని మెరుగుపరచడం 2. ప్రజలను పర్యావరణం గురించి అవగాహన కల్పించి దానివల్ల వచ్చే సమస్యలు దాని పరిరక్షణ చేపట్టవలసిన కార్యక్రమాలను వివరించాలి 3. దీనికి సంబంధించి ఒక వేదికను తయారుచేసి దానిలో ప్రజలందరినీ భాగస్వాములు చేసి పర్యావరణ సంబంధమైన కార్యక్రమాలు నిర్వహించి దానిలో వారిని పాల్గొనటట్లు చేయాలి.

పర్యావరణంలో గ్రీన్ హౌస్ ఎఫెక్ట్:
మొదటగా జీన్ బాపిస్ట్ ఫోన్ అనే ఫ్రెంచ్ శాస్త్రవేత్త ఈ గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ గురించి వివరించాడు. కార్బన్డయాక్సైడ్, నైట్రోజన్ ,క్లోరో ఫ్లోరో కార్బన్లు, హైడ్రో కార్బన్లు, మొదలైన వాయువులన్నింటిని కలిపి గ్రీన్ హౌస్ వాయువులు అంటారు. ఈ వాయువులన్నీ గాల్లో కలవడం వల్ల వాయు కాలుష్యం వల్ల విపరీతమైన పరిణామాలు సంభవిస్తున్నాయి. ఇవి భూమి మీద కొంత ఎత్తులో ఒక పొరగా ఏర్పడి సూర్యుని నుండి వచ్చే రేడియేషన్ భూమికి తాకకుండా వేడిని గ్రహించి మిగతా వేడిని వికరణ రూపంలో తిరిగి అంతరిక్షంలోకి పంపిస్తాయి. భూమిపై ఏర్పడిన పొరలువేడిని అది తిరిగి భూమి మీదకి పంపించడం వల్ల భూమి వేడెక్కుతుంది. దీనినే గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ అంటారు. గ్లోబల్ వార్మింగ్ కు ముఖ్య కారణం గ్రీన్ హౌస్ వాయువులే జనాభా పెరుగుదల అడవులు అంతరించిపోవడం వల్ల పర్యావరణం శాస్త్ర సాంకేతిక అభివృద్ధి వల్ల అధిక దిగుబడి ఇచ్చే ఆహార పదార్థాల ఉత్పాదకర పెరిగి వ్యవసాయం అధిక ఫలాన్ని ఇచ్చే మొక్కలు వృద్ధి చెందుతాయి. జంతువుల వృద్ధి పదా ర్థాల ఉత్పాదన బాగా పెరిగింది. పర్యావరణ సమతు ల్యం మీద అవగాహన వల్ల పరిసరాలను పరిరక్షిం చుకోవాలని జిజ్ఞాస ఏర్పడి అడవుల సంరక్షణ మొక్కలు నాటకం నీళ్ల సంరక్షణ మొదలైన చర్యలు చేపట్టి పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలి.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి ప్రభుత్వాలు చేపట్టవలసిన చర్యలు.

1. పర్యావరణం దానికి సంబంధించిన సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తులను పెద్ద మొత్తంలో సమీకరించుకోవడం సమీకరించిన వ్యక్తులు ప్రస్తుతం పర్యావరణ సమస్యలను పరిష్కరించుకోవడానికి కొత్త సమస్యలు తలెత్తకుండా చేయడానికి వ్యక్తిగతంగా ను సమిష్టి గాని కృషి చేయాలి. దీనికి ప్రభుత్వాలు విధిగా పర్యావరణ పరిరక్షణ బాధ్యతను చేపట్టాలి. 2. ఆరోగ్య పారిశుద్ధ్య భావనలు ఆరోగ్యంగా జీవించడం పరిసరాల శుభ్రత ఇంటి పరసారాలు సహజ పరిసరాలు ఆరోగ్యంగా ఉండేటట్లు ప్రజలు చూసుకోవాలి తగిన మంచి అలవాట్లను పెంపొందించుకోవాలి. 3. స్వాభావిక భౌతిక పరిసరాలు అవగాహన పరిసరాలలోని వనరుల పరిమితిని పెంచడం వాటిని భద్రపరచుకోవడం పరిసరాల పరిరక్షణ పట్ల ప్రజలు చైతన్యవంతం కలగడం దానికోసం ప్రపంచంలో లోని అనేక ప్రభుత్వాలు చైతన్య పరుస్తూ వివిధ కార్యక్రమాలను చేపట్టాలి. 4. నేడు ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమలు, వాహనాలు, క్రిమిసంహార మందులు వాడకం అందువల్ల ప్రపంచంలో కాలుష్య సమస్యలు మానవ జంతు వృక్షజాతుల మనగల సాధించాలంటే పర్యావరణం అంగములన్నింటిని సంగీత సంఘటితం చేసి అభివృద్ధి ప్రణాళికలు చేపట్టాలి. దీనికోసం ప్రభుత్వాలు ప్రభుత్వ సంస్థలు కూడా ముందుకు వచ్చి కలిసి పని చేయాల్సి ఉంటుంది. 5. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రభుత్వ సంస్థలు చాలా ఉన్నాయి వీటిలో చాలా సంస్థలు పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేస్తున్నాయి. గ్రామీణ అభివృద్ధి, అడవుల పెంపకం పర్యావరణం పర్యావరణాన్ని కలగజేసే పరిశ్రమలపై పోరాటం మొదలైన వాటికి ప్రభుత్వ సంస్థలు చాలా ప్రణాళికలు సంయుక్తంగా చేపడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ కొరకు 1972లో కేంద్ర ప్రభుత్వం "నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ ప్లానింగ్ కోఆర్డినేషన్" ప్రారంభించింది 1980లో తివారి కమిటీ సిఫారసుల మేరకు పర్యావరణ విభాగం ఏర్పాటు చేసి ఈ విభాగాన్ని పర్యావరణ కార్యక్రమాలను ప్రణాళికను ప్రోత్సహిస్తుంది. 1985లో ఈ విభాగం "మినిస్టర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ అండ్ ఫారెస్ట్" లో విలీనం చేశారు. తెలంగాణ రాష్ట్రం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పర్యావరణ విభాగము కాలుష్య నియంత్రణ మండలను ఏర్పాటు చేసింది. దీనివల్ల కాలుష్య నివారణకు పర్యావరణ పరిరక్షణకు అనేక చర్యలు చేపట్టారు. తెలంగాణ ప్రాంతం భారతదేశంలో కేంద్ర స్థానంలో ఉంది. దీనిలో చాలా విలువైన మొక్కలు వన్యప్రాణులు ఉన్నాయి. ఇక్కడ అడ వులుఎక్కువగా ఆకురాల్చి అడవులు ఉన్నాయి. ముఖ్యంగా టేకు జెనేరా, టెర్మినాలియా, ప్టరో కార్పస్ మొదలైనవి, పర్యావరణం ఆరోగ్యం ఫోకస్ ఏరియాలో కావడం వల్ల ప్రస్తుత ప్రభుత్వం 230 కోట్ల మొక్కలను రాష్ట్రవ్యాప్తంగా నాటి పచ్చదనాన్ని పెంపొందించుకో నుటకు ప్రణాళికలను సిద్ధం చేసింది. ఇవి హరితవనం పేరిట ఒక ప్రణాళిక తయారుచేసి తెలంగాణను హరితవనంగా మార్చడానికి కృషి చేస్తుంది. ఇది మూడు సంవత్సరాల ప్రణాళిక. దీనివల్ల 33% విస్తీర్ణంలో పచ్చదనం ఉం టుందని పర్యావరణ వేత్తలు అంచనా వేస్తున్నారు.



-రచయిత పందిరి శ్రీనివాసులు.
ఎంఏ జాగ్రఫీ (ఉస్మానియా యూనివర్సిటీ)

## బీఎస్ఎన్ఎల్ ట్యాక్సీ స్టాండ్ యూనియన్ అధ్యక్షుడిగా రెడ్డబోయిన ప్రశాంత్



**కోదాడ,ఆగస్టు 31(నినాదం):** కోదాడ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ టాక్స్ స్టాండ్ యూనియన్ అధ్యక్షుడిగా రెడ్డబోయిన ప్రశాంత్ గెలుపొందారు. ఆదివారం నిర్వహించిన ఎన్నికలలో మొత్తం పోలింగ్ అయిన ఓట్లు 151 కాగా ప్రత్యర్థి పై 21 ఓట్ల మెజారిటీతో ప్రశాంత్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి. కోలేటి నాగేశ్వరరావు. ఉపసర్పంచ్ కుక్కల వీరబాబు. ఆవుల శీను. ఎండి అల్తాఫ్. వాసు. రమేష్. డ్రైవర్లు సభ్యులు పాల్గొన్నారు.

# లోకల్ ఫైట్‌కి సిద్ధం

**వేగం పెంచిన సర్కార్**

**అంతే వేగంతో ఎన్నికల కమీషన్ ఏర్పాట్లు**

**పరుగులు తీస్తున్న అధికారులు**

**పల్లెల్లో మొదలైన స్థానిక ఎన్నికల సందడి**

**" స్థానిక సమరానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆ మేరకు ఎన్నికల కమీషన్ ఎలక్షన్ ఏర్పాట్లు మొదలు పెట్టింది. రాజకీయ పార్టీల ఆమోదంతో పోలింగ్ కేంద్రాలను ఫైనల్ చేసి తుది ఓటర్ల జాబితా ప్రకటించే పనిలో జిల్లా, మండల అధికారులు తల మునకలైనారు. ముందుగా జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు జరుగనుండటంతో రాజకీయ నాయకులు గెలుపు గుర్రాల వేటలో పడ్డారు. ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలిచి ప్రజాప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉందని చెప్పుకొని తర్వాత జరిగే పంచాయతీ ఎన్నికల్లో కూడా లాభాపడాలనే ఆలోచనతో కాంగ్రెస్ కనిపిస్తోంది. పథకాల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుని లోకల్ తీర్పు ద్వారా బహిర్గతం చేయాలని జనాదరణ కోసం బిఆర్ఎస్ ఉవ్విళ్ళూరుతోంది. ఈ నేపథ్యంలో పార్టీ గుర్తులపై జరిగే పరిషత్ ఎన్నికలుజనరల్ ఎలక్షన్స్‌ని మించిన రీతిలో జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.**



హైకోర్టు తీర్పు మేరకు ఈ నెల ఆఖరులోగా (సెప్టెంబర్) స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఆ క్రమంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ (రాష్ట్ర) ప్రభుత్వం శరవేగంగా ఎన్నికల కసరత్తు ప్రారంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకి అసెంబ్లీ ఆదివారం ఏకగ్రీవంగా ఆమోదం పలికింది. 42 శాతం రిజర్వేషన్లు కల్పించి లోకల్ ఎన్నికల్లో మైలేజ్ పెంచుకొని రాజకీయంగా ఇటు బిఆర్ఎస్, అటు బిజెపిలను ఇరకాటంలో పెట్టాలని రేవంత్ సర్కార్ ఆలోచిస్తోంది. ఆ మేరకు ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం బిజెపి, బిఆర్ఎస్‌ల వైఖరిని ఎండగడుతూ ప్రచారం ప్రారంభించింది ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆశ ఉన్నప్పటికీ అంగబలం అర్థబలం ఉన్న రెడ్డి, కమ్మ, కాపు తదితర అగ్రకులాల వారితో పోటీపడి సీట్లు దక్కించుకోలేక నిరాశచెందిన బీసీ కులాల వారు ఇపుడు పార్టీలకు అతీతంగా రేవంత్ సర్కార్ తీసుకున్న 42 శాతం బీసీ రిజర్వేషన్ల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. 42 శాతం బిల్లుకిగవర్నర్ ఆమోదముద్ర వేయకపోతే పార్టీపరంగా బీసీలకు 42 శాతం టిక్కెట్స్ ఇవ్వాలనే యోచనలో కాంగ్రెస్ నాయకత్వం ఉంది. అయితే బిల్లు ఆమోదం పొందకపోతే తమ పార్టీలు కూడా 42 శాతం అమలు చేస్తే బాగుండని బిఆర్ఎస్, బిజెపి పార్టీల బీసీ నాయకులు మనసులో కోరుకుంటున్నారు. రేవంత్ సర్కార్ నిర్ణయం మంచిదనే భావన వారిలో కూడా వ్యక్తమౌతోంది. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎక్కువ సీట్లు ఇచ్చినపుడు తమ పార్టీలు కూడా ఇవ్వక తప్పదని, లేదంటే రిజల్స్ తారుమారై ఘోరంగా నష్టపోవాల్సి వస్తుందని బిఆర్ఎస్, బిజెపిలలోని బీసీలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బీసీ అస్త్రంగా ఈసారి లోకల్ ఫైట్ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

**పరిషత్ ఎన్నికలకు వేళాయే...**

సెప్టెంబర్ 10 తర్వాత పరిషత్ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా క్లారిటీ ఇచ్చారు. సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని, ముందుగా ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలు ఉంటాయని, సెప్టెంబర్ 10 తర్వాత నోటిఫికేషన్ విడుదల అవుతుందని మంత్రి చెప్పడంతో లోకల్ ఎన్నికల సందడి మొదలైంది. పరిషత్ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే అధికారులు కసరత్తు ప్రారంభించారు. సెప్టెంబరు 6న ఎంపిటిసి, జడ్‌పిటిసి స్థానాల వారీగా ఓటర్లు, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాల ప్రకటన, వాటిపై 8వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ, అదే రోజు జిల్లా స్థాయిలో కలెక్టర్లు, మండలాల్లో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై సలహాలు తీసుకొని 9వ తేదీన వాటిపై తగు నిర్ణయాలు తీసుకొని 10 వ తేదీన ఫైనల్ లిస్ట్ పబ్లిష్ చేస్తారు. ఆ మేరకు ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసింది. అధికారిక లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఈసారి 566 ఎంపీపీ, జడ్‌పిటిసి స్థానాలకు, 5773 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ స్థానాల రిజర్వేషన్స్ విషయమై త్వరలో క్లారిటీ రానుంది. పరిషత్ ఎన్నికలు రాజకీయ పార్టీల గుర్తులపై జరుగనున్నాయి.

**నాయకుల చూపు.. సీట్ల రిజర్వేషన్ వైపు...!**

ఎంపీటీసీ, జడ్‌పిటిసి, ఎంపీపీ సీట్ల సంఖ్య తేలడంతో ఇక నాయకుల దృష్టంతా ఆ స్థానాల రిజర్వేషన్స్‌పై నెలకొంది. పార్టీల వాళ్ళు, ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు మీడియా రిపోర్టర్లకి ఫోన్లు చేసి ఈసారి జరిగే పరిషత్ ఎన్నికలకు సీట్ల రిజర్వేషన్లు మారుతాయా లేక పాత రిజర్వేషన్స్ ప్రకారమే జరుగుతాయా అని ఆరా తీస్తున్నారు. రిజర్వేషన్స్‌ని బట్టి అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉన్నందున ఎన్నికల పర్వంలో ఇదే కీలక అధ్యాయమని చెప్పకతప్పదు. ఎన్నికల్లో సొంతగా డబ్బు ఖర్చు చేయగల జనరల్, బీసీ, ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థుల కోసం రాజకీయ నాయకులు వేట మొదలు పెట్టినట్లుగా తెలుస్తోంది. ముందుగా గెలుపు గుర్రాన్ని ఎవరు దక్కించుకుంటే విజయం వారిదే కనుక ఆ కోణంలో లీడర్లు అభ్యర్థుల కోసం వెదుకుతున్నారు.

**గ్రామ స్థాయి నాయకులపై ఫోకస్**

లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో గెలవాలంటే గ్రామస్థాయి నాయకుల పాత్ర కీలకం. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక, ప్రచారం, పోల్ మేనేజ్‌మెంట్ అంతా లోకల్ లీడర్ల సమర్థత, సత్తాపైనే ఆధారపడి ఉంటుంది. బంధాలు, బంధుత్వాలతో ఓట్లు చీలి పోకుండా తమ పార్టీ నిలబెట్టిన లేదా పొత్తులు పెట్టుకొని సపోర్టు చేసిన ఇతర పార్టీ అభ్యర్థుల గెలుపు ముఖ్యం. అందుకోసం గ్రామాలలో నాయకులతోపాటు ఓట్లు మేనేజ్ చేయగల పరపతి, పలుకుబడి కలిగిన వాళ్ళను తమ గుప్పిట్లో పెట్టుకోవాల్సి ఉంటుంది. ఎలక్షన్స్ వార్త వినబడగానే ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకత్వం గ్రామ లీడర్లను మచ్చిక చేసుకొనే పనిలో భాగంగా ఒకే ఊరిలో స్థానిక నాయకుల నడుమ విభేదాలను పరిష్కరించే పనిలో తలమునకలైంది. ఇక ఎన్నికలు ఖాయమని తేలడంతో గ్రామాలలో జనం గుమిగూడిన చోట్ల రాజకీయ చర్చలే వినిపిస్తున్నాయి.

# ప్రభుత్వ ఉద్యోగం - పెన్షన్ లేక టెన్షన్

ప్రభుత్వ ఉద్యోగం అంటేనే భద్రత, భరోసా. ఆ ఉద్యోగి మాత్రమే కాదు, అతని కుటుంబం కూడా జీవితాంతం ఆర్థిక, సామాజిక రక్షణతో సుఖంగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. "పెన్షన్ లేని టెన్షన్ జీవితం" నేటి ప్రభుత్వ ఉద్యోగి ఎదుర్కొంటున్న నిజం. ఇప్పుడెవరైనా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాను అని అంటే వెంటనే సహజంగా వచ్చే ప్రశ్న "నీకు పెన్షన్ ఉందా?" అన్నదే... దీనికి కారణం 2004 సెప్టెంబర్ 1 నుండి అమల్లోకి వచ్చిన కొత్త పెన్షన్ పద్ధతి సహకార విధానం.

**- కొత్త పెన్షన్ పద్ధతి**

2004 తర్వాత నియమించబడిన ఉద్యోగులు, ఉపాధ్యాయులందరూ ఈ విధానంలోకి వస్తారు. ఇందులో ప్రతి నెలా ఉద్యోగి తన మూలవేతనం, జీవన వ్యయ భత్యం (డిఏ)లో పది శాతం కోతపెట్టి జాతీయ పెన్షన్ నిధిలో జమ చేస్తారు. ఉద్యోగ విరమణ సమయంలో ఆ మొత్తంలో సగం ఉద్యోగికి ఇస్తారు. మిగిలిన మొత్తాన్ని వాటాల మార్కెట్లో పెట్టుబడి పెట్టి, దాని లాభాల ఆధారంగా నెలనెలా పెన్షన్ ఇస్తారు. అంటే పెన్షన్ మొత్తం వాటాల మార్కెట్ లాభనష్టాలపై ఆధారపడి ఉంటుంది. కచ్చితంగా ఎంత వస్తుందో ముందే చెప్పలేని పరిస్థితి. అదే పాత పెన్షన్ విధానంలో ఉండే పదవీ విరమణ మొత్తం (గ్రాట్యుటీ), సెలవు నగదు చెల్లింపు వంటి ప్రయోజనాలు ఈ కొత్త విధానంలో లేవు.

**- కుటుంబ పెన్షన్**

పలువురు ఉద్యమాల తరువాత తెలంగాణ ప్రభుత్వం 2021 జూన్ 11న జారీ చేసిన జీవో నంబరు 58 ప్రకారం, మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అలాగే వైద్య కారణాల వలన సేవ చేయలేని ఉద్యోగులకు కుటుంబ పెన్షన్ సదుపాయం కల్పించింది. అంతకు ముందు ఈ సౌకర్యం కొత్త పెన్షన్ పద్ధతిలో లేదు. -పాత పెన్షన్ విధానం ప్రత్యేకతలు



పాత పెన్షన్ విధానం జీవితకాలం పెన్షన్ కల్పించేది. జీవన వ్యయ భత్యం ప్రతి పెన్షన్ మొత్తానికి జతచేసి ఇస్తారు. పదవీ విరమణ తర్వాత కూడా ఆరోగ్య భద్రత అందిస్తుంది. కానీ కొత్త విధానంలో ఇవి లేవు. ఆరోగ్య భద్రత కూడా కేవలం డెబ్బై ఏళ్ల వయసు వరకు మాత్రమే ఉంటుంది.

**-ప్రపంచంలో పెన్షన్ విధానాలు**

ప్రపంచవ్యాప్తంగా రెండు రకాల పెన్షన్ పద్ధతులు ఉన్నాయి. మొదటిది.. నిర్వచిత లాభాల పద్ధతి 82 దేశాలు అమలు చేస్తున్నాయి.
రెండవది.. నిర్వచిత సొమ్ము చెల్లింపు పద్ధతి-46 దేశాలు అమలు చేస్తున్నాయి.
మన దేశంలో 2004 జనవరి 1 నుండి జాతీయ పెన్షన్ విధానం పేరుతో ఈ కొత్త విధానం ప్రారంభమైంది. కేంద్రం, రాష్ట్రాలు దాన్ని అనుసరించాయి. - సుప్రీంకోర్టు తీర్పు (1982) పెన్షన్ అనేది ఉద్యోగి నిజాయితీగా చేసిన సేవలకు బహుమతి కాదు. అది ఒక హక్కు. వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కల్పించేది. ప్రభుత్వ దయపై ఆధారపడి ఉండేది కాదు అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

**- ఉద్యమాలు**

ఇప్పటికే ఇరవై ఏళ్లుగా ఈ కొత్త పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమాలు జరుగుతూనే ఉన్నాయి. దేశంలో పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, తమిళనాడు, ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం కొనసాగుతోంది. మరికొన్ని రాష్ట్రాలు కొత్త విధానాన్ని రద్దు చేసే దిశగా కమిటీలు ఏర్పాటు చేశాయి. మన రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీగా కొత్త విధానం రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తాంమని ప్రకటిం చింది. ఇప్పుడు ఆ హా మీని నిలబెట్టుకోవాల ని ఉద్యోగులు, ఉపా ధ్యాయులు ఆత్మగౌరవ సభలు, నిరసనల ద్వా రా మరోసారి గుర్తు చేస్తున్నారు. -



-వాణి సక్కుబాయి
సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు,
రంగారెడ్డి జిల్లా

# పోషకాహారలోపంతో పెరుగుతున్న పేదరికం !

**(01-07 సెప్టెంబర్ "జాతీయ పోషకాహార వారోత్సవాలు" సందర్భంగా)**

ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి మించిన సంపద లేదు. పోషకాహారమే మన ఆరోగ్యానికి పునాది. దేహమనే దేవాలయానికి ఆరోగ్యకర వాతావరణమే పరమ పవిత్రం. మనం తినే ప్రతి ఆహారం మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. మంచి ఆహారం తీసుకున్నపుడు ఆరోగ్యభాగ్యం, చెడు ఆహారం తీసుకున్నపుడు రోగం కలుగుతుంది. పోషకాహారమే ప్రజారోగ్యానికి ఆధారంగా నిలుస్తుంది. అనారోగ్యాలు కుటుంబాల ఆర్థిక ప్రగతికి ప్రతిబంధకాలుగా నిలుస్తాయి. ఆరోగ్యకర పౌర సమాజమే జాతి సమగ్రాభివృద్ధికి వెన్నెముక అని తెలుసుకోవాలి. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతానికి పోషకాహారలోపాలు శాపంగా మారుతున్నాయి. పేదరికం, నిరుద్యోగం, అవిద్య, అవగాహనలేమి లాంటివి పోషకాహారలోప సమస్యలకు కారణం అవుతున్నాయి. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఎదుగుతున్న భారతదేశంలో పోషకాహార లోపాలు బెడద అధికంగా కనిపిస్తున్నది.

**జాతీయ పోషకాహార వారోత్సవాలు**
**-2025 ఇతివృత్తం:**

ప్రజలకు పోషకాహార విలువలను వివరించడానికి, పోషకాల పట్ల అవగాహన కల్పించడానికి, జీవనశైలి మార్పులను సూచించడానికి, పోషక విలువ గూర్చి తెలుపడానికి, ప్రభుత్వాల బాధ్యతను తట్టిలేపడానికి ప్రతి ఏట 01 నుంచి 07 సెప్టెంబర్ వరకు ప్రపంచ వ్యాప్తంగా "జాతీయ పోషకాహార వారోత్స వాలు (నేషనల్ న్యూట్రీషన్ వీక్)" పాటించడం కొనసాగు తున్నది. 1975లో అమెరికాలో ప్రారంభమైన జాతీయ పోషకాహార వారోత్సవాలను 1982లో భారత మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ కూడా ఆచరించడానికి నిర్ణయించింది. ఈ వారోత్సవాల్లో భాగంగా ఆరోగ్యం పట్ల అవగాహన, పోషకాహార విద్య, అనువైన జీవన విధానం, పరిసరాల పరిశుభ్రత, సురక్షిత తాగునీరు, పోషకాహారలోపం వల్ల కలిగే దుష్ప్రభావాలు లాంటి అంశాలను ప్రచారం చేయడం జరుగుతుంది. 2025 జాతీయ పోషకాహార వారోత్సవాల ఇతివృత్తంగా "ఈట్ రైట్ ఫర్ ఏ బెట్టర్ లైఫ్ (పోషకాహారం తినడం వల్ల ఆరోగ్యకర జీవితం)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయ డం జరుగుతోంది.

**భారత్‌లో పోషకాహార సమస్య:**



అధిక జనాభా, పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత కలిగిన దేశంలో పోషకాహార సమస్యలు ఉత్పన్నం కావడం సర్వసాధారణం. తినడానికి రెండు పూటల తిండి దొరకడమే కష్టం అయిన వేళ పోషకాహార లభ్యత కష్టమే. రెండు ముద్దల పచ్చడి మెతుకులు తినడానికి అలవాటు పడిన జనానికి ఆరోగ్య సమస్యలు రావడం అతి సహజమే. ఎంత తిన్నాం అనే విషయం కన్న, ఏం తిన్నామన్నదే ప్రధానమని తెలుసుకోవాలి. మనం తినే ఆహారంలో స్థూల సూక్ష్మ పోషకాలు, విటమిన్లు, ప్రోటీన్లు, పిండి పదార్థాలు, ఆరోగ్యకర కొవ్వులు ఉండే విధంగా జాగ్రత్త పడితేనే కుటుంబ ఆరోగ్యం బాగుంటుంది. మనం తినే ప్లేటులో అధికంగా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు ఉండే విధంగా చూసుకోవాలి. చక్కెరలు, ఉప్పు, హానికారక కొవ్వులు తక్కువగా తీసుకోవాలి లేదా నివారించాలి. జంక్ ఫుడ్, ప్రాసెస్-ప్యాకేజ్డ్ ఫుడ్స్ తినడం వెంటనే మానేయాలి. ప్రతి రోజు రెండు లేదా అంత కన్న ఎక్కువ లీటర్ల నీటిని తాగాలి. పోషకాహారలోపంతో పిల్లల శారీరక ఎదుగుదల కుంటుపడుతుంది. బరువు తక్కువగా ఉండడం, ఎత్తు పెరగకపోవడం, బలహీనంగా ఉండడం లాంటి లక్షణాలు పోషకాహార లోపంతో కలుగుతాయి. 2025 గణాంకాల ప్రకారం 6 ఏండ్ల లోపు పిల్లల్లో 38 శాతం సాధారణ ఎత్తు పెరగకపోవడం, 19 శాతం తక్కువ బరువును కలిగి ఉండడం గమనించబడింది. ఈ తీవ్ర పోషకాహార లోప సమస్యలకు విరుగుడుగా భారత ప్రభుత్వం పోషన్ అభియాన్, ఐసిడిఎస్(సమీకృత శిశు అభివృద్ధి పథ), మధ్యాహ్న భోజన పథకం లాంటివి అమలు చేస్తున్నాయి. జాతీయ పోషకాహార వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు పోషకాహార సంబంధ పోటీల నిర్వహణ, వైద్యులచే కార్యశాలలు, వైద్య శిబిరాలు, డిజిటల్ ఆధార్ ప్రచారాలు, పౌర సమాజాన్ని జాగృత పరిచే కార్యక్రమాలు లాంటివి నిత్యం నిర్వహించాలి. ప్రభుత్వాలు పోషకాహార సమస్య గంభీరతను గమనించి అనువైన పథకాలను, తగు చర్యలను చేపట్టాలి. మనం తీసుకునే ఆహారంలో పిండి పదార్థాలు కలిగిన ధాన్య ఆహారం (25 శాతం), కూరగాయలు మరియు పండ్లు(50 శాతం), మాంసాహారం, పాలు పాల ఉత్పత్తులు, మంచి కొవ్వులు (25 శాతం) లాంటి పోషకాహారం ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. నేటి పోషకాహారమే రేపటి ఆరోగ్య ప్రదాయిని అని తెలుసుకొని మసలుకుందాం. మన ఆరోగ్యం మనం తినే సమతుల ఆహారంలో ఉందని తెలుసుకుందాం.

- డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఆహారంతోనే ఆరోగ్యం



**ఆరోగ్యమే మహాభాగ్యం**

**సమతుల ఆహారం సంపూర్ణ ఆరోగ్యం**

**నేటి నుంచి పోషకాహార వారోత్సవాలు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

పూర్వం వెన్నెల వెలుగుల్లో రోకళ్లతో వడ్లు దంచి ముడి బియ్యాన్ని వండుకుని తిన్న పల్లెలు నేడు రెడీ టూ కుక్ రైస్ అంటూ అర్రులు చాస్తున్నాయి. చేన్లు చెలకల్లో పండిన కాయగూరలు, దుంపలు తిని కాలం గడిపిన పల్లెజనం నేడు పట్టణాల్లోని మార్కెట్ల నుంచి కాయగూరలు కొనుక్కెళుతున్నారు. ప్రపంచీ కరణ ఫలితాలు అందుబాటులోకి వచ్చిన శాస్త్రవిజ్ఞానం ప్రభావంతో మానవ జీవితం యాంత్రీకరణ మవుతోంది. పట్టణాల్లోనే కాదు పల్లె జీవిత చిత్రంలోనూ పలు మార్పులు సంభవించాయి. ఆరోగ్యం గా జీవించాలంటే ప్రతి రోజు పోషక విలువలు గల ఆహారాన్ని సమపాళ్ళలో తీసుకోవడం చాలా మేలని నిపుణులు సూచిస్తున్నారు. తాజా పండ్లు, కాయ గూరలు తినే అలవాటు చూసుకోవడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని హితవు పలుకుతు న్నారు. అయితే దీనిపై ప్రతి ఏటా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు జరుపుకుంటున్నారు. సెప్టెంబర్ 1నుంచి 7వరకు గ్రామాల్లో పోషకాహార వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

**హాని కలిగించే ఫుడ్ ఐటమ్స్..**

పాశ్చాత్య సంస్కృతి ఫలితంగా ఆరోగ్యానికి హాని కలిగించే ఫుడ్ ఐటమ్స్, డ్రింక్స్ మార్కెట్ ను ముంచెత్తుతున్నాయి. అంతే కాకుండా విధి నిర్వహణలో సమయపాలన లోపించడం, ఆహార అలవాట్లలో కలిగిన మార్పులు, ఒత్తిళ్లతో కూడిన జీవితం, డెడ్లైన్లతో సాగుతున్న ఉద్యోగం తదితర కారణాలతో ఆరోగ్యం మీద శ్రద్ధ చూపించడానికి చాలామందికి సమయం చిక్కడం లేదు. దాంతో సమతూల పోషకాహారం మనకు కరువవుతోంది. అలాగే ఆహారపు అలవాట్లు కూడా మారుతూ వస్తున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం, శారీరక కష్టం తగ్గిపోవడం, వ్యాయామం చేసేందుకు సమయం లేక పోవడం అనారోగ్యానికి కారణమవుతోంది. నిత్యం చలాకీగా ఆరోగ్యంగా ఉండాలంటే మనిషికి మంచి నాణ్యమైన ఆహారం అవసరం. ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో వివిధ ఒత్తిళ్లకు గురవుతూ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు.

**చక్కటి ఆరోగ్యానికి చక్కని ఆహారం..**

ఆరోగ్యంగా ఉండాలంటే పోషకవిలువలు ఉన్న పండ్లు కూరగాయలు తీసుకోవాలి. సాధారణంగా తీసుకునే పండ్లు, కాయగూరలతో పాటు మొలకెత్తిన ధాన్యాలు తీసుకోవాలి. ఇవి శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తాయి. గింజ ధాన్యాలు, ఆకుకూరల మిశ్రమాలను ఉపయోగించాలి. గింజ ధాన్యాలు, పప్పులు ఆహారంలో అన్ని పోషకాలను పొందవచ్చు. పండ్లు కూరగాయలలో విటమిన్లు ఖనిజాలు వంటి పదార్థాలు అందిస్తాయి. కొవ్వు తక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. నిత్యం ఒకే రకమైన కూర కాకుండా విభిన్న రకాల ఉండేలా చూసుకో పోవాలి. మాంస కృత్తులు అధికంగా ఉండే ఆహారం ఎక్కువగా తీసుకోవాలి.

## ఆహారాన్ని మితంగా తీసుకోవాలి



గర్భిణీ స్త్రీలు, శిశువులు ఆరోగ్యంగా ఉండాలంటే పోషక విలువలు ఉన్న కూరగాయలు తీసుకోవాలి. సాధారణంగా పండ్లు అన్ని కూరగాయలతో పాటు మొలకెత్తిన పప్పుధాన్యాలు రోజూ తీసుకోవాలి. ఇది శరీ రానికి కావలసిన కేలరీలు అందిస్తాయి. ఆరోగ్యానికి శాఖాహారం ఎంతో శ్రేష్టమైనది. దీంతో జీర్ణ ప్రక్రియ సాఫీగా సాగుతుంది. తాజా ఆకుకూరలు, కూరగాయలు పండ్లు రోజు తీసుకోవడం మేలు. వీటితో చర్మం కాంతివంతంగా ఆరోగ్యంగా కణజాలం వృద్ధి చెందేందుకు దోహదపడతాయి.

**-డాక్టర్ సందీప్ పీహెచ్‌సీ మహాముత్తారం (జయశంకర్ భూపాలపల్లి జిల్లా)**

## పోషకాహారంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తాం



సెప్టెంబర్ 1నుంచి 7 వరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు నిర్వహి స్తాం. పోషకాహారంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తాం. ముఖ్యంగా అంగన్వాడీ, పీహెచ్సీల పరిధి లోని గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన అవసరం. ఇందు కోసం మండల స్థాయిలో ఐసీడీఎస్, హెల్త్ డిపార్ట్మెంట్ జాయింట్గా ఎగ్జిబీషన్, అంగన్వాడీ కేంద్రాలు, సబ్ సెంటర్లలో స్పెషల్ డ్రైవ్ చేసి అవగాహన కల్పిస్తాం.

**-రాధిక సీడీపీఓ ఐసీడీఎస్ మహాదేవపూర్ (జయశంకర్ భూపాలపల్లి జిల్లా)**

# ఈ క్యాన్సర్‌ను గుర్తించడం కష్టం

**కానీ ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయొద్దు..!**



ప్యాంక్రియాస్ అనేది మన పొట్ట వెనుక ఉండే ఒక ముఖ్యమైన అవయవం. ఇది మనం తిన్న ఆహారాన్ని అరిగించడంలో, అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ప్యాంక్రియాస్‌లోని కొన్ని కణాలు అదుపు లేకుండా పెరిగితే ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ వస్తుంది. మొదట్లో ఈ వ్యాధి లక్షణాలు బయటపడవు. కానీ అది ముదిరే కొద్దీ ఇతర శరీర భాగాలకు వ్యాపించే ప్రమాదం ఉంది. ఈ వ్యాధిని ముందుగా గుర్తించడానికి కొన్ని ముఖ్యమైన లక్షణాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

కామెర్లు

మీ చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారితే అది కామెర్లకు సంకేతం. ప్యాంక్రియాస్‌లో కణితి (ట్యూమర్) ఏర్పడితే అది పిత్త వాహికను అడ్డుకుంటుంది. దీని వల్ల రక్తంలో పసుపు రంగు పదార్థం పేరుకుపోతుంది. దీంతో మూత్రం ముదురు రంగులో, మలం రంగు మారడం, చర్మం పసుపు రంగులోకి మారడం జరుగుతుంది.

వెన్నునొప్పి, కడుపు నొప్పిపొట్ట పైభాగంలో మొదలయ్యే నొప్పి వెనుక వైపుకు వ్యాపిస్తే అది ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌కు ఒక ముఖ్యమైన సంకేతం. కణితి పెరిగే కొద్దీ నరాలపై ఒత్తిడి పెరిగి నొప్పి తీవ్రంగా ఉంటుంది. ఈ నొప్పి పదే పదే వస్తుంటే వెంటనే డాక్టర్‌ను కలవాలి.

చర్మం దురదచర్మంపై బిలిరుబిన్ అనే పదార్థం పేరుకుపోతే దురద వస్తుంది. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ఉన్నవారిలో ఇది కామెర్లతో కలిపి ఎక్కువగా ఉంటుంది. చర్మం బాగా దురదగా ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.

కారణం లేకుండా బరువు తగ్గడం మీ ఆహారపు అలవాట్లు, వ్యాయామంలో ఏలాంటి మార్పులు లేకుండా బరువు తగ్గుతుంటే అది ప్రమాద సంకేతం. క్యాన్సర్ పెరిగే కొద్దీ శరీరానికి ఎక్కువ శక్తి అవసరం అవుతుంది. అందుకే బరువు తగ్గుతారు. అలాగే కణితి వల్ల పొట్టపై ఒత్తిడి పెరిగి త్వరగా కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీని వల్ల ఆహారం తీసుకోవడం తగ్గుతుంది. డయాబెటిస్ రావడం మీ కుటుంబంలో ఎవరికీ డయాబెటిస్ లేకపోయినా.. మీకు ఒక్కసారిగా డయాబెటిస్ వస్తే అది ఈ వ్యాధికి ఒక సంకేతం కావచ్చు. కణితి కారణంగా ప్యాంక్రియాస్‌లోని ఇన్సులిన్ తయారు చేసే కణాలు దెబ్బతింటాయి. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.

మామూలుగా అలసట చాలా కారణాల వల్ల వస్తుంది. కానీ బరువు తగ్గడం, కడుపు నొప్పి, ముదురు మూత్రం లాంటి లక్షణాలతో పాటు తీవ్రమైన అలసట ఉంటే ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌ను నిర్లక్ష్యం చేయకూడదు. ఎంత బాగా నిద్రపోయినా అలసటగా అనిపిస్తే ఇది గమనించాల్సిన లక్షణం.




## భారత్‌లో ఈ 4 లగ్జరీ రైళ్ల గురించి తెలుసా?

**మీ జీవితంలో ఇందులో ఒక్కసారైనా ప్రయాణించండి!**



రైలు ప్రయాణం కేవలం ఒక ప్రయాణం కాదు.. ఒక అనుభవం. ఒక నగరం నుండి మరొక నగరానికి ప్రయాణించడానికి రైలు ప్రయాణం అత్యంత సౌకర్యవంతమైన, అనుకూలమైన మార్గంగా పరిగణించబడుతుంది. భారతదేశంలో రైళ్లను ఎక్కువగా ఉపయోగిస్తారు. గూడ్స్ రైళ్లు, ప్యాసింజర్ రైళ్లు సహా ఇక్కడ దాదాపు 22,593 రైళ్లు నడపడానికి ఇదే కారణం. అయితే, సాధారణంగా మీరు ప్రయాణించే రైళ్లు రద్దీగా ఉండే కోచ్‌లతో నిండి ఉంటాయి. టీ, వాటర్ బాటిళ్ల కోసం సేల్స్‌మెన్ పిలిచే శబ్దం వినిపిస్తుంది.

కానీ భారతదేశంలో కొన్ని లగ్జరీ రైళ్లు వేరే అనుభవాన్ని ఇస్తాయని మీకు తెలుసా..? మీరు ఈ రైళ్లలో కూర్చున్నప్పుడు మీరు రైలులో ప్రయాణిస్తున్నారని కూడా మీరు గ్రహించలేరు. ఈ రైళ్ల లోపల మాత్రమే కాకుండా కిటికీ వెలుపల కూడా మీరు విలాసవంతమైన దృశ్యాన్ని చూస్తారు. జీవితంలో కనీసం ఒక్కసారైనా అనుభవించాల్సిన 4 అత్యంత విలాసవంతమైన రైళ్ల గురించి తెలుసుకుందాం.

**మహారాజాస్ ఎక్స్‌ప్రెస్ హెరిటేజ్ ఆఫ్ ఇండియా:** మహారాజా ఎక్స్‌ప్రెస్‌ను ఓరియెంట్స్ ఓరియంట్ ఎక్స్‌ప్రెస్ అని కూడా పిలుస్తారు. ఈ రైలు లగ్జరీ రైళ్ల జాబితాలో అగ్రస్థానంలో ఉంది. ఇది 2010 సంవత్సరంలో ప్రారంభించబడింది. ముంబై నుండి ప్రారంభమై మహారాజా ఎక్స్‌ప్రెస్ రాజస్థాన్ గుండా అనేక మార్గాల దృశ్యాన్ని మీకు చూపుతుంది. ఇది ఉదయపూర్, జోధ్‌పూర్, జైపూర్ వీక్షణ అనుభవాన్ని మీకు అందిస్తుంది. దీనికి 84 సీట్లు మాత్రమే ఉంటాయి. ఇందులో డీలక్స్ క్యాబిన్‌లు, జూనియర్ సూట్‌లు, సూట్‌లు, ప్రెసిడెన్షియల్ సూట్ వంటి అనేక లగ్జరీ క్యాబిన్‌లు ఉన్నాయి. ఇవి మిమ్మల్ని ప్యాలెస్ లాగా భావిస్తాయి. దీని టికెట్ ధర రూ. 3 లక్షల నుండి రూ. 20 లక్షల వరకు ఉంటుంది.

**రాజ అనుభూతి**

ఈ లగ్జరీ రైలు రాజస్థాన్ లోని అందమైన దృశ్యాలను మీకు అందిస్తుంది. దీనిని 1982 సంవత్సరంలో ప్రారంభించారు. ఆ సమయంలో రాజులు, ధనవంతులు ఈ రైలులో ప్రయాణించేవారు. ఈ రైలు సెప్టెంబర్ నుండి ఏప్రిల్ వరకు 8 పగళ్లు, 7 రాత్రులు మాత్రమే నడుస్తుంది. దీనికి 14 కోచ్‌లు ఉన్నాయి. ఇక్కడ ప్రయాణికులు కూర్చుని రాజస్థాన్ అందమైన దృశ్యాలను చూడవచ్చు. ఈ రైలులో మీకు ఎయిర్ కండిషనింగ్, అటాచ్డ్ బాత్రూమ్, కూడా అందుబాటులో ఉన్నాయి. ఇందులో ఇద్దరు వ్యక్తులకు 5 లక్షల వరకు టికెట్ ధర ఉంటుంది.

దక్కన్ ఒడిస్సీ అత్యంత ఖరీదైనది:

ఈ రైలు ప్యాలెస్ ఆన్ వీల్స్ నుండి ప్రేరణ పొంది ప్రారంభించారు. అయితే, ఈ రైలు అత్యంత ఖరీదైన రైళ్లలో ఒకటి. ఈ రైలులో ఒక రాత్రి గడపడానికి ఛార్జీ 10 లక్షలకు పైగా ఉంటుంది. దీనిని 2004 సంవత్సరంలో మాజీ అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రారంభించారు. ఇది ముంబై నుండి నడుస్తుంది. అలాగే క్యూ టెంపుల్ నుండి అజంతా, ఎల్లోరా వరకు అందమైన దృశ్యాలను చూడవచ్చు. దీనికి 21 కోచ్‌లు ఉన్నాయి. దీనిలో 88 మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చు. దీనిని చాలా రాజ పద్ధతిలో రూపొందించారు. దీనిలో కూర్చోవడం భిన్నమైన అనుభూతిని ఇస్తుంది.

ది గోల్డెన్ చారియట్‌లో విలాసవంతమైన అనుభూతిని ఆస్వాదించండి:

ఈ రైలు కర్నాటక నుండి బయలుదేరి గోవా, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరిలను సందర్శించవచ్చు. దీనిని కర్ణాటక రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్వహిస్తుంది. దీనిలో 44 క్యాబిన్లతో 18 రంగురంగుల కోచ్‌లు ఉన్నాయి. ఈ రైలు లోపల మీరు ఒక రెస్టారెంట్, బార్, జిమ్, స్పా, కాన్ఫరెన్స్ రూమ్, ఇంటర్నెట్ యాక్సెస్, ఒక టీవీ కూడా ఉంటుంది. రైలు అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. ఈ రైలు ఛార్జీ వ్యక్తికి రూ. 4 లక్షల 15 వేలు.

**నగదు చెల్లించి కారు కొనడం మంచిదా?**

# లేక రుణం తీసుకోవడం మంచిదా?



కారు కొనే సమయంలో మొత్తం మొత్తాన్ని నగదు రూపంలో చెల్లించడం మంచిదా లేక రుణం మీద కొనడం మంచిదా అని ప్రజలు తరచుగా ఆలోచిస్తారు. నగదు రూపంలో చెల్లించడం ద్వారా వడ్డీ వంటి ఇబ్బందులు తొలగిపోతాయని అనుకుంటారు. కాని సరైన వ్యూహంతో రుణం తీసుకోవడం కూడా దీర్ఘకాలంలో మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఓ నిర్వాహకురాలు విజయ్ మహేశ్వరి లింక్డ్‌ఇన్‌లో ఒక కేస్ స్టడీని పంచుకున్నారు. దీనిలో మీ దగ్గర రూ. 20 లక్షల నగదు ఉందని, రూ. 20 లక్షల విలువైన కారు కొనాలనుకుంటున్నారని భావిస్తుంటారు. ఇప్పుడు మీకు రెండు ఎంపికలు ఉన్నాయి. ముందుగా నగదు చెల్లింపు చేయండి లేదా డౌన్ పేమెంట్ చేయడం ద్వారా కారు రుణం తీసుకోండి.

**నగదు చెల్లింపు విషయంలో ఏమి జరుగుతుంది?**

మీరు మొదటి ఎంపికను ఎంచుకుంటే మీరు ఒకేసారి రూ. 20 లక్షలు చెల్లించి కారు కొంటారు. ఇందులో కారు మీ ఇంటికి వస్తుంది. కానీ బ్యాంకు ఖాతా పూర్తిగా ఖాళీ అవుతుంది. అయితే వడ్డీ, ఒత్తిడి నుండి మీకు పూర్తి ఉపశమనం లభిస్తుంది. ఇలా చేతిలో డబ్బు ఉండకుండా మొత్తం ఖాళీ అవుతుంది. మీకు ఉన్న రెండవ ఎంపిక కారు రుణం. మీరు రూ. 5 లక్షల డౌన్ పేమెంట్ చేసి మిగిలిన రూ. 15 లక్షలతో కారు రుణం తీసుకున్నారని అనుకుందాం. దీనిలో వడ్డీ రేటు 9%, రుణ వ్యవధి 5 ??సంవత్సరాలు. ఇప్పుడు మీ వద్ద ఉన్న రూ. 15 లక్షల నగదును సగటున 11% రాబడినిచ్చే సురక్షితమైన లేదా మధ్యస్థ రిస్క్ మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టండి.

**ఫలితం ఏమిటి?**

రూ. 15 లక్షల కారు రుణంపై మీరు 5 సంవత్సరాలలో దాదాపు రూ. 3.6 లక్షల అదనపు వడ్డీని చెల్లిస్తారు. అంటే కారు ధర రుణం, వడ్డీతో కలిపి రూ. 23.6 లక్షలకు చేరుకుంటుంది. మరోవైపు ఒకరు మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టి సగటున 11% వార్షిక రాబడిని పొందినట్లయితే ఈ మొత్తం 5 సంవత్సరాలలో దాదాపు రూ. 25.8 లక్షలకు పెరుగుతుంది. అంటే ఈ పెట్టుబడి దాదాపు రూ. 10.8 లక్షల లాభాన్ని ఆర్జించింది. రుణంపై చెల్లించిన రూ. 3.6 లక్షల వడ్డీని తీసివేసినప్పటికీ నికర లాభం రూ. 7.2 లక్షలుగానే ఉంది.

**ఈ పద్ధతి ఎందుకు ప్రయోజనకరంగా ఉంది?**

కారు ధర చెల్లించిన తర్వాత కూడా పెట్టుబడి నుండి వచ్చే లాభం రుణ ఖర్చును కవర్ చేస్తుంది. అలాగే పెట్టుబడిదారుడికి అదనపు ఆదాయం మిగిలి ఉంటుంది. వాయిదాలతో పాటు అసలు మొత్తాన్ని కూడా తిరిగి చెల్లిస్తారు కాబట్టి రుణ వడ్డీ రేటు ప్రతి సంవత్సరం తగ్గుతుందని నిపుణులు అంటున్నారు. మరోవైపు కాంపౌండింగ్ కారణంగా పెట్టుబడి నిరంతరం పెరుగుతుంది. అంటే అసలు మొత్తంపైనే కాకుండా గతంలో సంపాదించిన లాభాలపై కూడా రాబడి లభిస్తుంది.

# మీ పిల్లల భవిష్యత్తు కోసం అద్భుతమైన స్కీమ్



భారతదేశంలో పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలు సురక్షితమైన పొదుపు పథకాలు. ప్రతి నెలా కొంత మొత్తాన్ని ఆదా చేయడం ద్వారా ఇది దీర్ఘకాలిక భద్రతను అందిస్తుంది. మంచి పోస్ట్ ఆఫీస్ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మీ పిల్లల భవిష్యత్తు కోసం రూ. 15 లక్షల నిధిని సృష్టించవచ్చు. ఈ మొత్తం భవిష్యత్తులో వారి విద్యా ఖర్చులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది సురక్షితమైనది మాత్రమే కాదు. ఇది పన్ను రహితమైనది కూడా. పెట్టుబడి పెట్టే మొత్తానికి వార్షిక వడ్డీ కూడా లభిస్తుంది.

**ప్రావిడెంట్ ఫండ్:**

దీర్ఘకాలిక పెట్టుబడికి ప్రావిడెంట్ ఫండ్ పథకం నమ్మదగిన ఎంపిక. ఇది సురక్షితమైనది మాత్రమే కాదు. మంచి రాబడిని కూడా ఇస్తుంది. ఈ పథకంలో మీరు సంవత్సరానికి కనీసం రూ. 500 నుండి గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఈ పథకంలో మొత్తం 15 సంవత్సరాలు పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఈ పథకంలో 15 సంవత్సరాలు పెట్టుబడి పెడితే చివరికి మీకు పెద్ద మొత్తం లభిస్తుంది. పిల్లల ఉన్నత విద్య వంటి అవసరాలకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుతం ఈ పథకం సంవత్సరానికి 7.1 శాతం వడ్డీని అందిస్తోంది. ఈ పథకం అదనపు ప్రత్యేక లక్షణం ఏమిటంటే ఇది పన్ను రహితమైనది. మీరు ఈ పథకంలో నెలకు రూ. 2,100 పెట్టుబడి పెడితే మీరు సంవత్సరానికి రూ. 25,200 పెట్టుబడి పెడతారు. మీరు ఈ మొత్తాన్ని పెట్టుబడి పెట్టడం కొనసాగిస్తే 15 సంవత్సరాలలో మొత్తం డిపాజిట్ మొత్తం రూ. 3.75 లక్షలు అవుతుంది. మీరు వార్షిక వడ్డీని 7.1 శాతంగా లెక్కిస్తే చివరకు మీకు మొత్తం రూ. 6.78 లక్షలు లభిస్తాయి. మీ పిల్లలు కళాశాలలో చేరినప్పుడు ఇది చాలా సహాయపడుతుంది.

**తక్కువ ప్రమాదం:**

ప్రావిడెంట్ ఫండ్ పథకం అనేది ప్రభుత్వం నిర్వహించే పథకం. అందుకే దీనిలో పెట్టుబడి పెట్టడం పూర్తిగా సురక్షితం. బ్యాంకులా కాకుండా, మీ పెట్టుబడులు మార్కెట్ హెచ్చుతగ్గుల వల్ల ప్రభావితం కావు. దీనిలో వచ్చే వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం రెండూ ఆదాయపు పన్ను నుండి పూర్తిగా మినహాయించబడ్డాయి. ఇది పొదుపు పరంగా వ్యక్తికి రెట్టింపు ప్రయోజనం లాంటిది. ఒక వైపు సాధారణ పొదుపుల నుండి పెద్ద నిధి సృష్టించబడుతుంది. మరోవైపు పన్ను ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

**ఈ ప్లాన్ ఎందుకు ఉత్తమ ఎంపిక?**

మీ బిడ్డ పుట్టిన వెంటనే మీరు పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే వారు కళాశాలకు వెళ్లే సమయానికి సరిగ్గా 15 సంవత్సరాలలో మీ చేతుల్లో డబ్బు ఉంటుంది. మీరు వారి కళాశాల ఫీజులను చెల్లించడానికి దీన్ని ఉపయోగించవచ్చు. అలాగే ఈ పథకం స్థిరమైన వడ్డీ రేటును అందిస్తుంది. పెట్టుబడి చాలా సురక్షితం. ఇది పన్ను మినహాయింపును కూడా అందిస్తుంది. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టే వ్యక్తి పెద్ద లాభం పొందవచ్చు.

## భగ్గుమంటున్న బంగారం ధర..
## తులంపై భారీగా పెరిగిన పసిడి!



దేశంలో బంగారం, వెండి ధరలు భగ్గుమంటున్నాయి. రోజురోజుకు దూసుకుపోతున్నాయి. తగ్గినట్లే తగ్గి భారీగా పెరుగుతోంది. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి ప్రత్యేక స్థానముంది. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యలలో బంగారం షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతుంటాయి. నిన్న ఉదయంతో పోల్చుకుంటే ఈ రోజు అంటే ఆగస్ట్ 31న తులంపై భారీగా పెరిగింది. ఏకంగా 1640 రూపాయలకుపైగా ఎగబాకింది. ప్రస్తుతం దేశంలో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. ఇంకో విషయం ఏంటంటే ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 96,200 ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,05,100 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 96,350 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 96,200 ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 96,200 ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 96,200 ఉంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 96,200 ఉంది. ఇక వెండి ధర కిలోకు రూ. 1,21,000 ఉంది. ఇక హైదరాబాద్, కేరళ, చెన్నై రాష్ట్రాలలో మాత్రం కిలోకు రూ. 1,31,000 ఉంది. ఇంటే ఇతర రాష్ట్రాలకంటే 10 వేల రూపాయలు ఎక్కువగా ఉంది. బులియన్ మార్కెట్ నిపుణుల ప్రకారం.. బంగారం ధరల పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి పెరగడం, డాలర్ విలువలో మార్పులు రావడం, అంతర్జాతీయ మార్కెట్లో బంగారం డిమాండ్ అధికంగా ఉండటం ఇవన్నీ ప్రధాన కారణాలు అని చెబుతున్నారు. అంతేకాదు ద్రవ్యోల్బణం పెరిగిన సందర్భాల్లో చాలా మంది పెట్టుబడిదారులు బంగారం వైపు మళ్లడం వల్ల ధరలు ఇంకా ఎగబాకుతున్నాయి. ఇక రానున్న పండుగ సీజన్‌లో భారత్‌లో బంగారం డిమాండ్ మరింత పెరుగుతుందని అంచనా.

## ఈ ఆరు యాప్స్
## మీ స్మార్ట్‌ఫోన్‌లో ఉండాల్సిందే

ఈ రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మారిపోయింది. ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం అనేక ఉపయోగకరమైన యాప్‌లను కూడా ప్రారంభించింది. ఇవి మీ సమయాన్ని ఆదా చేయడమే కాకుండా పేపర్‌లెస్ ఇబ్బందు లను కూడా తొలగిస్తాయి. మీ ఫోన్‌లో ఖచ్చి తంగా ఉండవలసిన 6 ప్రభుత్వ యాప్‌ల గురించి తెలుసుకుందాం.

1. **డిజిలాకర్:** డిజిలాకర్ అనేది వర్చువల్ లాకర్. దీన్ని ఉపయోగించి, మీరు మీ పత్రాలను ఆన్‌లైన్‌లో స్టోర్ చేసుకోవచ్చు. ఆధార్, పాన్, మార్క్‌షీట్, జనన ధృవీకరణ పత్రం మొదలైన వాటితో సహా ఏదైనా ప్రభుత్వ ధృవీకరణ పత్రాన్ని దీనిలో నిల్వ చేయవచ్చు. డిజిలాకర్ ఖాతాను తెరవడా నికి మీకు ఆధార్ కార్డు ఉండాలి.

2. **రైల్‌వన్:** ఇండియన్ రైల్వేస్ జూలై 1, 2025న తన సూపర్ యాప్‌ను ప్రారం భించింది. ఈ సూపర్ యాప్ పేరు రైల్‌వన్ యాప్. దీనిని ఆండ్రాయిడ్ ప్లేస్టోర్, యాప్ స్టోర్ ప్లాట్‌ఫామ్‌ల నుండి డౌన్‌లోడ్ చేసుకో వచ్చు.

## గణపతి మండపాలలో కార్పొరేటర్ ప్రత్యేకపూజలు



**అల్వాల్, ఆగస్టు 31(నినాదం) :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని లక్ష్మీ ఎంక్లేవ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో నిత్యపూజలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీ ఎన్ క్లేవ్ లో వినాయకునికి మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిని కాలనీ సభ్యులు శాలువాతో సత్కరించారు.అనంతరం స్వరాంజలి డాన్స్ అకాడమీ ఆధ్వర్యం లో భరతనాట్య ప్రదర్శన నిర్వహించారు.చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలో కుమారి వర్షా చేసిన కూచిపూడి నృత్యం చూపరులను ఎంతో ప్రత్యేక ఆకర్షణగా ఆహుతులను ఆకట్టుకుంది.ప్రదర్శన అనంతరం నృత్యకారులను కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాజేష్,కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి. సర్పంలు. విష్ణు వర్ధన్ రెడ్డి. కాలనీవాసులు పాల్గొన్నారు.

## గణపతికి నార్ల సురేష్ ప్రత్యేకపూజలు



**అల్వాల్, ఆగస్టు 31(నినాదం) :** నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగాగణనాధుని దర్శించుకున్న డాక్టర్ నార్ల సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. డాక్టర్ నార్ల సురేష్ మాట్లాడుతూ బొల్లారం వాడవాడలో వినాయక మండపాలో భక్తులందరూ గణపతి మండపం లో సత్యనారాయణ స్వామి వ్రతాలు. గణపతి హోమం. భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. గౌరవ డాక్టరేట్ గ్రహీత బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు నర్ల సురేష్ మాట్లాడుతూ పార్వతీ నందనుడైన గణేశుడు ప్రకృతి ప్రియుడు ఆయన ప్రకృతికి ఆది నాయకుడు వర్షాకాలంలో వ్యవసాయపు పనులు ముమ్మరముగా ఉండే వర్షాకాలంలో వినాయక చవితి పండుగ వస్తుంది పిల్లలు పెద్దలు ఉత్సాహంతో ఐక్యమత్యంతో చేసుకునే పండుగ ఆధ్యాత్మికత పెరిగి ధర్మం వైపు జీవితం సాగిస్తారన్నారు.సమాజం సస్యశ్యామలంగా విరాజిల్లుతుందని తక్కువగా ఆడంబరాలు ఎక్కువగా భక్తి తో చేసే పూజలు అంటే స్వామికి ఎంతో ప్రీతికరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, డప్పు రాజు, రామ్, జితేందర్ ,వెంకటేష్ ,శ్రవణ్, నర్సింగ్, రవి, ధనరాజ్ పాల్గొన్నారు.

## గంగమ్మఒడికి గణనాథుడు

**అల్వాల్, ఆగస్టు 31(నినాదం) :** గణపతి నవరాత్రుల ఉత్సవంలో భాగంగా భారతి నగర్. శ్రీరాం నగర్ కాలనీలో భారతి నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు 12వ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గణపతి కి అసోసియేషన్ సభ్యులతోపాట కాలనీవాసులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన్ని కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు కాలనీ వాసులో పెద్దలు చిన్నలు అందరూ సంస్కృతిక సాంప్రదాయాల నృత్యాల ప్రదేశిస్తూ గంగమ్మ ఒడికి తరలించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల లోకేష్, ఆర్యన్, రిష్విక్, రైనేష్, తదితరులు పాల్గొన్నారు.



### గణపతి నవరాత్రోత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్

**నాచారం, ఆగస్ట్ 31 (నినాదం) :** గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా నాగలక్ష్మి నగర్ కాలనీ, మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ లక్ష్మి నగర్ కాలనీ, ఓల్డ్ మల్లాపూర్, ఎస్సీ బస్తీ, మర్రిగూడెం, మల్లాపూర్ మెయిన్ రోడ్ ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.



# మొక్కలు నాటండి బహుమతులు గెలుచుకోండి

**క్రాంతి కీన్ ఫౌండేషన్ దమ్మాయిగూడ**



**జవహర్‌నగర్, ఆగస్టు 31 (నినాదం):** మొక్కలు నాటండి విరివిగా బహుమతులు గెల్చుకోండి అని క్రాంతి కీన్ ఫౌండేషన్ దమ్మాయిగూడ సభ్యులు తెలిపారు. ఆదివారం క్రాంతి కీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "మొక్కలు నాటు గిఫ్ట్ పట్టు" అనే కార్యక్రమంలో భాగంగా దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు 1000 మందికి పైగా మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమానికి స్పందించిన ప్రజలు మొక్కలు నాటి సెల్ఫీ పంపిన ప్రతి పదిమందిలో ఒకరిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి విజేతలకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజేతలు మాట్లాడుతూ క్రాంతి కీన్ ఫౌండేషన్ వారు ఎలాంటి లాభా పేక్ష లేకుండా సొంత ఖర్చులతో కేవలం పర్యావరణ పరిరక్షణ కోసం పిల్లల భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేస్తూ వేలాది మొక్కలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా క్రాంతి కీన్ ప్రిన్సిపాల్ కళ్యాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఒక మొక్క నాటాలని మన భావి తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని పిల్లలకు ప్రకృతిపై అవగాహన కొరకు ఈ కార్యక్రమాన్ని పూర్తిగా పిల్లలతోనే నిర్వహించామని తెలిపారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉచిత మట్టి వినాయక విగ్రహాలతో పాటు మొక్కలను కూడా పంపిణీ చేశారు." మొక్కలు నాటండి గణపతిని పూజించండి" అనే అద్భుతమైన నినాదాన్ని క్రాంతి కీన్ ఫౌండేషన్ ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాంతికి స్కూల్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఫౌండేషన్ డైరెక్టర్ పి ఎస్ ఆర్ క్రాంతి, లావణ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, ఫౌండేషన్ సభ్యులు, సంతోష్, కవిత, సంధ్య, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**రాష్ట్ర ప్రభుత్వ రిటైడ్ ఉద్యోగుల సంఘం**

**మల్కాజిగిరి నూతన కార్యవర్గం నాయకుల ప్రకటన**



**మేడ్చల్ మల్కాజిగిరి,ఆగస్టు31,(నినాదం):** తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మల్కాజిగిరి నూతన కార్యవర్గం ఎన్నికను ప్రకటించారు. హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయం నుండి ఎన్నికల అధికారి పరిశీలకుడు, రాష్ట్ర కార్యదర్శి వెంకయ్య సమక్షంలో ఆగస్టు 31 న ప్రభుత్వ "డైట్" జిల్లా విద్యా శిక్షణా సంస్థలో ఎన్నికలు జరిగాయి. కొత్తగా ఎన్నికైన వ్యక్తులు 2025-2028 వరకు సేవలందిస్తారు. వివిధ పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు భూషపాక పెంటయ్య అధ్యక్షుడుగా కస్తూరి రవీందర్ ప్రధాన కార్యదర్శిగా, పి. గోపాల్ రెడ్డి - ఆర్థిక కార్యదర్శి, ఆర్. లోకనాథం అసోసియేట్ అధ్యక్షుడు, వి. వెంకటేశ్వర్లు, శశికళ ఉపాధ్యక్షులు, వి. పాండురంగం సంయుక్త కార్యదర్శి, డి. మురళీమోహన్ - ఆర్గనైజింగ్ కార్యదర్శి, టి. గణేష్ రాజ్ ప్రచార కార్యదర్శి, వై. వెంకట నరసయ్య జిల్లా కౌన్సిలర్‌లు ఎ. రాజ్ మోహన్, ఎస్. ప్రతాప్ రెడ్డి, ఎం. రాజకిషన్ రావ్, జిల్లా కౌన్సిలర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు పెంటయ్య, రవీందర్ ఈ సందర్భంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయగలమన్నారు. ఎన్నికల అధికారి వెంకయ్య నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అభినందించారు.

# వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి





**గల్లీకా గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం**

**ప్రత్యేకపూజలు నిర్వహించిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్**

**జవహర్‌నగర్, ఆగస్టు 31 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్ గాంధీనగర్ "గల్లీ కా గణేష్ యూత్ అసోసియేషన్" ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాత శ్రీకాంత్ రెడ్డి మధు గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ హాజరై గణేశు నికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఆదిదేవుడు విఘ్న వినాయకుడు చల్లని దీవెనలు ఇచ్చే బొజ్జ గణపయ్యను పూజించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, ఆ గణేష్ ని ఆశీస్సులు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆ విగ్నేష్ ని కోరుకున్నట్టు తెలిపారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానమే గొప్పదని అన్నం పరబ్రహ్మ స్వరూపమని గల్లికా గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యుల సహకారం వారి సమైక్యత గొప్పదని వారు ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తద్వారా సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం కాలనీ ప్రజలే కాకుండా డివిజన్లోని ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాత శ్రీకాంత్ రెడ్డి, మధు గౌడ్, నాయకం భాస్కర్ పటేల్, అసోసియేటెడ్ మెంబర్స్ నవీన్, సాయి, రాఘవేంద్ర ,వినోద్, అరుణ్, ప్రణయ్ పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో గణనాథుడి నిమజ్జనం

**చేవెళ్ళ ఆగస్టు 31( నినాదం):** చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి నివాసంలో గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఆదివారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కలిసి గణపతి విగ్రహాన్ని శోభాయాత్రగా తీసుకువెళ్లారు. భక్తి శ్రద్ధలతో వెంకటేశ్వర పుష్కరిణిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పరిసర ప్రాంత ప్రజలు దర్శనార్థం విచ్చేసి గణనాథుడి కరుణ ప్రసాదం అందుకున్నారు.



## గణేష్ మండపాలలో ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు



**అల్వాల్, ఆగస్టు 31(నినాదం) :** వినాయక నవరాత్రులలో భాగంగా మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ సర్కిల్ లోని మచ్చ బొల్లారం, అల్వాల్, వెంకటాపురం డివిజన్‌లోని పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా ఆ గణనాథుని ఆశీస్సులు పొందుతూ, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డివిజన్ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, శ్రీమతి సబిత అనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, లక్ష్మీ రమేష్, జెపిసి వెంకన్న, లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్, శ్రీనివాసులు, ఢిల్లీ పరమేష్, శరణగిరి, అరవింద్, ప్రభాకర్, సురేష్,, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. మండపాలు ఏర్పాటు చేసిన యువత సంఘాల సభ్యులు, భక్తులు. పెద్దలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువతలో ఉత్సాహాన్ని అభినందిస్తూ, అందరి సమష్టి సహకారంతో సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## నవరాత్రోత్సవాల సందర్భంగా అన్నదానం



**మహేశ్వరం ఆగస్టు 31 (నినాదం):** ఛత్రినాకలోని మిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో 58వ వార్షిక గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం గణపతి హోమం, అర్చన, మహా హారతి, అన్నప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. అన్న ప్రసాద కారిక్రమానికి సహకరించిన టి.రవి కిరణ్ దంపతులను ఈ సందర్భంగా శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటి ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్, ప్రతినిధులు బి.వరుణ్ కుమార్, టి.రవి కిరణ్, బి.నితిన్ చారి, సి.రఘు, విఘ్నేశ్వర్, కోటేష్, సుశ్రీత్, కరణ్ కుమార్, కె .సరోజ్, వినయ్, బి.కార్తీక్ చారి, మధుసూదన్, బి.వినీత్, సీ.సుధాకర్, ఏం.రాహుల్, ముకేష్, సంతోష్, భారత్, సాయి ఇతర సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. దాదాపు 800 అన్న ప్రసాదంలో పాల్గొన్నారు.

## భక్తులతో రద్దీగా మారిన గణేష్ గడ్డ

**5వ రోజు రుద్రాక్షేశ్వరుడిగా దర్శనమిచ్చిన సిద్ధి వినాయకుడు**



**జిన్నారం/పటాన్‌చెరు, ఆగస్టు 31 (నినాదం):** గణేష్ నవరాత్రులు ఒకవైపు ఆదివారం సెలవు దినం కావడంతో గణేష్ గడ్డ సిద్ధి వినాయక స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. 5రోజు ప్రత్యేక పూజలు,గణపతి హోమం అనంతరం స్వామి వారిని రుద్రాక్షేశ్వరుడిగా అలంకరించారు. అన్నదాన కార్యక్రమంతో పాటు,సంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులు చేసిన నాట్యం,భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అయితే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ప్రత్యేక వేదిక లేని లోటు స్పష్టంగా కనిపించింది. కళా ప్రదర్శనలు నిర్వహించుకోవడానికి శాశ్వతంగా మిని ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం ఏర్పాటు చేస్తే బాగుంటుందని భక్తులు అభిప్రాయపడ్డారు.

# రైతు బజార్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి డిమాండ్**



**చేవెళ్ళ ఆగస్టు 31(నినాదం):** రైతు బజార్లో చిరు వ్యాపారులకు కనీస సదుపాయాలు కల్పించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని రైతు బజార్ ను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి సందర్శించారు. రైతు బజారు లో చిరు వ్యాపారుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని బస్టాండ్ దగ్గర హైదరాబాద్ బీజాపూర్ రహదారికి ఇరువైపులా చిన్నచిన్న షాపులు వేసుకొని కూరగాయలు పండ్లు పువ్వులు రోజువారీగా కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారులను ట్రాఫిక్ సమస్య కారణంగా మున్సిపల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చిరు వ్యాపారస్తుల డబ్బాలను షాపులను తొలగించి రైతు బజార్ కు తరలించారు కానీ రైతుబజార్ లో మంచినీటి సౌకర్యం బాత్రూమ్స్ కరెంటు వీధిలైట్లు ఎలాంటి మౌలిక సదుపాయాలు లేక చిరు వ్యాపారులు ప్రతిరోజు చాలా ఇబ్బంది పడుతున్నారని సాయంత్రం ఆరు దాటితే కారు చీకట్లో వ్యాపారం ఎలా సాగుతుందని కూరగాయలు పూలు పండ్లు కొనుక్కోవడానికి అక్కడికి రావడానికి చీకటిలో ప్రజలు భయపడుతున్నారని ప్రభుత్వము అధికారులు వెంటనే స్పందించి రైతు బజార్లో ఉన్నటువంటి చిరు వ్యాపారులకు వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని లేనిచో చిరు వ్యాపారులతో రైతులతో పార్టీ శ్రేణులతో కలిసి హైదరాబాద్ బీజాపూర్ హైవే పైన పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని ప్రభుత్వానికి అధికారులకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ ఫోర్ట్ కల్చరల్ అసోసియేషన్ కాలనీలో అన్నప్రసాదం






**కీసర, ఆగస్టు 31, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపల్ సమీపంలో ఉన్నా రాంపల్లి ఒకటో వార్డు రాయల్ ఫోర్ట్ కల్చరల్ అసోసియేషన్ కాలనీలో వినాయకచవితి 5వ రోజు సందర్భంగా రాయల్ ఫోర్ట్ కల్చరల్ అసోసియేషన్ కమిటీ హాల్లో మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కీసర సీఐ ఆంజనేయులు, ఎస్సై హరిప్రసాద్, లక్ష్మణ్ ఆహ్వానించి సాలువాతో సత్కరించారు. అనంతరం తమ చేతులు మీదుగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ దైవ కార్యక్రమానికి ముఖ్యముగా డాక్టర్ ప్రదీప్ తమకు ఆహ్వానించినందుకు కమిటీ వాసులకు, కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల్ ఫోర్ట్ కల్చరల్ అసోసియేషన్ కాలనీ మెంబర్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, ప్రెసిడెంట్ ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రెటరీ డాక్టర్ పరమేశ్వర్, స్పోర్ట్స్ కల్చర్ సెక్రటరీ డాక్టర్ ప్రదీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గణేష్ కమిటీ ఇంచార్జ్ సురేష్, జయప్రకాష్ శర్మ , ట్రెజరర్ నాగార్జున రెడ్డి, సెక్రటరీ రామకృష్ణ చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ప్రసన్నకుమార్, ఎస్ దినేష్ కుమార్, మహేందర్ రెడ్డి, కిషోర్, నాగేంద్ర రెడ్డి, చంద్రశేఖర్, చంద్రారెడ్డి, మహిళలు, కాలనీవాసులు, పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం

**వినాయకుడికి ప్రత్యేకపూజలు నిర్వహించిన 'అడ్వకేట్ తాజుద్దీన్'**

**వెల్లివిరిసిన మతసామరస్యం**

**లడ్డు వేలంలో రూ.1 లక్ష 26 వేలకు కైవసం చేసుకున్న 'టీం మిత్ర' సభ్యులు**



**చేవెళ్ల ఆగస్టు 31(నినాదం):** చేవెళ్ల కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల భాగంగా కోర్టు ఆవరణలో నెలకొల్పిన గణనాథుడి ఐదవ రోజు నిమజ్జనం సందర్భంగా శంకర్ పల్లి మండల పరిధి హుస్సేన్ పూర్ గ్రామానికి చెందిన సీనియర్ అడ్వకేట్ మహమ్మద్ తాజుద్దీన్ విఘ్నేశ్వరుడికి న్యాయవాదులతో కలిసి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా తాజుద్దీన్ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కుల, మత, బేదాలను అధిగమించి సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందించాలా కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప విషయం అని న్యాయవాదులు కొనియాడారు. అనంతరం గణపతి దివ్య ప్రసాదం లడ్డూ పోటా పోటీగా సాగిన వేలంపాటలో 'టీం మిత్ర' సభ్యులు రూ.1లక్ష, 26 వేల కు కైవసం చేసుకున్నారు. భక్తి పారవర్షంతో శోభాయాత్ర ప్రారంభమై, చేవెళ్ల పట్టణంలోని వెంకటేశ్వర పుష్కరిణి లో గణపతిని నిమజ్జనం చేశారు. న్యాయవాదులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గణేష్ మహారాజ్ కీ జై, గణపతి బొప్పా మోరియా, ఆదా లడ్డు చోరియ అనే నినాదాలతో ఉత్సవాన్ని మరింత హర్షభరితం కనబరిచారు.

# 42% బిల్లు అభినందనీయం

**• బిసి సంఘం నాయకులు**



**కొడంగల్, ఆగష్టు,31(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తూ శాసనసభ లో తీర్మానం చేయడం అభినందనీయమని కొడంగల్ తాలూకా బిసి సంఘం నాయకులు అన్నారు. కొడంగల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42% రిజర్వేషన్లు అమలు చేయడం పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చొరవతీసుకుని 42% బిల్లును పార్లమెంటులో ఆమోదిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు నర్సప్ప, యాదగిరి పటేల్, మన్నె బస్వరాజు యాదవ్, వడ్డె భీమరాజు, మల్కయ్య, చంద్రశేఖర్ గౌడ్,నాగప్ప ముదిరాజ్ పాల్గొన్నారు.

## మత సామరస్యాన్ని చాటిన, అబ్దుల్ అజీజ్ (లియాఖత్)

**• వినాయక ఉత్సవంలో అన్నదానం చేసిన ముస్లిం నేత**



**చేవెళ్ళ ఆగస్టు 31(నినాదం):** వినాయక ఉత్సవాలలో భాగంగా అన్నదానం చేసి మతసామరస్యాన్ని చాటుకున్నాడు ఒక ముస్లిం యువకుడు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సిపిఐ కాలనీలో వినాయక వినాయకుడు ఐదు రోజులు ప్రత్యేక పూజలు అందుకున్నాడు. ఈ నేపథ్యంలో చేవెళ్ల మైనార్టీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్ (లియాకత్) అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మతసామరస్యానికి ప్రత్యేకగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవర సమతా వెంకటరెడ్డి, చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, డి ఐ ఉపేందర్, ఎస్ఐలు సంతోష్ రెడ్డి, శిరీష, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ, సిపిఐ నాయకులు రామస్వామి, ప్రభు లింగం, సత్తిరెడ్డి, సత్యనారా యణ, మంజుల, వార్డు సభ్యులు మల్గారి మల్ రెడ్డి, అత్తెలి రవీందర్ రెడ్డి, దుర్గాప్రసాద్, బాలయ్య, బ్యాగరి శ్రీనివాస్, పొట్ట ప్రశాంత్, రవీందర్, కాలనీ యూత్ నాయకులు బాబురావు, మహేష్, భాను ప్రకాష్, ఫరీద్, కృష్ణ, చిన్న, సందీప్, శ్రీకాంత్, శ్రీనివాస్, శివ, మహేందర్, అర్జున్, సర్జన్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పూజలో పాల్గొన్న పోతగాని గోపాల్ గౌడ్



**నాచారం, ఆగస్ట్ 31 (నినాదం) :** నాచారం డివిజన్‌లోని వివిధ కాలనీలలో గణేష్ మండపాలు సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యకుడు కొమ్మగల్ల నవీన్, బిజెపి పార్టీ నాయకులు రాజిరెడ్డి, గందమల్ల గోపి,మోర నర్సింహారెడ్డి, రమేష్, సురేందర్ స్వామి, శేఖర్ గుప్తా, వేణుగోపాల్,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాని, కళావతి, అసోసియేషన్ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, మహిళలు, భక్తులు?తదితరులు పాల్గొన్నారు.

### పెద్దలు చనిపోతే హెలికాప్టర్‌లో వచ్చి పరామర్శ

## పేదలు చనిపోతే పలకరింపు కరువు

**• అబ్దుల్ వాహబ్**



**కొడంగల్, ఆగష్టు 31(నినాదం):** గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసి పెద్దలు చనిపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్ వచ్చి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో కొడంగల్ ప్రవేశించినప్పటి నుండి అతని వెంట నడిచిన దుద్యాల గ్రామంలోని కాంగ్రెస్ నాయకుడు,ముఖ్యమంత్రి అభిమాని జహీరుద్దీన్ అకాలమరణం సంభవించి 6 రోజులు గడుస్తున్న ముఖ్యమంత్రి గాని, వారి సోదరుడు తిరుపతి రెడ్డి గాని కనీసం పరామర్శించకపోవడం అత్యంత బాధాకరమని,కనీసం మృతుని కుటుంబ సభ్యులను ఫోన్ లో మాట్లాడిన బాగుండేదని, రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్ అన్నారు. పరామర్శలో పెద్దలకోతీరు, పేదలకోతీరు వ్యత్యాసం చూపడం సరికాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం మైనారిటీ ల పట్ల చిన్నచూపు చూస్తున్నారనీ ఆయన అసహనం వ్యక్తం చేశారు.

## ఎరుకల జాతి ఆత్మగౌరవ పోరాట జెండా ఆవిష్కరణ



**జమ్మికుంట, ఆగస్టు 31 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని 16 వార్డులోని ఎస్టీ కాలనీలో ఎరుకల కులాస్తుల సమక్షంలో ఎరుకల జాతి ప్రజల ఆత్మగౌరవ పోరాట జెండాను తిరుపతి శ్రీనివాస్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1952 ఆగస్టు 31 క్రిమినల్ ట్రైబ్స్ చట్టం రద్దు చేయబడిన దినాన్ని పురస్కరించుకొని ఎరుకల జాతి ప్రజల ఆత్మగౌరవ పోరాట జెండాను ఆవిష్కరించడం జరిగిందన్నారు.బ్రిటిష్ సామ్రాజ్య వాదుల దోపిడీలను మానసిక వైద్యులు అయిన ఎరుకల తెగలు పసిగట్టి తమ అడవి సంపదలను కొల్లగొట్టడానికి చేస్తున్న కుట్రలను తెలుసుకొని వారిపై బాణాలను ఎగ్గు పెట్టడానికి సిద్ధమైన సందర్భంలో ఎరుకల తెగలపై వారితో పాటు మిగతా తెగులపై క్రిమినల్ ట్రైబ్స్ అనే నిర్బంధ చట్టాన్ని పెట్టి శారీరకంగా మానసికంగా హింసిస్తూ మా ఎరుకల జాతి ప్రజలుభయంకరమైనటువంటి తెగగా సమాజానికి తెలియజేసి అనేక అవమానాలకు గురి చేశారని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో తిరుపతి, సమ్మయ్య, రేవెల్లి బుచ్చయ్య ,తిరుపతి రాజమౌళి, రేవెల్లి రాజయ్య కేంసారపు తిరుపతి, కేతిరి సంజీవ్ కుమార్, లోకిని రాజయ్య రేవెల్లి శ్రీనివాస్ లోకిని చిన్న రాజయ్య, శంకర్,రవి, వెంకటేష్, పల్లకొండ రాజ్ కుమార్, తిరుపతి ఎల్ల స్వామి, కుర్ర రాజు, యూత్ అధ్యక్షులు లోకిని రాజేష్, ఉపాధ్యక్షులు రేవెల్లి మహేష్, కోశాధికారి రేవెల్లి సతీష్, సంయుక్త కార్యదర్శి ఉండాది అనిల్, రేవెల్లి అంజి, ప్రచార కార్యదర్శి రేవెల్లి బాలు మొదలగు కులస్తులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**శివనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం**

**శాకంబరి, హెూమాల తో ప్రత్యేక పూజలు**





**జమ్మికుంట, ఆగస్టు 31 (నినాదం)** :ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ప్రశాంత మైన మనసుతో ఆ భగవంతుడిని ప్రార్థిస్తే సకల శుభాలు జరుగుతాయని శివనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో శివనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లా డుతూ, గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనప్పటి నుండి స్వామివారికి ప్రతిరోజు ప్రత్యేక పూజలు భజనలు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే శనివారం 108 ప్రసాదాలతో స్వామివారికి నివేదన చేయడం జరిగిందని దానితోపాటు శాకాంబరి అవతారంలో భక్తులకు ఆ విఘ్నేశ్వరుడు దర్శనమిచ్చాడని తెలిపారు. ప్రతిరోజు వందలాది మంది మహిళలు భక్తులు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు చేస్తూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పవిత్రంగా నిర్వహించడం వల్ల సకల శుభాలు జరుగుతాయని భక్తుల సౌకర్యార్థం కార్యక్రమానికి విచ్చేసిన వారికి అల్పాహారం తో పాటు తీర్థ ప్రసాదాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు 300 మందికి పైగా భక్తులు పాల్గొని ఆహారాన్ని స్వీకరించాలని నిర్వాహకులు తెలిపారు. శివనగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించి సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రోత్సాహం గణేష్ నిమజ్జనం వరకు అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక విజయం

**అతి పెద్ద హామీ నెరవేర్చిన కాంగ్రెస్**

**నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద సంబరాలు కార్యకర్తలతో కలిసి టపాసులు కాల్చి మిఠాయి పంచిన నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, ఆగస్టు 31(నినాదం):** పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడంపై కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేసిందని ఆయన అన్నారు.. శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కరీంనగర్లో సంబరాలు జరిపారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బీసీలకు న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ ముందుకు వెళ్తుంటే బీఆర్ఎస్, బిజెపి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని గతంలో బీసీ బిల్లు ఆర్డినెన్సు అడ్డుకున్నాయని నరేందర్ రెడ్డి ఆరోపించారు. బీసీలకు అసలైన న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని, బిజెపి మాత్రం కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు..బీసీ బిల్లు ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం తెలపకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని, దీంతో రాష్ట్రపతి దగ్గర అలాగే పెండింగ్లో ఉందని అన్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణకు అసెంబ్లీ ఆమోదం తో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం సుగమం అయిందని అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వం కాళ్లల్లో కట్టెలు పెట్టకుండా బీసీలకు న్యాయం చేసే అంశంలో బిజెపి బీఆర్ఎస్ తమతో కలిసి రావాలని కోరారు. బీసీల మీద చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ కు అండగా నిలవాలని అన్నారు.బీసీల నోటికాడి ముద్ద లాక్కునే ప్రయత్నం చేయొద్దని భవిష్యత్ తరాలు క్షమించవు అన్నారు. సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిపిన సంబరాల కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్,సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సయ్యద్ ఖంరోద్దీన్, చర్ల పద్మ,కుర్ర పోచయ్య,శభాన మహమ్మద్, ఆస్థాపురం తిరుమల,నెల్లి నరేష్,పెద్దిగారి తిరుపతి, వంగల విద్యాసాగర్,నాగుల సతీష్, మిరాజ్, షెహన్వా,చింతల కిషన్,చర్ల లింగయ్య భారీ,బషీర్, లింగమూర్తి, ఫహాద్, అజీం, తాళ్లపల్లి శీకాంత్,అంజయ్య,సాయిరాం ఖలీల్,శిల్ప,సిటీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయిలో హ్యాండ్ రైటింగ్

## పోటీలకు మడిపల్లి విద్యార్థి



**జమ్మికుంట, ఆగస్టు 31 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని మడిపల్లె జడ్పీహెచ్ఎస్ పాఠశా లలో పి ప్రణీత ఆరో తరగతి విద్యార్థి హ్యాండ్ రైటింగ్లో జిల్లా స్థాయికి సెలెక్ట్ కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి భాగ్య తోపాటు తోటి ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు అభినం దించినట్లు తెలిపారు. బోధన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రారంభించిన ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ భాగస్వామ్యంతో పాఠశాల స్థాయి మండల స్థాయి జిల్లా స్థాయిలో హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్స్ కండక్ట్ చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా మండల స్థాయిలో జరిగిన హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్లో మడిపల్లె జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న ప్రణీత జిల్లా స్థాయికి సెలెక్ట్ కావడం తో గ్రామస్తులు ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

# తెలంగాణ వచ్చాకా మారని ఉద్యోగుల బతుకులు

**పదవి విరమణ పొందిన ఉద్యోగుల బెనిఫిట్స్ సకాలంలో రాకపోడం దురదృష్టకరం**

**తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ మారం జగదీశ్వర్**



**కరీంనగర్, ఆగస్టు 31(నినాదం):** ఉపాధ్యాయ వృత్తిలో 40 సంవత్సరములు సుదీర్ఘమైన సేవలు అందించి పదవి విరమణ పొందిన తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ మారం జగదీశ్వర్ అన్నగారైన మారం స్వదేశ్ కుమార్ పదవి విరమణ సందర్భంగా, టీఎన్జీవో సంఘం కరీంనగర్ జిల్లా తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ మాట్లాడుతూ, ఈ రోజు పదవి విరమణ పొందిన మన సహోద్యోగులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు. నా కుటుంబ నేపథ్యం, అన్నదమ్ముల అనుబంధం నాకెప్పుడూ ప్రేరణగా నిలిచాయి. ముఖ్యంగా నా అన్నగారు స్వదేశ్ ఒక గొప్ప ప్రభుత్వ ఉపాధ్యాయుడని నా అన్నగానే కాకుండా నాకు గురువుగా, ఆత్మీయ బంధువుగా, మార్గదర్శిగా ఉన్నారు. అయితే, మనకు ఒక బాధాకరమైన వాస్తవం కూడా ఉంది. మనం దాచుకున్న డబ్బులు కూడా సకాలంలో రాకపోవడం, వాటి కోసం ధర్నాలు చేయవలసిన పరిస్థితులు రావడం చాలా దురదృష్టకరం. తెలంగాణ వచ్చాకా కూడా ఉద్యోగుల బతుకులు ఇంత ఇబ్బందులకు గురవ్వడం బాధాకరం. అన్నారు పదవి విరమణ పొందుతున్న సహచర ఉద్యోగులకు మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనసార కోరుకుంటున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగేం లక్ష్మణరావు గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంపూడి శంకర్ కార్యదర్శి సత్యనారాయణ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి కార్యదర్శి అమరేందర్ రెడ్డి సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ కార్యదర్శి సుదర్శన్ కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి సర్దార్ హర్వీందర్ సింగ్ ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయుల చంద్రశేఖర్ జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి రమేష్ గౌడ్ మహేష్ అజ్జబరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో రెండో అదనపు కోర్టు ఏర్పాటు చేయాలి

**బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నూతల శ్రీనివాస్**

**న్యాయవాదులతో కలిసి సమీక్ష సమావేశం**



**జమ్మికుంట, ఆగస్టు 31 (నినాదం) :** జమ్మికుంటలో రెండో అదనపు కోర్టు ఏర్పాటు చేయాలని జమ్మికుంట పట్టణంలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా నూతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి హాజరైన సీనియర్ న్యాయవాదులు మొలుగూరి సదయ్య, శ్రీధర్ బాబు లింగారెడ్డి రావికంటి మధుబాబు మాట్లాడుతూ హుజురాబాద్ కోర్టులో జరిగే కేసులన్నీ కూడా జమ్మికుంట ఇల్లందకుంట వీణవంక మండల కేంద్రాలకు సంబంధించిన కేసులు ఎక్కువగా వస్తున్నాయని, గతంలో నూతన భవనం ఉన్నందున రెండవ అదనపు కోర్టును హుజురాబాద్ లో కేటాయించడం జరిగిందన్నారు. షిఫ్టింగ్ పద్ధతి ద్వారా హుజురాబాద్ లో ఉన్న రెండవ అదనపు కోర్టును జమ్మికుంట పట్టణంలో కేటాయించాలని న్యాయవాదులందరూ కోరడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణం రైల్వే స్టేషన్ తో పాటు మారుమూలన ఉన్న గ్రామాలకు సైతం అందుబాటులో ఉంటుందని కోర్టుకు వెళ్లేవారు చాలా దూరం వెళ్లవలసిన పరిస్థితి ప్రస్తుతం ఏర్పడుతుందని అలాంటి విధానానికి స్వస్తి చెప్పే విధంగా జమ్మికుంట లోనే ఉన్నత న్యాయస్థానం అధికారులు స్పందించి కోర్టు ఏర్పాటు చేయాలని వారు కోరారు. అనంతరం జమ్మికుంట కోర్టు సాధన కమిటీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కమిటీలో ఏ బూసి లింగారెడ్డి పొట్లపల్లి శ్రీధర్ బాబు ములుగురి సదయ్య నూతల శ్రీనివాస్ రావి కంటి మధుబాబు పిట్టల రాజేష్ అప్పని రాజు మ్యాదరి పద్మలత జోష్న దేవి అడ్వైజరీ కమిటీలో మంగళ పవన్ కుమార్, కడార్ల సాంబమూర్తి కనకం తిరుపతి తదితరులు ఉన్నారు. అలాగే ఇటీవల కాలంలో మృతి చెందిన ప్రముఖ న్యాయవాది శేషాల సారంగపాణి మృతి పట్ల తోటి న్యాయవాదులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రావి కంటి మధుబాబు లింగారెడ్డి సాంబమూర్తి రాజు యాదవ్ తో పాటు పలువురు మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## సీఎం వ్యక్తిగత సహాయకుడిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**కరీంనగర్, ఆగస్టు 31(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్ర రెడ్డి ఇటీవల మరణించగా వారి స్వగ్రామం. నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునూతల మండలం. తీర్మాలాపూర్ గ్రామం లోని నివాసానికి వెళ్లి జైపాల్ రెడ్డి తండ్రి చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన. జిల్లా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ మాజీ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్, సిరిపురం నాగప్రసాద్ , మహమ్మద్ అమీర్, సత్తు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మన్ కీ బాత్ వీక్షించిన కోలగని శ్రీనివాస్ కటకం లోకేష్



**కరీంనగర్, ఆగస్టు 31(నినాదం):** ఆదివారం రోజున ప్రసారమైన ప్రధాని మోదీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ , బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ఆరేపల్లి లో స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి వీక్షించారు. ప్రోగ్రాం అనంతరం స్థానిక నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 3 న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు కరీంనగర్ జిల్లా పర్యటన విజయవంతం చేయాలని బిజెపి నాయకులకు కార్యకర్తలకు కటకం లోకేష్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా కొండసత్యలక్ష్మి గార్డెన్స్ లో జరిగే బూత్ సమ్మేళన సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షులు , కార్యదర్శి , సోషల్ మీడియా బాధ్యులు తప్పకుండా ఈ సమావేశానికి హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బత్తిని మహేష్ గౌడ్, బత్తిని రాజశేఖర్, సత్తినేని ప్రభాకర్, భారీ జితేందర్, కొత్తపల్లి వెంకటేష్, నాన్ వినోద్, బత్తిని మురళి, కొత్తపల్లి రాము, సత్తినేని సంతోష్, బత్తిని నరేష్ , పవన్, శేఖర్,కొత్తపెల్లి మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్ర మోదీ సందేశాన్ని విన్న బీజేపీ నాయకులు



**హుస్నాబాద్ ఆగస్టు 31 నినాదం.:** హుస్నాబాద్ పట్టణంలోని బస్ డిపో వెనుకాల బూత్ 12 లో బీజేపీ సీనియర్ నాయకులు వెల్దండి సంతోష్ ఇంటి వద్ద భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా దేశ ప్రజలకు ఇచ్చే సందేశాన్ని టీవీ లో వీక్షించి, వినడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ భారత దేశంలోని నలుమూలల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులను, వ్యాపారస్తులను, క్రీడాకారులను, ఔత్సాహికులను వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని మన్ బాత్ కార్యక్రమం ద్వారా గొప్ప సందేశాలను ఇస్తూ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రోత్సాహిస్తున్నారని తెలిపారు. జమ్మూ కాశ్మీర్ లోని పూల్వమాలో గతంలో భయానకంగా ఉండే పరిస్థితి నెలకోనేది కానీ మన నయాభారత్ లో అందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రికెట్ ఆడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం నిజాం చేర నుంచి విముక్తి పోందిన సందర్భాలను నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించారు. నిజం నిరంకుశానికి బలైన యోధులను స్మరించుకున్నారు. ఈ వినాయక చవితి సందర్భంగా అందరూ వోకల్ ఫర్ లోకల్ నినాదంతో ముందుకు సాగాలని భారతీయ వస్తువులను కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, బొడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, నారోజు నరేష్, సీనియర్ నాయకురాలు లకవత్ శారద, నాయకులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా లింగార్చన



**కరీంనగర్, ఆగస్టు 31(నినాదం) :** లింగార్చన నిర్వహణ ద్వారా సకల దోషాల నివారణతో పాటు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి పరివారంతో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ బాలిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి గణపతి మండపంలో శ్రీ విఘ్నేశ్వర నవరాత్రోత్సవాలు పురస్కరించుకొని నిర్వహించినటువంటి శ్రీ మహాలింగార్చన కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరై సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలనతో పూజా కార్యక్రమాన్ని వేదమంత్రాలు మధ్య శోభయమానంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఉత్సాహాన్ని నింపుతాయని, సమాజానికి నూతన శోభ వస్తుందని తెలుపుతూ, నవరాత్రి ఉత్సవాలలో గణపతికి విశేషమైనటువంటి పూజా కార్యక్రమాలను విశేష సంఖ్యలో నిర్వహించడం జరుగుతుందని పూజా కార్యక్రమాలలో భాగంగా స్వామివారికి అత్యంత ఇష్టమైనటువంటి లింగార్చన కార్యక్రమాన్ని దక్షిణ కాశి వేములవాడ రుత్విక్కులచే చాలా వైభవ్వేతంగా నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు. లింగార్చన కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం కూడా స్వామివారి యొక్క ఆశీస్సులతో చాలా గొప్పగా రెట్టింపైన ఆనందోత్సవాల మధ్య వేడుకగా సాంప్రదాయంగా కార్యక్రమాన్ని నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని వారు చెప్పారు. మట్టితో తయారు చేసినటువంటి 108 లింగాలకు ప్రాణ ప్రతిష్ట చేసి వివిధ ద్రవ్యాలతో, ఫలాలతో, పూలతో, ఫలపంచామృతాలతో ఘనంగా అభిషేకాన్ని నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో, దండలతో దేదీప్యమానంగా అలంకరించి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజలో భాగంగా సుమారు 30 పైగా నైవేద్యాలను స్వామివారికి మహా నైవేద్యంగా సమర్పించడం జరిగిందని వారు చెప్పారు వేడుకలలో భాగంగా రిత్వి కులు విద్యార్థులందరికీ ఆశీర్వదించారు. లింగాకారంలో జ్యోతి ఆరాధన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా ప్రాంగణాన్ని చక్కగా అలంకరించి వైభవాన్ని రెట్టింపు చేశారు. ఆలపించి నటువంటి పలు గేయాలు చేసినటువంటి భజనలు ఆలో చింప చేసాయి. వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపా ల్స్, అధ్యాపకులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మండపాల వద్ద ప్రత్యేక పూజలు,

## హోమాలు.. అభిషేకాలు




**వెల్గటూర్,ఆగస్ట్31(నినాదం):** వినాయక నవరాత్రుల ఉత్సవాలలో బాగంగా మండలంలో ఎక్కడ చూసిన గణనాథుని స్మరణ వినిపిస్తోంది.నవరాత్రి ఉత్సవాలను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉత్సవ నిర్వాహకులు,భక్తులు ప్రతిష్టించిన వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు,హెూమాలు నిర్వహించారు.పలు మండపాల వద్ద గణపయ్యకు 108 నైవేద్యాలు ప్రసాదాలతో పూజలు చేశారు.అన్ని గ్రామాల్లోని గణపతి మండపాల వద్ద కుంకుమ పూజలతో స్వామి వారిని పూజించారు.వాడ వాడలా అన్నదానాలు,కుంకుమ పూజలు,108 రకాల నైవేద్యాలతో బొజ్జ గణపయ్య కు భక్తులు విశిష్ట పూజలు నిర్వహిస్తున్నారు.పలు మండపాల వద్ద ఔత్సాహిక కళాకారులచే నిర్వహిస్తున్న భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

## 3న కరీంనగర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి రాక

**పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళన ప్రోగ్రాం ను సక్సెస్ చేయాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల కు సిద్ధం కండి**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**కరీంనగర్, ఆగస్టు 31(నినాదం):** బిజెపి రాష్ట్ర అధ్యక్షుని హెూదాలో మొదటి సారిగా సెప్టెంబర్ 3న కరీంనగర్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న రామచందర్ రావు కు ఘన స్వాగతం పలకాలని , అనంతరం పట్టణంలోని కొండ సత్యలక్ష్మి గార్డెన్స్ లో జరిగే పోలింగ్ బూత్ అధ్యక్షులసమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా తలపెట్టిన ప్రోగ్రాంలన్నీ సక్సెస్ చేయడానికి బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు. ఆయా ప్రోగ్రాం ల నిర్వహణ కోసం నియమింప బడ్డ ఇన్చార్జులు తమ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. బిజెపి పోలింగ్ బూత్ శ్రేణులు బూత్ సమ్మేళన సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. ముఖ్యంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండి , బిజెపి శక్తి చాటి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. ప్రధానంగా ఆరు గ్యారెంటీలు, 420 హామీల ప్రభుత్వ మోసాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు మాట్లాడారు. మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, కోమల ఆంజనేయులు, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, ఎండి ముజీబ్, దురిశెట్టి సంపత్ , దూబాల శ్రీనివాస్, దండు కొమురయ్య, పుప్పాల రఘు, గుజ్జ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్, మండల, జోన్ అధ్యక్షులు, ప్రోగ్రాం ఇన్చార్జులు , మోర్చా బాధ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కట్టుకున్నోడే కాలయముడు

**కొడుకును ప్రోత్సహించి హత్య చేయించిన రాములు.. ఆన్లైన్లో కత్తి**

**కొనుగోలు 24 గంటల్లో హత్య కేసును చేదించిన పోలీసులు**



**జమ్మికుంట, ఆగస్టు 31 (నినాదం) :** గర్భం దాల్చడం ఇష్టంలేని ఓ కసాయి భర్త మొదటి భార్య కుమారున్ని ప్రేరేపించి పథకం ప్రకారం ఆన్లైన్లో కొనుగోలు చేసిన కత్తితో హతమార్చిన సంఘటన కరీంనగర్ జిల్లా లో చోటుచేసుకుంది. ఇల్లందకుంట పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఇంచార్జ్ ఏసిపి శ్రీనివాస్ జి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లందకుంట మండలం టేకుర్తి గ్రామానికి చెందిన ముద్ర బోయిన రాములు కథలు చెప్పుకుంటూ జీవించేవాడు. 20 సంవత్సరాల క్రితం రాములకు కనగర్తికి చెందిన రేణుకతో వివాహము జరిగింది. వారికి ఇద్దరు కుమారులు అభిలాష్, బన్నీ తేజ. రాములు వరంగల్ కు వెళ్లి వస్తున్న తరుణంలో అక్కడ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న చిగురుమామిడి మండలం బొమ్మనపల్లికి చెందిన తిరుమలతో పరిచయం ఏర్పడింది. 8 సంవత్సరాల క్రితం తనకు మొదట పెళ్లయిన విషయం దాచిపెట్టి రెండో వివాహం చేసుకున్నాడు. అనంతరం టేకుర్తి గ్రామంలోనే కాపురం పెట్టడంతో మొదటి భార్య కుమారులు, తిరుమలపై కక్ష పెట్టుకుని తరచూ గొడవ పడుతూ ఉండేవారు. ఈ తరుణంలో తిరుమల గర్భవతి కాగా మొదటి నుండి గర్భం రావడం ఇష్టం లేని రాములు ఎలాగైనా ఆమెను హతమార్చాలని నిర్ణయం చేసుకొని చిన్న కుమారుడైన బన్నీతేజను చంపడానికి ప్రేరేపించాడు. పథకం ప్రకారం ముందస్తుగానే ఆన్లైన్లో కొనుగోలు చేసిన కత్తితో ఇంటిలో ఎవరూ లేని సమయంలో తిరుమలను విచక్షణారహితంగా గొంతు కోసి కత్తితో పొడిచి చంపినట్లు ఏసీపీ శ్రీనివాస్ జి తెలిపారు. కట్టుకున్న భర్తే కాలయముడుగా మారి గర్భం రావడం ఇష్టం లేక తన కుమారుడితో హత్య చేయించినట్లు ఎసిపి శ్రీనివాస్ జి పేర్కొన్నారు. ఇద్దరు నిందితులను పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. నేర పరిశోధనలో చాకచక్యం వహించి నిందితులను పట్టుకున్న రూరల్ సీఐ లక్ష్మీనా రాయణ, ఎస్సై క్రాంతి కుమార్ ను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలాం అభినందించారు. రూరల్ సీఐ లక్ష్మీనా రాయణ, ఎస్సై క్రాంతి కుమార్ ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## శేష జీవితం ప్రజాసేవకు అంకితం చేయాలి



**మిర్యాలగూడ ఆగస్టు 31( నినాదం):** సొంతి శేష జీవితం ప్రజాసేవకు అంకితం చేయాలని పలువురు నాయకులు అన్నారు. ఆదివారం మిర్యాలగూడలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ నందు టీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్గాల వెంకన్న యాదవ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, నోముల భగత్ కుమార్, జూలకంటి రంగారెడ్డి, చెప్పల విజయసింహారెడ్డి రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం దారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాల రాజులు మాట్లాడుతూ 29 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎంతోమంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది వారి ఉన్నతి కోసం కృషిచేసిన వెంకన్న యాదవ్ ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేస్తూ.. సమాజంలో ఉన్న అసమానతలు తొలగించడానికి పీడిత ప్రజల పక్షాన పోరాడుతూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య మిర్యాలగూడ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ గంగుల బిక్షం, త్రిపురారం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిపాటి సత్యనారాయణ, కొడమగుండ్ల రామ నరసయ్య, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్, నల్గొండ జిల్లా యాదవ సంఘం సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, మండల విద్యాధికారులు రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, బాలాజీ, బాలు, వెంకన్న, వరలక్ష్మి, యాదవ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ గోపాలకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిర పంకజ్ యాదవ్, జవాజి వెంకటేశం, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి పగిడి రామలింగయ్య, బీసీ జె సి నాయకులు మారం శ్రీనివాస్, గిరిజన ఉద్యోగుల సంఘం మాలోతు దశరథ, కృష్ణ కాంత్ ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, సైదిరెడ్డి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు రాష్ట్ర బాధ్యులు సోమనబోయిన సుధాకర్ బి సి టి యు జిల్లా అధ్యక్షులు పొదిలి టీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్ , మండలి రవికుమార్, డొంకెదోకుల వెంకటేశ్వర్లు, మెండె వెంకట్, చల్ల రవికుమార్, విష్ణు కుమార్, మందుల అశోక్ కుమార్, ధీరావత్ కిషోర్ నాయక్ కట్టెబోయిన సైదులు, నల్లి బాలరాజు, మన్నెం వెంకటేశ్వర్లు, బెల్లి నాగరాజు ,జంగాలక్ష్మణ్, ఉస్మాన్, శ్రీను, నరేందర్, వెంకట్, జానపాటి బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## షిరిడీ సాయిబాబా ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి ప్రత్యేక పూజలు



**చింతపల్లి, ఆగస్టు 31 (నినాదం):** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి సూర్యకళ నంద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలను దర్శించుకున్నారు. అనంతరం మూల విరాట్ శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహం వద్ద ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో ఆమె బాబాను దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు న్యాయ మూర్తి నందాకు పూర్ణ కుంభముతో ఘనంగా స్వాగతం పలికారు. అదే సమయంలో నల్లగొండ, దేవరకొండ, న్యాయమూర్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య న్యాయమూర్తి నందా ను శాలువాతో ఘనంగా సత్కరించి శ్రీ షిరిడి సాయిబాబా చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆమెకు ఆశీర్వచనం పలికారు. అనంతరం ఆమె విజిటర్స్ పుస్తకంలో ఆలయంలో బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం పట్ల ఎంతో ఆనందం పొందినట్లు అదేవిధంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎంతో ఆదరణ చూపించినట్లు ఆమె వెల్లడించారు.న్యాయమూర్తి నంద కుమారుడు,అడ్వకేట్సూర్యపల్లి మహేష్,హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావు, దేవరకొండ సివిల్ కోర్టు సీనియర్ జడ్జి కె. అనిత, జూనియర్ సివిల్ జడ్జిలు హరీష్ బాబు, స్నేహ, ఆర్డీఓ రమణారెడ్డి పాల్గొన్నారు.

# ఒక పిఏసీఎస్‌కి ఇద్దరు సీఈఓ లా...?

**డిసిఓ ఆదేశాలను ఖాతరు చేయని పిఏసిఎస్ చైర్మన్**

**కోర్టు తీర్పులు అమలు చేయని అధికారులు**

**కక్షపూరితంగా సీఈవో కు బాధ్యతలు అప్పగించని వైనం**



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 31(నినాదం) ఓకే వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఇద్దరూ సీఈవోలుగా పనిచేస్తున్నారు.. ఒకరు సంఘం సీఈఓ కాగా మరొకరు అధ్యక్షుల అనుమతితో ఇన్చార్జి సిఇఓ గా వ్యవహరిస్తున్నారు. ఈ ఇద్దరి సీఈఓల మధ్య రైతులకు తలనొప్పిగా మారింది. సీఈఓ గా పనిచేస్తున్న వారికి ఎలాంటి అధికారాలు లేకపోవడం.. ఇన్చార్జి సిఈఓ కు చెక్ పవర్ తో పాటు రికార్డు బాధ్యతలు కూడా ఉండడం కొసమెరుపు. సంఘం పరిధిలో ఏమైనా అవకతకలు జరిగితే బాధ్యత అధ్యక్షుడిదా..? అధికారు లదా..? ఇద్దరు సీఈఓ లదా..? ఎవరిదని పలువురు చర్చించుకుంటున్నారు.వివరాల్లోకి వెళితే.. వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సీఈఓగా పనిచేస్తున్న కే.రవీందర్ ను జీతం ఎక్కువ తీసుకున్నాడని, అతడిని 9 అక్టోబర్ 2020 న ఎలాంటి నోటీసు ఇవ్వకుండా సస్పెండ్ చేశారు. దీంతో అతను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సీఈఓ లు ఏ విధంగా జీతాలు తీసుకున్నారో అదే విధంగా నేను తీసుకున్నానని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు రవీందర్ ను విధుల్లోకి తీసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చింది. కోర్టు ఉత్తర్వులను సంఘం అధ్యక్షులు ఖాతరు చేయకుండా సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీంతో మళ్లీ ఈ సమస్య సుప్రీంకోర్టు కు చేరింది. సుప్రీంకోర్టు గత ఏడాది మే 20న రవీందర్ ని సీఈఓ గా విధుల్లోకి తీసుకొని సస్పెన్షన్ కాలానికి జీతాన్ని చెల్లిస్తూ బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. సంఘం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి సుప్రీంకోర్టు ఆర్డర్ ను పరిగణలోకి తీసుకొని సంఘం సభ్యుల తీర్మానం ద్వారా రవీందర్ ను విధుల్లోకి తీసుకున్నారు. కానీ అప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి బాధ్యతలు ఆయనకు అప్పగించలేదు. దీంతో రవీందర్ జిల్లా కలెక్టర్, డిసిఓ లకు కోర్టు ఆర్డర్ తో పాటు వినతి పత్రాలను అందజేశారు. స్పందించిన జిల్లా సహకార అధికారి బి.రాణి నాగవరం సింగిల్ విండో అధ్యక్షుడికి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో రవీందర్ కు సీఈవోగా బాధ్యతలు, సంఘం రికార్డులు, చెక్ పవర్, అతని సస్పెన్షన్ కాలానికి సంబంధించిన జీతభత్యాలు అందజేసి నివేదిక కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. కానీ రెండు నెలలు అవుతున్న అధికారులకు ఎటువంటి రిపోర్టులు ఇవ్వకుండా పిఏసిఎస్ అధ్యక్షుడు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇదే విషయంపై నాగవరం సీఈవో రవీందర్ ను వివరణ కోరగా...విధుల్లోకి తీసుకున్న సీఈవోగా బాధ్యతలు అప్పగించలేదని, చెక్ పవర్ ఇవ్వలేదని, సస్పెన్షన్ కాలానికి రావలసిన జీతభత్యాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కార్యాలయానికి వెళ్తున్న పిఏసిఎస్ అధ్యక్షుడు పని అప్పగించడం లేదని, అయినా కల్పించుకొని పనిచేస్తున్నానని, బాధ్యతలు అప్పగించకుండా ఇంచార్జ్ సీఈవో కృష్ణతో పని చేయించుకుంటూ తనను అవమానానికి గురి చేస్తున్నారని చెప్పారు. సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన సింగిల్ విండో అధ్యక్షుడు పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు.

### సుప్రీంకోర్టు, హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే తమరిపై చట్టపరమైన చర్యలు



ఈ విషయంపై జిల్లా సహకార అధికారి బి. రాణిని వివరణ కోరగాతమ కార్యాలయం నుండి సింగిల్ విండో కార్యాల యానికి రవీందర్ ను విధుల్లోకి తీసుకొని జీతభత్యాలు ఇవ్వాలని, అతనికి పని అప్పగించాలని ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. ఆదేశాలు అమలు చేయ కుండా సుప్రీంకోర్టు, హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే తమరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో పేర్కొన్నట్లు చెప్పారు. తదుపరి నిర్ణయం సింగిల్ విండో పాలక పక్షం తీసుకోవలసి ఉందని అన్నారు.

### నిధులు లేనందున జీతాలు ఇవ్వలేకపోతున్నాం



నాగవరం పిఏసిఎస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డిని వివరణ కోరగా సంఘం లో సరిపడా నిధులు లేనందున జీతాలు ఇవ్వలేకపోతున్నామన్నారు. మీరు సస్పెండ్ చేసిన రవీందర్‌ను సుప్రీంకోర్టు ఆదేశాలతో సీఈఓ గా విధుల్లోకి తీసుకున్న బాధ్యతలను ఎందుకు అప్పగించలేదని ప్రశ్నించగా అందుకు ఆయన సమాధానం ఇవ్వకుండా దాటవేశారు.

### అభివృద్ధిని మరిచి వ్యక్తిగతంగా పంతానికి పోతున్నారు



పిఏసిఎస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, సీఈఓ రవీందర్ ల మధ్య ఈ వ్యవహారం ముదరడంతో సహకార సంఘానికి నష్టం జరగడంతో పాటు రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని విమర్శలు వస్తున్నాయి. ఇద్దరు కూడా సంఘం అభివృద్ధిని మరిచి వ్యక్తిగతంగా పంతానికి పోతు న్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జోక్యం చేసుకొని నాగవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నెలకొన్న ఈ సమస్యను ఓకొలిక్కి తీసుకురావాలని సంఘం పరిధిలోని రైతులు, డైరెక్టర్లు కోరుతున్నారు

## దరఖాస్తులు ఆహ్వానం



**నల్లబెల్లి ఆగస్టు 31(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను మండలంలో మూడు పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు నిర్వహించడానికి జిల్లా నుండి అనుమతులు వచ్చాయి మండల విద్యాశాఖ అధికారి ఎం. అనురాధ తెలిపారు ఈ సందర్భంగా మూడు పాఠశాలలు యుపిఎస్ లెంకలపల్లి పిఎస్ రామతీర్థం పిఎస్ రంగాపురం పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఏర్పాటు చేసినందుకుగాను ఒక ఇన్స్ట్రక్టర్ తో పాటు ఒక ఆయా పోస్ట్ కు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులకు ఆహ్వానం కోరుతున్నట్లుగా తెలిపారు..ఇన్స్ట్రక్టర్ కి విద్యార్హతలు ఇంటర్మీడియట్ ఉండాలి ఆయా పోస్ట్ కి చేసే అభ్యర్థులకి విద్యా అర్హతలు ఏడవ తరగతి పాస్ అయి ఉండాలి అని తెలియజేశారు.. దరఖాస్తు చేసుకునే వారు తమ యొక్క పూర్తి వివరాలను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం లో సెప్టెంబర్ 6 వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోగా అందజేయాలని తెలియజేసినారు...


## రైతుకు గోస యూరియా కొరత



**నల్లబెల్లి ఆగస్టు 31(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మేడేపల్లి రాంపూర్ రైతు వేదిక వద్ద యూరియా బస్తాల కోసం రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు లైన్లో నిలబడ్డా రైతులకు అధికారులు ఒకటే బస్తా ఇస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన చెందారు రైతు వేదిక గేటు వద్ద పోలీసులు సెక్యూరిటీ ఉన్న పిండి బస్తాలు దొరకవు అనే ఆవేదనతో రైతులు అందరూ ఒకేసారి రైతు వేదిక లోపలికి నెట్టుకొని పోయరూ అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది రైతులు కు పిండి బస్తాలు ఇచ్చే టోకెన్ కార్యక్రమాన్ని అధికారులు ఆపేశారు అక్కడ భయంకరమైన వాతావరణం ఏర్పడడంతో ఆ విషయం తెలుసుకున్న లినర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ పెద్ది సుదర్శన్ రెడ్డి అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారులి అక్కడే ఉన్న బన్న రజిత వ్యవసాయ అధికారి పిలిచి పరిస్థితి తెలుసుకున్నారు రైతులకు సరిపడా యూరియా రాకపోవడంతో రైతులు అధిక మొత్తంలో యూరియా కోసం రావడంతో లిమాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అధికారులతో మాట్లాడి రైతులకు సరిపడా యూరియా కావాలనిలి అడిగారు రైతులు ఎంత ఇబ్బంది పడుతున్న యూరియా కోసం పడిగాపులు కాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా కావడం లేదు ఈ అసమర్ధ ప్రభుత్వాన్ని రైతుల బాధలు తెలవడం లేదా ఒకవైపు రైతులు ఇబ్బంది పడుతుంటే మరోవైపు రేవంత్ రెడ్డి తుగ్లక్ ఆలోచనలు చేస్తూ కాలయాపన చేస్తున్నాడు అదునుకు యూరియా చేయకుంటే పొలాలు అధిక దిగుబడి రావడం కష్టమే అని రైతులు మాజీ ఎమ్మెల్యే గారితో ఆవేదన తెలిపారు

## గిరిజనుల మధ్యన చిచ్చు పెడుతున్న వారిని సస్పెండ్ చేయాలి

**మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్**



**డోర్నకల్/మరిపెడ ఆగస్టు 31 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సామరస్యంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్య కాంగ్రెస్ భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,మాజీ ఎంపీ సోయం బాబురావు చిచ్చు పెట్టాలని చూస్తున్నారని మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్ తెలిపారు. దివంగత నేత ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలోని లంబాడీలను 1976లో పార్లమెంట్ చట్టం ద్వారా గిరిజన జాబితాలో చేర్చాలని ఉమ్మడి రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒకే భాష, ఒకే సంస్కృతి,ఒకే సంప్రదాయం,ఒకే జీవన విధానం,ఉన్న తెగలను ఒకే కేటగిరిలో చేర్చాలని 108/1976 పార్లమెంట్ చట్టం ద్వారా రాష్ట్రపతి గెజిట్ ద్వారా లంబాడి (బంజారా ,సుగాలి) లను గిరిజన జాబితాలో చేర్చాలని గుర్తు చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా కొంతమంది వారి స్వార్థపూరిత ఆలోచనలతో కుట్రలు చేస్తున్నారని వారిని వెంటనే మానుకోవాలని విజయ్ నాయక్ తెలిపారు.రాజకీయ లబ్ధి కోరకు సామరస్యంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్యన విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఇలాంటివి మానుకోకపోతే రాబో యే రోజుల్లో లంబాడీల ఆగ్రహానికి లోనుకాక తప్పదని హెచ్చ రించారు. విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ స్పందించాలని వారిపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సుప్రీంకోర్టు పంపించిన నోటీసుపై రాష్ట్ర ప్రభుత్వం ( లంబాడి,బంజారా) లను సానుకూలంగా స్పందించి వివరణ ఇవ్వాలని కోరారు.

# బురదలోనే మరిపెడ మున్సిపాలిటీ

**కానరాని అధికారులు**

**ప్రజల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా?**

**అధ్వానంగా అంతర్గత రోడ్లు**

**ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప ప్రజల సమస్యలు తీరట్లే**



**డోర్నకల్/మరిపెడ ఆగస్టు 31(నినాదం న్యూస్)** మరిపెడ మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు రోడ్లు ఎలా ఉన్నాయో మున్సిపాలి టీగా మారిన తర్వాత కూడా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు,రోడ్ల పరిస్థితి కూడా అధ్వానంగా ఉన్నాయి.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎనిమిదో వార్డు కూన్య తండాలో చినుకు వానకే రోడ్లన్నీ బురద మాయంగా మారుతున్నాయి.కాలు తీసి కాలు ఎక్కడ పెట్టాలో కూడా తెలియని రోడ్లు ఉన్నాయని కాలనీవాసులు మొరపెట్టుకుంటు న్నారు. మున్సిపాలిటీ ఆఫీస్ చుట్టూ ఎన్నిసార్లు తిరిగి వినతి పత్రం అందజేస్తున్న కూడా కమిషనర్లు మారుతున్నారే తప్ప ప్రజల సమస్యలు తీరడం లేదన్నారు. మున్సిపాలిటీ అధికారులకు తెలియజేసిన పట్టించుకోకుండా పెడచెవునా పెడుతున్నారన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే రహదారులు బురదమయంగా మారుతున్నాయని, తక్షణమే రోడ్డు మరమ్మతులు చేయాలని, లేనియెడల తండా వాసులందరూ కలిసి మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని తెలిపారు.ప్రజలను పీడించి బిల్లులు వసూలు చేస్తున్నారే తప్ప, ప్రజా సమస్యలను ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదన్నారు. వార్డు అధికారులు కనీసం వారానికి ఒక్కసారైనా వార్డుల్లో తిరిగి ప్రజలు పడుతున్న కష్టాలను గుర్తించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ప్రజలు పడుతున్న సమస్య ఎవరికీ చెప్పాలో తెలియక అయోమయ స్థితిలో జీవనాన్ని గడుపుతున్నారన్నారు. మరిపెడ మున్సిపాలిటీలో కోట్లలో నిధులు వచ్చాయని,చెప్పడమే తప్ప వచ్చిన నిధులు ఎక్కడ దారి మల్లుతున్నాయో ప్రజలకు తెలియడం లేదన్నారు. అంతర్గత రోడ్లు లేకపోవడంతో రోడ్లపై గుంతలో నిలిచిన మురికి నీళ్లకు దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. దోమల మందు పిచికారి చేయడం లేదని, రోడ్లకి ఇరువైపులా మొలిచిన పిచ్చి మొక్కలను తొలగించడం లేదన్నారు. కావున ప్రజా సమస్యలను పట్టించుకోవాలని కాలనీవాసులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గణేష్, మంగ్య, శ్రీను, బద్రి, వేంకన్నా తదితరులు పాల్గొన్నారు.


## గణనాథుని చల్లని చూపులు అందరిపై ఉండాలి



**డోర్నకల్/మరిపెడ ఆగస్టు 31(నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డులో నాయక్ గణేష్ ఉత్సవ కమిటీ తండా వారి ఆధ్వర్యంలో గణేష్ పూజ నిర్వహించగా పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ వార్డు కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి దంపతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల భద్రకాళీ ఉపేందర్ ప్రజాపతి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి పలు రకాల పిండి వంటలు చేసి నైవేద్యంగా సమర్పించి తండా వాసులు మరియు మరిపెడ పట్టణ ప్రజలకు ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు,చల్లని చూపులు ఎల్లవేళలా ఉండాలని ఆ విగ్నేశ్వరుని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్వాల ఉపేందర్ ప్రజాపతి చిన్నపిల్లలకు నోట్ బుక్ లు, పెన్నులు,పలకాలు అందజేశారు..

## పింఛన్లు పెంచకపోతే భారీ ఉద్యమం

**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**



**కోదాడ,ఆగస్టు 31(నినాదం):** వృద్ధులకు వికలాం గులకు వితంతువు లకు అసెంబ్లీ ఎన్ని కల్లో హామీ ఇచ్చిన విధంగా పింఛన్లు పెంచకపోతే సెప్టెం బర్‌లో భారీ ఉద్య మం నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఆదివారం కోదాడ ఆర్ ఎస్ వి ఫంక్షన్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు 4000 వికలాంగులకు 6000 పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో నిలదీస్తామన్నారు.. సెప్టెంబర్ నెలలో లక్షలాదిమంది వృద్ధులు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలతో హైదరాబాదులో భారీ సభ నిర్వహిస్తామన్నారు.. ప్రభుత్వానికి తమ సత్తా ఏందో నిరూపిస్తామన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో అమలు కాని వాగ్దానాలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు... తక్షణమే ఇచ్చిన హామీలను నేరవేర్చకపోతే పతనం ఖాయమన్నారు... ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు బచ్చలకూరి వెంకటేశ్వర్లు రుద్ర సురేష్ కర్ల విజయరావు పాల్గొన్నారు.

## రైతులకు బోనస్ అందించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు



**నర్సంపేట, ఆగస్టు 31(నినాదం):** రైతులకు బోనస్ అందించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఖానాపురం మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పెద్ది మాట్లాడారు.నర్సంపేట నియోజకవర్గంలో 11600 మంది రైతులకు 26 కోట్ల 60 లక్షల రూపాయల బాకీ పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతులకు చెల్లించాలన్నారు.యూరియా అందక రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే అధికార పార్టీ నాయకులు ఎన్నికల కోసం పక్క రాష్ట్రాలకు పోవడం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ అనతి కాలంలోనే రైతులను, సబ్బండ వర్గాలను మోసం చేసి నాయకులు వారి స్వలాభం కోసంమాత్రమే పనిచేస్తున్నారన్నారు. రైతులు యూరియా కోసం ఎక్కడైతే చెప్పులను వరుసలో పెట్టారో ఓట్ల కోసం వచ్చే అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు వాటితోనే బుద్ధి చెప్పాలని ప్రజలకు పెద్ది పిలుపునిచారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నర్సంపేట నియోజకవర్గం లో యూరియా కొరతపై రైతులు పడుతున్న కష్టంపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించని ఏకైక ఎమ్మెల్యే అని చెప్పొచ్చన్నారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ,మాజీ వైస్ ఎంపీపీ, మాజీ ఎంపీటీసీలు,మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**నీళ్లను ఒడిసిపట్టి**


## జలరాశులను పెంచింది కేసీఆర్

**పోడు భూముల రైతులకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ దే**

**కుంటలను సందర్శించి జలపూజలు చేసిన మాజీ మంత్రి**



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 31(నినాదం) :** నీళ్లను ఒడిసిపట్టి జలరాశులను పెంచింది కేసీఆర్ అని, పోడు భూముల రైతులకు పట్టాలి ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ దేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి మండలం తిరుమలయ్య గుట్ట ఫారెస్ట్ లో నిర్మించిన తిరుమలయ్య కుంట, పెద్దగూడెం తండా దీద్య కుంటలను నిరంజన్ రెడ్డి రైతులతో కలిసి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ సందర్శించారు. ఈ సందర్భంగా నిండుకుండలా నీళ్లతో నిండిన జలాలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి వృథా కాకుండా నీళ్లను ఎక్కడికక్కడ చెక్ డ్యాంలు,కుంటలు నిర్మించి కాపాడిన ఘనత కేసీఆర్ దేనని కొనియాడారు.తన హయాంలో తిరుమలయ్య గుట్ట అటవీ ప్రాంతంలో ఉన్న చిన్న కుంటను, పెద్దగూడెం తండా దీద్య కుంటను ఆధునీకరించి చెరువులను తలపించే విధంగా పునర్నిర్మించామని అన్నారు.ఈ కుంటల వల్ల చాలా ఏండ్లుగా గిరిజన రైతులు తమ సొంత పొలాలతో పాటు పోడు భూములను సాగు చేసుకునేవారని అన్నారు. ఆనాటి పరిస్థితుల్లో నీళ్లు లేక చాలా ఇబ్బంది పడేవారని, ఈ కుంటల నిర్మాణంతో రైతులకు సాగునీరుతో పాటు ఆటవి జీవులకు త్రాగునీరు అవకాశం కలిగి పశు పక్షాధులతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందానన్నారు.గత ప్రభుత్వ హయాంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న 32మంది రైతులకు పట్టాలు ఇచ్చామని, ఇంకా గుర్తించబడ్డ 62మంది రైతులు ఇంకా మిగిలారని, మా ప్రభుత్వం వచ్చిన వెంటనే వారికి కూడ పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, కె.మాణిక్యం, రవిప్రకాష్ రెడ్డి, మాధవ్ రెడ్డి, నరేష్, దేవర్ల నరసింహ, మహేశ్వర్ రెడ్డి, ధర్మా నాయక్, నారాయణ నాయక్, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, జోహెబ్ హుస్సేన్, ఎర్ర సాయిప్రసాద్, కొండన్న, తిరుమలయ్య, కృష్ణా నాయక్, టేక్యా, చత్రూ నాయక్, నాగరాజ్, అంజి నాయుడు, బాబు నాయక్, రవి నాయక్ తదితరులు ఉన్నారు



# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి



**నర్సంపేట, ఆగష్టు 31(నినాదం):** స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేయాలని చెన్నారావుపేట మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ అన్నారు.చెన్నారావుపేట మండలం బొజేరువు గ్రామం పుల్లయ్య బోడు తండాలో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం జరిగింది. పుల్లయ్య బోడు,బొజేరువు గ్రామాల్లో నూతన కమిటీల నియామకం జరిగింది. చెన్నారావుపేట మండలంలో ప్రతి గ్రామపంచా యతీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా కాంగ్రెస్ పార్టీ మద్దతు దారుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పనిచేయాలని సూచించారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బొజేరువు నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా పాయిరాల ఐలయ్యను ఎన్నుకున్నారు. పుల్లయ్య బోడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఈర్యా నాయక్ ని కొనసాగిస్తూ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ నాయకులు రైతులకు మాయ మాటలు చెప్పి రోడ్ల పైన బటాయించి ధర్నాలు నిర్వహిస్తున్నారని, రానున్న ఎన్నికలకు ముందే బి ఆర్ ఎస్ నాయకులకు ఓటమి భయం పట్టుకుందన్నారు. 20 నెలలు మాయమైన నాయకులు ఎన్నికల ముందు ప్రత్యక్షమైనారని, ప్రజలను రైతులను మభ్య పెట్టేందుకే ధర్నాలు చేస్తున్నారని ఆరోపించారు. .రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రండి కలిసి కేంద్రం పైన కొట్లాడుదామని సవాలు విసిరారు. ఎన్నికల్లో ఓటమి భయంతో రైతులని రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు ఆందోళన చెందొద్దని, ప్రతి రైతుకు యూరియా సమృద్ధిగా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, మండల ఉపాధ్యాక్షుడు ఈర్యా నాయక్,మండల కార్యదర్శి లు భూక్య మోహన్ నాయక్,చెవ్వ వెంకన్న, మాజీ ఎంపీటీసీ జిల్లా మహిళ కాంగ్రెస్ కార్యదర్శి రమ బాయ్, మైబు సింగ్ రాథోడ్ బ్లాక్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్,సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,మండల ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్ కుమార్, కుండే కుమారస్వామి,ఆయా గ్రామాల అధ్యక్షులు శంకర్ నాయక్, మాజీ అధ్యక్షుడు రాధారపు భిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ కుసుమ సతీష్, సారయ్య, నూకల సాంబరాజు,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్ కుమార్,ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ నాని, రమేష్,రాజు,నరేష్ పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య

**కనిపించకుండా పోయిన భర్త**

**డాగ్ స్క్వాడ్ క్లూస్ టీంతో విచారణ**

**సంఘటనా స్థలాన్ని సందర్శించిన డి.ఎస్.పి**







**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 31 (నినాదం)** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామంలో ఆదివారం మహిళా దారుణ హత్యకు గురైన సంఘటన సంచలనం సృష్టించింది. గోపాల్ పేట ఎస్సై నరేష్ కుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పోలికే పహాడ్ గ్రామానికి చెందిన మహిముదా (50) చోటు మియా భార్యాభర్తలు. వీరికి ఇద్దరు కుమారులు, కూతురు ఉంది. వీరందరికీ పెళ్లిళ్లు అయ్యాయి. బ్రతుకుతెరువు కోసం కొడుకులు కుటుంబంతో కలిసి హైదరాబాదులో ఉంటున్నారు. కూతురు అత్తగారి ఇంట్లో ఉంటుంది. మహిమూదా, చోటేమియా భార్య భర్తలు గ్రామంలో ఇంటి వద్ద ఉంటున్నారు. శనివారం రాత్రి ఇంట్లో మహమూదా దారుణ హత్యకు గురైంది. గొంతు కోసి ఆమెను హతమార్చారు. ఆమె భర్త చోటేమియా కనిపించకుండా పోయాడు. ఈ సంఘటన చూసిన గ్రామస్తులు ఆదివారం ఉదయం పోలీసులకు సమాచారం అందించారు. ఈ సంఘటన స్థలానికి వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ కృష్ణ, స్థానిక ఎస్సై నరేష్ కుమార్ చేరుకొని డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో వివరాలు సేకరించి పంచనామా నిర్వహించారు. చోటేమియా కోసం గాలించగా ఆచూకీ లభించలేదు. తల్లి హత్య విషయం ఫోన్ ద్వారా తెలిసిన ఆమె కొడుకులు, కూతురు హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. హత్యపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు

## ధ్యాన్ చంద్ స్ఫూర్తితో యువత క్రీడల్లో రాణించాలి

**-పిడి అంతటి శంకరయ్య గౌడ్**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 31(నినాదం):** ధ్యాన్ చంద్ స్ఫూర్తితో విద్యార్థిని,విద్యార్థులు క్రీడ ల్లో రాణించాలిఅని పిడి అంతటి శంకరయ్య గౌడ్ యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం సుల్తానా బాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల మైధానంలో హాకీ పితామహుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకల లో భాగంగా ఖేలో ఇండియా ఖో - ఖో సెంటర్, స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యం లో విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ క్రీడా పోటీలు ని ర్వహించారు.ఈ కార్యక్రమానికి పిడిఅంతటి శంక రయ్య హాజరై, సైకిల్ క్రీడ పోటీలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,ధ్యాన్ చంద్ 1928,1932, 1936 లొజరిగిన ఒలింపిక్స్ లొ భా రత హాకీ జట్టుకు కెప్టెన్ గా 3 స్వర్ణ పథకాలు సా ధించారని అన్నారు.ఆయనను స్ఫూర్తి గా తీసు కొని విద్యార్థిని, విద్యార్థులు చదువులతొ పాటు క్రీడల్లో రాణించాలని ఆయన కోరారు.ఈ కార్య క్రమంలో స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమిరిశెట్టి తిరు పతి, ఖేలొఇండియా ఖో - ఖో సెంటర్ కోచ్ గెల్లు మధుకర్, లక్షట్ పేట్ మున్సిపల్ కమిషనర్ వి జయ్ కుమార్,సిద్ధ తిరుపతి, పాత్రికేయులు మం ద శ్రీనివాస్ గౌడ్, కొమురవెల్లి భాస్కర్,చొప్పరిసు మన్, పిడి ప్రణయ్, ఇక్బాల్, కొలిపాక రవీందర్, పేగడ పరశ రాములు,కామణి శ్రీకాంత్, పల్ల శ్రీని వాస్ తో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నా రు.

## పొన్నం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**- అన్నదానదాత గోవింద నిర్మల నరేందర్**



**గోదావరిఖని ఆగస్టు 31 (నినాదం) :** రామగుండం కార్పొరేషన్ 48 వ డివిజన్లో శ్రీ లక్ష్మీ గణపతి మారుతి మిత్ర మండలి వద్ద 48 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదాన దాత గోవింద నిర్మల నరేందర్ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శివ, సోహెల్, శంకర్, సంపత్, నాని, సురేష్, సది, బుక్క ప్రతాప్, సతీష్, కృష్ణ చారి, రాజేందర్, రాజు, ఓదెలు, యాదగిరి, నరేష్, నరేందర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాల రాజిరెడ్డిని సత్కరించిన బీసీ సంఘం నాయకులు



**గోదావరిఖని ఆగస్ట్ 31 (నినాదం):** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పదవి విరమణ సందర్భంగా ఆదివారం ఘనంగా సత్కరించిన బీసీ జనరల్ సెక్రెటరీ దేవా చారి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పెంచాల తిరుపతి, రాష్ట్ర నాయకులు బేబీ శ్రీనివాస్, ఆర్జి 2 ఏరియా నాయకులు ఓసీ త్రీ ప్రాజెక్ట్ సెక్రటరీ సాదుల సంతోష్, వేములకొండ అశోక్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## గణేశుని గుడి నిర్మాణానికి గుంట భూమి

**అందిస్తానన్న మిట్టపల్లి ప్రవీణ్ కుమార్**

**అభినందించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 31(నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని గణేష్ నగర్ లో గణేశుని దేవాలయ నిర్మాణానికి గుంట భూ మి కేటాయిస్తానని బిజెపి యువ నాయకుడు మి ట్టపల్లి ప్రవీణ్ కుమార్ నిర్వాహకులకు హామీ ఇ చ్చారు.ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి సుల్తానాబాద్ పర్యటన లో భాగంగా రాయల నవీన్ ఇంటికి వచ్చి మిట్టపల్లి ప్రవీణ్ కు మార్, కూకట్లనాగరాజు సౌదరి మహేందర్ తో పా టు మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా గణేష్ నగర్, కట్ట మిషన్, పూసాల మార్కండేయ దేవాలయంలోని శ్రీ వినాయకుల మండపాలను సందర్శించి, బిజెపి శ్రేణులతో కలి సి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గణేశుని నవరాత్రి ఉత్సవాలు శాం తియుతంగా జరుపుకోవాలని అన్నారు. అలాగే గణేష్ నగర్ లో గణేశుని గుడి కొరకు ఒక గుంట స్థలం అందిస్తానని తెలిపిన మిట్టపల్లి ప్రవీణ్ కు మార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్య క్రమంలో బిజెపి జిల్లా సెక్రటరీ సౌదరి మహేంద ర్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు, చి ట్టవేణి సదయ్య, కోడూరి సతీష్ తదితరులు పా ల్గొన్నారు.

## ఉషోదయ మిత్రమండలి ఆధ్వర్యంలో అన్నదానం



**గోదావరిఖని, ఆగస్టు 31 (నినాదం):** స్థానిక 5 ఇంక్లైన్ ఏరియాలో ఉన్న టువంటి ఉషోదయ మిత్ర మండలి ఆధ్వర్యంలో గణ నాధునికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనం తరం అన్నదానం కార్యక్ర మం ఘనంగా నిర్వహిం చారు. దీనికి ముఖ్య అతిథిగా 33వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ హాజర య్యారు.గణేష్ ని ఉత్సవాల సందర్భంగా డివిజన్ లోని వినాయకుల మండపాల దగ్గరకు వెళ్లి పూజలలో పాల్గొని తన భక్తి ని చాటుకున్నారు.ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్ లోని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో, నిండు నూరేళ్లు ఆరోగ్యాలతో ఉండాలని ప్రార్థిస్తూ ఆ దేవుని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. డివిజన్లో ఇవాళ ఒక్కరోజె సుమారు 20 మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని దానికి నేను ముఖ్య అతిథిగా నన్ను డివిజన్లోని ప్రజలు పిలవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ మిత్రమండలి బృందం యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద అన్న ప్రసాద వితరణ

**సుల్తానాబాద్, ఆగస్టు 31 (నినాదం):** అన్న ప్రసాద వితరణ.. భగవంతుని అనుగ్రహానికి అర్హులు అని పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్,సుల్తానాబాద్ వ్య వసాయ మార్కెట్ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు భక్తులకు పిలుపునిచ్చారు. ఆదివారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలో గౌడ యువ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వి నాయక మండపం వద్ద వారు ప్రత్యేక పూజలు ని ర్వహించి,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వా రు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు అన్నం, కూరలు, ప్రసాదం వడ్డించారు. అనంతరం వారు మాట్లాడుతూ, అన్నదానం మహాదానం, గణపతి ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉం డాలని మనసారా కోరుకుంటున్నాం అని తెలిపా రు. అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసా గించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కా ర్యక్రమంలో అంతటి సాగర్ గౌడ్, కేక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, అంతటి లక్ష్మణ్ గౌడ్, అనపురం శ్రీనివాస్ గౌడ్, అబ్బి గౌడ్, సంత్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, అం తటి శ్రీనివాస్ గౌడ్,



తోపాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్**

**భక్తిశ్రద్ధలతో బొజ్జ గణపతిని పూజించాలి**

**పలు గ్రామాల్లోని శ్రీ వినాయక మండపాలను సందర్శన**





**సుల్తానాబాద్, ఆగస్ట్ 31(నినాదం):** విఘ్నేశ్వరుడి ఆశీస్సులు మండల ప్రజలందరిపై ఉం డాలి అని కాంగ్రెస్ నాయకుడు,మాజీ మండల స ర్పంచ్ల ఫోరం అధ్యక్షుడుపడాల అజయ్ గౌడ్, స్థా నిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఏకదంతునికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆదివారం సుల్తానాబా ద్ మండలంలోని గర్రెపల్లి, గొల్లపల్లి, నారాయణరావు పల్లి,సాంబయ్యపల్లి, నీరుకుళ్ల,చిన్న కల్వల గ్రా మాలలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక మండపా లను సందర్శించారు.ఈ సందర్భంగా గర్రెపల్లి మా జీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ పలు శ్రీ వినాయ క మండపాలలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహ కులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,గ్రామశాఖ అధ్యక్షులతో కలి సి విఘ్నేశ్వరుడి పూజల్లో పాల్గొని దీవెనలు పొం దారు.అనంతరంఆయన మాట్లాడుతూ,గణనా ధుని ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖశాంతుల తో ఉండాలని మనసారా కోరానని అన్నారు.ఉ త్సవాలను అద్భుతంగా నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,యువకు లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీలు పడాల అజయ్ ను ఘనం గా సన్మానం, చేసి తీర్థ ప్రసాదాలు అం దజేశారు.కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పన్నాల రాములు, సింగిల్ విండో వైస్ చైర్మన్ దికొండ శ్రీనివాస్, డి సి ఎం ఎస్ మాజీ డై రెక్టర్ జానీ,మాజీ సర్పంచ్లు రమేష్, రాజిరెడ్డి, స త్యనారాయణ రావు, విజేందర్, తదిత రులు పాల్గొన్నారు.

## రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు**




**మంథని ఆగస్టు 31 (నినాదం):** రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, వరద నష్టాల, యూరియా కష్టాలతో రైతులు ఇ బ్బంది పడుతున్న ప్రభుత్వం పట్టిం చుకోవడం లేదని మంథని భారాస నాయకులు ప్రభుత్వంపై మండిప డ్డారు. ఆదివారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్లో భారాస నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో నాయకు లు మంథని లక్ష్మణ్, మాజీ సర్పం చుల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, మాజీ ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్ లు మాట్లాడుతూ.... రైతులపై కాంగ్రె స్ ప్రభుత్వం కపట ప్రేమ చూపి స్తుందని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో నిర్మించిన ప్రాజెక్టు వల్ల వరదలు వచ్చాయని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, ప్రస్తుతం ప్రాజెక్టు గేట్లు తీసి ఉన్నప్పటికీ వరదలు వస్తున్నాయి, దీనికి కాంగ్రెస్ నాయ కులు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. రైతుల సమస్యలను రాజకీయం చేసి కాంగ్రెస్ నా యకులు పబ్బం గడుపుతున్నారని వారు పేర్కొన్నా రు. వార్డు మెంబర్ గా కూడా గెలవలేని మాజీ ఎంపీపీ శంకర్, ఎంపీటీసీగా గెలిపించి, ఎం పీగా అవకాశం ఇచ్చినటువంటి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని హెచ్చరించా రు. ఆయన ఎంపీపీగా చేసిన కా లంలోనే ప్రాజెక్టు నిర్మాణం జరిగిం దని, గతంలో ఎందుకు ప్రశ్నించ లేదని పేర్కొన్నారు. మం డల ప్రజా పరిషత్ కార్యాలయానికి సంబం ధించిన ఏసీలను తమ సొంత ప్రయోజనాలకు ఇంట్లో పెట్టుకోన్న వ్యక్తి ఇతరులను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఆయనకు చిత్తశు ద్ధి ఉంటే ఏసీలను కార్యాలయంలో అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వారు పేర్కొ న్నారు. కాంగ్రెస్ నాయకులు రైతుల కష్టాల గురిం చి, యూరియా సమస్య గురించి పట్టించుకోవడం లేదన్నా రు. రైతుల కోసం పనిచేసే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పై ఓర్వలేక అసత్యపు ఆరోపణలు చేయడం సబబు కాదని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మాజీ కౌన్సిలర్ సమ్మయ్య, యువ జన విభాగం మండల అధ్యక్షుడు కొండ రవీందర్, నాయకులు పుప్పా ల తిరుపతి, ఎరుకల రవి, కొము రయ్య, రాజు, సారయ్య, ఓదెలు, బడికెల సది, పోలు కనకరాజు, పిల్లి సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షు డు కారెంగుల సురేష్ పాల్గొన్నారు.

## ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



**చెన్నూరు ఆగస్టు 31(నినాదం):** నాగ్ పూరు నుండి సికింద్రాబాద్ కు వెళ్లే వందే భారత్ రైలు మంచిర్యాలలో ఆగేట ట్టు ప్రయత్నం చేసినందుకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ కు చెన్నూర్ పట్టణ మరియు మండల కాం గ్రెస్ కార్యకర్తలు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్య కర్తలు మాట్లాడుతూ వందే భారత్ రైలును కేవలం రామగుండంలో స్టాప్ ఇచ్చి మంచిర్యాలలో ఇవ్వకపోవడంతో ఇక్కడి ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపా రస్తులు ఎంతో ఇబ్బందికి గురి కావడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ గారు ప్రజల సమస్యను తన సమస్యగా భావించి పార్లమెంటులో గలమెత్తి రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ గారికి మంచిర్యాలలో స్టాప్ ఇస్తే ఇటు మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్ రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైల్వే శాఖ కూడా ఆదాయం వనరులు పుష్కలంగా ఇక్కడ నుండి ఉన్నాయని తెలియజేయడం జరిగింది. మంచిర్యాల స్టాప్ గురించి దక్షిణ మధ్య రైల్వే వారు విచారణ చేపట్టి వంశీకృష్ణ నిర్ణయం సరైందని రైల్వే శాఖ మంత్రి కి తెలియజేయడంతో మంచిర్యాలలో వందే భారత్ రైలు నిలుపు దలకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలియజేయడం జరిగింది. అలానే కరోనా సమయంలో నిలుపుదల చేసిన రామగిరి ప్యాసింజర్ కూడా పునరుద్దరణ చేయడం జరిగింది. ప్రజా సమస్యలను కార్మికుల కష్టాలను పార్లమెంటు ద్వారా ప్రజా గొంతుకుగా వ్యవహరిస్తున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారికి పాలాభిషేకం చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కురుమ రాజా మల్ల గౌడ్ గారు, చెన్నూరు మండల అధ్యక్షుడు ముత్యాల బపా గౌడ్, కోటపల్లి మండల అధ్యక్షుడు మహేష్ తివారి, జిల్లా సెక్రెటరీ ఖలీల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హేమంత్ రెడ్డి యండి అన్వర్ చెన్నూరి శ్రీధర్, పాతాళ నాగరాజ్, సాధన బోయిన కృష్ణ యండి నవాజ్ తదితరులు పాల్గొన్నారు....

## పిఆర్టియు తెలంగాణ కుంరంభీం జిల్లా కార్యవర్గ ఎన్నిక



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 31(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ క్వీన్స్ గార్డెన్ లో ఆదివారం పిఆర్టియు తెలంగాణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిఆర్టియు తెలంగాణ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా తౌటం శ్యామ్ సుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గా ముడిమడుగుల తిరుపతి, జిల్లా గౌరవ అధ్యక్షులుగా పార్వతి రాజేశ్వర్ రావు , జిల్లా ఉపాధ్యక్షులుగా సూత్రాల వేణు, సభీర్, సత్యనారాయణ, రాజు, రాజేష్, దుర్గం పూర్ణిమ, రజియా సుల్తానా, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా చిలుకూరి రవీందర్, మాదాసు శ్రీనివాస్, బంక శారద, చంద్రకళ, జిల్లా కార్యదర్శులుగా మార్కొండ సురేష్, వస్రామ్, సుమిత్ర, ఉమారాణి, సుప్రియ, అరుణ కుమారి ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కటకం మధుకర్ ,రాష్ట్ర కార్యదర్శులు మామిడాల తిరుపతయ్య పాల్గొన్నారు.

## రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం

**మంథని ఎమ్మెల్యేకు రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత లేదా**

**పంటల నష్టంపై వెంటనే సర్వే చేయించాలి**

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు డిమాండ్**



**మంథని ఆగస్టు 31 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు విమర్శించారు. ఆదివారం మంథని మండలం పోతారం, విలోచరం గ్రామాల్లో గోదావరి నది వరద ఉధృతికి మునిగిన పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని రైతులు సాగు చేసిన పంటలన్నీ వరదపాలు అయ్యాయని మాజీ ఎమ్మెల్యేకు తమ గోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి నది వరద ఉధృతికి విలోచవరం, పోతారం గ్రామాల్లోని పంట పొలాల్లో ఐదు రోజులుగా నీళ్లు నిలిచి ఉన్నాయన్నారు. వందల ఎకరాల్లో పంట నీటిలో మునిగిపోయిందన్నారు. అయితే నీళ్లు తగ్గితే వరి పంటకు ఏమీ కాదని రైతులను అడిగితే ఇప్పటికే వరి పొలాలన్నీ మురుగు వాసన వస్తున్నాయని, పంట పూర్తిగా కుళ్లపోతుందని చెప్పారన్నారు. గోదావరినది వరద నీళ్లు వేడిగా ఉండి పంటలన్ని ఉడికినట్లు అవుతాయని అధికారులకంటే రైతులే గొప్ప సైంటిస్టుల్లా చెప్పారని ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా గత ఏడాది నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించలేదన్నారు. ఈ ప్రాంత ప్రజలు, రైతుల ఓట్లతో ఇంత పెద్ద పదవి పొంది ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడుగా ఉండే మంథని ఎమ్మెల్యేకు రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. మానిఫెస్టో కమిటి చైర్మన్గా ఓట్ల కోసం రైతులను నమ్మించారని రైతులకు బోనస్ ఇస్తామని, పంట నష్టపరిహారం చెల్లిస్తామని, పంటలకు ఇన్సూరెన్స్ చేస్తామని డిక్లరేషన్లో ప్రకటించిన మంథని ఎమ్మెల్యే ఈ రైతులకు ఏం చేశాడని ప్రశ్నించారు. గోదావరి వరదలో మునిగిపోయిన పంటలను వెంటనే సర్వే చేయించి నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ. 25వేల నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే రైతుల గురించి ఆలోచన చేసి ప్రాజెక్టుల గేట్లు దించి భూగర్భజలాలు పెరిగే విధంగా ఈ ప్రాంతంలోని ముదిరాజ్లు, రైతులకు మత్స్య సంపదతో ఉపాధి పెరిగేలా చూడాలని అన్నారు. ఈ మట్టిపై పుట్టిన బిడ్డగా ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిర్యాల రాజిరెడ్డిని సత్కరించిన బీసీ సంఘం నాయకులు



**గోదావరిఖని ఆగస్ట్ 31 (నినాదం):** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పదవి విరమణ సందర్భంగా ఆదివారం ఘనంగా సత్కరించిన బీసీ జనరల్ సెక్రెటరీ దేవా చారి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పెంచాల తిరుపతి, రాష్ట్ర నాయకులు బేబీ శ్రీనివాస్, ఆర్జి 2 ఏరియా నాయకులు ఓసి త్రీ ప్రాజెక్ట్ సెక్రటరీ సాదుల సంతోష్, వేములకొండ అశోక్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ నిందితులు అరెస్ట్

**చెన్నూరు ఆగస్టు 31 (నినాదం) :** చెన్నూర్ ఎస్బిఐ బ్యాంకులో భారీ కుంభకోణానికి పాల్పడిన నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు మొత్తం 45 మంది పైన కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్న రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ ఎదుట ఖాతాదారుల సంబురాలు నిందితులను అరెస్ట్ చేసిన సందర్భంగా బ్యాంక్ ఎదుట బాణా సంచా కాల్చి సంబురాలు చేసు కున్న ఖాతాదారులు పోలీస్ జిందాబాద్ అని నినాదాలు చేస్తూ సంబురాలు చేసుకున్న ఖాతాదారులు తమ బంగారం రికవరీకి రామగుండం సీపీ, జైపూర్ ఏసీపీ, చెన్నూర్, కోటపల్లి, భీమారం, జైపూర్ పోలీసులు కృషికి కృతజ్ఞతలు తెలిపిన ఖాతాదారులు బ్యాంక్ యాజమాన్యం కూడా మాకు సహకరించిబంగారాన్ని మాకు త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# దేశ ప్రగతి గ్రామాల నుండి ప్రారంభం కావాలి

### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్






**వికారాబాద్, ఆగస్టు 31(నినాదం ) :** దేశ ప్రగతి గ్రామాల నుండి మొదలవ్వాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా పరిధిలోని తాండూర్ మండలం జిన్గుర్తి గ్రామంలో ఏకలౌవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సందీపని గురుకులం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మార్పులు గ్రామ సీమలనుండి మొదలై స్వీయ పరిజ్ఞానంతో ముందుకు సాగినప్పుడు ఆశించిన అభివృద్ధి సాధ్యమని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే దేశ వ్యవస్థ ఇతరులపై ఆధారపడకుండా దేశంలోనే సమస్తం సమకూర్చుకోవాలని అందుకోసం ప్రతి పౌరుడు సంసిద్ధుడై ఉండాలని ఆయన పిలువు నిచ్చారు. స్వరాజ్యం ఏర్పాటు చేసుకోవాలని అప్పుడే మన పరిపాలనలో మనం అభివృద్ధి చెందగలుగుతామని ఆయన చెప్పారు. మన దేశం స్వరజ్య దేశంగా ఎదగాలని, ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలవాలంటే అందుకు ఏకలవ్య గురుకులాల లాంటి విద్యా వ్యవస్థ ద్వారానే సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. రాబోయే వంద సంవత్సరాల దేశ స్వరాజ్యంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని మంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ పారిశ్రా మికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందడం అభినందనీయమని మంత్రి కొనియాడారు. పాఠశాలల్లో యోగాను అమలు చేయాలని, దీనివల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో జీవించవచ్చని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మనసుపెట్టి పనిచేస్తే ఏదైనా సాధ్యమవుతుందని అన్నారు. సమాజ మార్పులో భాగంగా ఎన్నో సంస్కరణలు వస్తున్నాయని, వాటికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కలెక్టర్ తెలిపారు. సమాజ మార్పులో భాగంగా మారుమూల ప్రాంతాల్లో గురుకులాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యను వ్యాపార సంస్థలు గా కాకుండా జ్ఞానాన్ని పెంపొందించే దిశగా ఉండాలని. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలను పూర్వవైభవానికి తీసుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకుగాను ఉద్యోగ భరోసా నిమిత్తం ఏటీసీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కులాలకు అతీతంగా విద్యను అభ్యసించాలన్న సదుద్దేశంతో 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు పెద్ద మొత్తంలో ఆసుపత్రులను నిర్మించేందుకు అధిక నిధులను కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముందుగా సందీపని గురుకుల ఆవరణలో మంత్రి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో , విశ్రాంత ఐఏఎస్ అధికారి, రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చైర్మన్(జమ్మూ అండ్ కాశ్మీర్) సతీష్ చంద్ర , జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగయ్య, చైర్మన్ పి. వెంకటేశ్వరరావు, సందీపని గురుకులం చైర్మన్ మల్లారెడ్డి, ఎస్బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణన్, వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన ప్రొఫెసర్స్, డాక్టర్లు లు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజించి పర్యావరనాన్ని పరిరక్షించాలి : పీఏసీ చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయని, పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటుందని, భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరనాన్ని పరిరక్షించాలని పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ తెలియచేసారు. ఆదివారం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ ఉషోదయ ఎనక్లేవ్ లో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేసిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజ యాలను దరిచేర్చేవాడు వినాయకుడని తెలిపారు. ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కనుక ఆదిదేవుడుగా కొలుస్తారని అన్నారు. ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఫిజిక్స్ అరుణ్ 'శూన్యం'కు గిడుగు జాతీయ పురస్కారం

### సామాజికంగా బాధ్యత పెరిగింది



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 31 (నినాదం) :** నా తొలి కవిత్వ సంపుటిక శూన్యంకు గిడుగు జాతీయ పురస్కారం లభించడం సామాజికంగా తన బాధ్యత పెరిగిందని ఫిజిక్స్ అరుణ్ కుమార్ అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం నిర్వహించిన గిడుగు జయంతి వేడుకలలో భాగంగా నాగం కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన కవి,రచయిత ఫిజిక్స్ అరుణ్ కుమార్ తన తొలి కవిత్వ సంపుటి శూన్యం కు గిడుగు జాతీయ పురస్కారం అందుకోనున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు,గిడుగు ముని మనుమరాలు గిడుగు కాంతి కృష్ణ, కళా రత్న డాక్టర్ బిక్కి కృష్ణ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ, విమల సాహితీ సంస్థ అధ్యక్షులు డాక్టర్ జెల్డి విద్యాధర్, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ తదితర అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఫిజిక్స్ అరుణ్ మాట్లాడుతూ తన తొలి కవిత్వ పుస్తకానికి జాతీయ స్థాయిలో పురస్కారం రావడం పట్ల సామాజికంగా తన బాధ్యత పెరిగిందనీ, భవిష్యత్తులో శాస్త్రీయతతో కూడిన, సమాజంలో దేశభక్తిని పెంచే మానవీయ కోణంలో రచనలు చేస్తానని, శూన్యం పుస్తకానికి సహకరించిన వారందరికీ మరియు పురస్కారం ప్రకటించిన గిడుగు ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సైంటిస్టు శ్రీనివాస్, నవ్య కిరణ్ రెడ్డి, నరసింహారెడ్డి, డాక్టర్ అమ్మిన శ్రీనివాస రాజ్, స్రవంతి సంతోష్, ఎల్లన్న, నారాయణ, రాజేష్ తదితరులు,కుటుంబ సభ్యులు అరుణ్ కు అభినందనలు తెలిపారు.

## గణేష్ మండపాలను సందర్శించిన పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్, ఆగస్టు 31(నినాదం):** కరీంనగర్ నగరంలోని చైతన్యపురి, రాంనగర్, గోదాము గడ్డ, మార్వాడి మందిర్, టవర్ సర్కిల్, గాంధీ రోడ్డు, నాఖా చౌరస్తా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మండప నిర్వాహకులతో మాట్లాడిన కమీషనర్, నిమజ్జనం కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసిపి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి, పట్టణ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు రామచంద్రరావు, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి, రమేష్, విశ్వహిందూ పరిషత్ నుండి రాధాకృష్ణ రెడ్డి, రమేష్ లు పాల్గొన్నారు.



NINADAM CINEMA

## నాకు అలాంటి సినిమాలు చేయాలని ఉంది : రకుల్ ప్రీత్ సింగ్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ 'కెరటం'తో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి అనతి కాలంలోనే ఫుల్ క్రేజ్ దక్కించుకుంది. అలా తెలుగు, తమిళ, హిందీ చిత్రాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు సంపాదించుకుంది. తన అందం, నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అలాగే లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోనూ నటించి విభిన్న పాత్రలతో ఫిదా చేసింది. ఇటీవల 'మేరే హస్బెండ్ కి బివి' మూవీతో ప్రేక్షకులను అలరించింది. ప్రస్తుతం బాలీవుడ్ భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' లో కీలక పాత్రలో నటిస్తున్నట్లు టాక్. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్ ప్రీత్‌సింగ్ ఆసక్తికర కామెంట్స్ చేసింది. "సక్సెస్ అంటే పేరు, డబ్బు కాదు. మనసుకు నచ్చిన పని చేస్తూ సంతోషకరమైన జీవితాన్ని గడపడం. చిన్నప్పటి నుంచి నాన్న నుంచి వచ్చిన డిసిప్లిన్, పంక్చువాలిటీ నన్ను ఎప్పటికీ ఆనందమైన జీవితం వైపుకు తీసుకెళ్లాయని భావిస్తున్నాను. దానివల్లే చేయాల్సిన పనిలో రెండు నిమిషాలు ఆలస్యమైనా నేను ప్యానిక్ అయిపోతాను. సోషల్ ఎంటర్‌టైనర్స్ చేయడం చాలా ఇష్టం. వాటితో సమానంగా సోషల్ రెస్పాన్సిబుల్ సినిమాలు చేయాలని ఉంది. డ్రెస్సింగ్ విషయంలో నాకు కంఫర్ట్‌గా ఉన్న వాటిని ఎంచుకుంటాను. కానీ ఎవరో ఏదో అనుకుంటారని ఆలోచించను. ఎదుటు వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు. నాకు నచ్చింది వేసుకుంటా" అని చెప్పుకొచ్చింది.

## మా టీమ్ కృషి వల్లే ఇది సాధ్యమైంది..


### కొత్త సినిమా అప్డేట్ ఇచ్చిన కయ్యదు లోహర్



యంగ్ హీరోయిన్ కయ్యదు లోహర్ 'డ్రాగన్' చిత్రంతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో ఒక్కసారిగా అమ్మడు రేంజ్ మారిపోయింది. ప్రస్తుతం కయ్యదు బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీగా గడుపుతోంది. త్వరలో ఓ మలయాళ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మలయాళ హీరో టోవినో థామస హీరోగా చేస్తున్న 'పల్లి చట్టంబి' లో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాకు డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతుండగా.. ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నౌఫాల్, బ్రజేష్ నిర్మిస్తున్నారు. 1957-58 కాలంలో కేరళలోని కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వలస రైతుల జీవితం ఆధారంగా తెరకెక్కుతోంది. ఇందులో విజయ రాఘవన్, సుధీర్ కరమన, జానీ ఆంటోని, టిజి రవి, ప్రశాంత్ అలెగ్జాండర్, జయకృష్ణన్, వినోద్ కేతమంగళం కీలక పాత్రలో కనిపించబోతున్నారు. జెక్స్ బెజోయ్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ అప్డేట్ ఇస్తూ కయ్యదు లోహర్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పోస్ట్ పెట్టింది. ఈ చిత్రానికి సంబంధించిన 50 రోజుల షూటింగ్ పూర్తి అయిందని అదంతా తన టీమ్ కృషి, కష్టం వల్లే సాధ్యమైందని తెలిపింది. అలాగే టీమ్‌తో పాటు కలిసి ఫోటో దిగిన వీడియోను షేర్ చేసింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు ఆనందపడుతూ ఫైర్ ఎమోజీలు షేర్ చేస్తున్నారు. అయితే ఈ మూవీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

## ఆ సినిమాను రిజెక్ట్ చేసి ఇప్పటికీ బాధపడుతున్నా..

### అందుకే కీలక నిర్ణయం తీసుకున్నా : జగపతి బాబు



ఒకప్పుడు ఫ్యామిలీ హీరోగా జగపతి బాబు ప్రేక్షకులను అలరించారు. ఇటీవల క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారి విభిన్న పాత్రలతో అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాడు. ప్రస్తుతం జగపతి బాబు ఘాటి, పెద్ది వంటి భారీ ప్రాజెక్ట్స్‌తో ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నాడు. ఇక ఇటీవల ఆయన 'జయమ్ము నిశ్చయమ్మురా' పేరుతో ఓ కార్యక్రమంలో హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఇందులో భాగంగా ఆసక్తికర కామెంట్స్ చేశాడు. లేటెస్ట్ ఎపిసోడ్‌లో నాని పాల్గొనగా ఆయన 'జెర్సీ' మూవీలో పాత్రను మిస్ చేసుకున్నట్లు వెల్లడించాడు. "నాని జెర్సీలో ఓ మంచి పాత్రను నేను రిజెక్ట్ చేశాను. ఈ మూవీ ఫ్లాప్ అవుతుందేమోనన్న అంచనాతో ఈ నిర్ణయం తీసుకున్నాను. కానీ నా జోస్యం తప్పయింది.నా మొత్తం కెరీర్‌లో నేను పశ్చాత్తాప పడిన సందర్భం ఇదే. అందుకే అప్పటినుంచి నాని హీరోగా చేసినా, నిర్మాతగా వ్యవహరించినా.. ఎంత డబ్బులు ఇచ్చినా సరే అందులో నేను నటించాలని ఫిక్స్ అయ్యాను" అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.

## బంపర్ ఆఫర్ అందుకున్న నజ్రియా..

### స్టార్ హీరోతో రొమాన్స్‌కు సిద్ధం



నజ్రియా నజీమ్ తమిళ, మలయాళ భాషల్లో ఎన్నో చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. ఇక తెలుగులో 'రాజా రాణి' మూవీతో తెలుగు ఇండస్ట్రీకి వచ్చి ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. నాని 'అంటే సుందరానికి' మూవీతో ప్రేక్షకులకు దగ్గరైంది. గత ఏడాది 'సూక్ష్మదర్శిని' చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని ఫుల్ ఫామ్‌లో ఉంది. తాజాగా, నజ్రియా ఓ బంపర్ ఆఫర్ అందుకున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఈ అమ్మడు కోలీవుడ్ స్టార్ హీరో సూర్య సరసన నటించబోతున్నట్లు టాక్. జితు మాధవన్(%జీవవ్బ మీఎష్ఠుఋఋఅ%) దర్శకత్వంలో రాబోతున్న 'సూర్య-47'లో హీరోయిన్‌గా నటిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సూర్య 'కరుప్పు' షూటింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఇది పూర్తి అయిన తర్వాత 'సూర్య-47' సినిమా షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నారు. ఇక నజ్రియా ఇందులో చాన్స్ అందుకోవడంతో అంతా సంతోష పడుతున్నారు. ఈ వార్తల్లో నిజమెంత అనేది తెలియనప్పటికీ.. ఇందుకు సంబంధించిన పోస్టులు చూసిన నెటిజన్లు బంపర్ ఆఫర్ అందుకుందని అంటున్నారు.

## ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ ఆ హీరో అలా ప్రవర్తిస్తారు..


### హీరోయిన్ రుక్మిణి వసంత్ కామెంట్స్



యంగ్ బ్యూటీ రుక్మిణి వసంత్ నటిస్తున్న వరుస ప్రాజెక్టులలో 'మదరాసి' ఒకటి. శివకార్తికేయన్ హీరోగా మురుగదాస్ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం సెప్టెంబర్5న రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. దీంతో ప్రమోషన్స్‌లో భాగంగా.. బెంగుళూరులో ఓ ఈవెంట్‌లో పాల్గొన్న ఈమె శివకార్తికేయన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. 'నా అభిప్రాయం ప్రకారం.. శివకార్తికేయన్ సర్ చాలా ఆత్మపరిశీలన చేసుకునే వ్యక్తి. ఆయన చాలా నిజాయితీపరుడు. అతను ఎంత ఎత్తుకు ఎదిగిన నిత్యం సినిమా విద్యార్థిగా ఉంటారు. ఇది చాలా మంది ఉన్నత వ్యక్తుల్లో నేను చూసిన గొప్ప విషయం. ఆయన ఎంతో ఉన్నత స్థాయి విజయాన్ని చేరుకున్నప్పటికీ.. తన వ్యక్తిత్వం, నిజాయితీ, సింప్లిసిటీ నిజంగా అలాంటి వ్యక్తి ఉండటం ప్రశంసనీయం' అని తెలిపింది రుక్మిణి.

## కానిస్టేబుల్' ట్రైలర్ రిలీజ్


### కెరీర్‌ను మలుపుతిప్పే మూవీ అవుతుందంటూ అంచనాలు పెంచేసిన వరుణ్




టాలీవుడ్ హీరో వరుణ్ సందేశ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కానిస్టేబుల్' మధులిక వారణాసి హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఆర్యన్ సుభాన్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. థ్రిల్లర్ కథతో రాబోతున్న ఈ చిత్రాన్ని జగదీష్ నిర్మించారు. మహా మూవీస్, ఎమ్ 3 మీడియా బ్యానర్స్‌పై మహేంద్ర నాథ్ కుండ్ల నిర్మిస్తున్నారు. ఇందులో రవి వర్మ మురళీ ధర్ గౌడ్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈనేపథ్యంలో.. తాజాగా, చిత్రబృందం 'కానిస్టేబుల్' ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇందులో ఓ ప్రాంతంలో వరుస హత్యలు జరగడం.. అప్పుడే కొత్తగా విధుల్లోకి వచ్చిన కానిస్టేబుల్ ఈ కేసు విషయంలో ఆసక్తి చూపడం ఆ తర్వాత జరిగిన పరిణామాలు హీరో ఎలా ఎదుర్కొన్నాడో చూపించారు. ఇక ఈ ట్రైలర్ లాంచ్‌లో పాల్గొన్న వరుణ్ సందేశ్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. "ఈ సినిమా మీకు నచ్చుతుందని అనుకుంటున్నా. ఆర్యన్ చెప్పిన స్టోరీ నాకు బాగా నచ్చింది అందుకే ఒప్పుకున్నా. నేను నా బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. ఈ మూవీ మీకు డెడికేట్ చేస్తున్నాను. తప్పకుండా మా అంచనాలను 'కానిస్టేబుల్' నిలబెడుతుందని అనుకుంటున్నాను. మా అందరి కెరీర్ మలుపుతిప్పే చిత్రం ఇది" అని చెప్పుకొచ్చాడు.

## అభిమాని కోరిక తీర్చుతా అంటున్న మాళవిక మోహనన్..

### నెట్టింట పోస్ట్ వైరల్



యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్ ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ చిత్రాలు అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది. సర్దార్-2, హృదయపూర్వం వంటి చిత్రాలతో పాటు.. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'ది రాజాసాబ్' సినిమా ఉంది. ఈ చిత్రంతో మాళవిక టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వడం విశేషం. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం కామెడీ అండ్ హారర్ బ్యాక్ డ్రాప్‌తో రూపొందుతుండగా.. దీనిపై హై ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి వచ్చే అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. హీరోయిన్ మాళవిక మోహనన్ రీసెంట్‌గా తన సోషల్ మీడియా వేదికగా 'ఆస్క్ మాళవిక' అంటూ చిట్ చాట్ పెట్టింది. ఈ క్రమంలోనే 'ది రాజాసాబ్' సినిమాకు సంబంధిచి ఎన్నో విశేషాలు పంచుకుంది. ఇందులో భాగంగా.. ఓ అభిమాని 'డార్లింగ్ ప్రభాస్‌తో సెల్ఫీ ఫొటో షేర్ చేయండి' అంటూ అడిగాడు. దీనిపై స్పందించిన మాళవిక.. 'పాటల షెడ్యూల్ సమయంలో నేను ఒకటి తీసుకొని మీతో పంచుకుంటాను.. ఇది నా ప్రామిస్' అని తెలిపింది. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన పోస్టులు నెట్టింట వైరల్ అవుతున్నాయి

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787